ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
20-7-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 171 పేజీలు: 12 వెల: 6.50

దేశంలోకి మాదకద్రవ్యాలను అనుమతించం: అమిత్‌షా 4లో
రొట్టెలపండుగకు రూ.5కోట్లు: సీఎం చంద్రబాబు 4లో

## పలు దేశాలలో స్తంభించిన
# ఆన్‌లైన్




### మైక్రోసాఫ్ట్ విండోస్ సాంకేతిక లోపంతో ఎయిర్‌పోర్టుల్లో గందరగోళం
### విమానాలు నిలిచిపోయి అవస్థలు పడిన ప్రయాణికులు
### మార్కెట్లు, బ్యాంకులకు సైతం విఘాతం
### పరిస్థితి మెరుగు పడుతోందన్న కేంద్ర ఐటిమంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, జులై 19:** మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా అంతర్జాతీయంగా పలు సర్వీసులకు అంతరాయం కలిగింది. సూపర్‌మార్కెట్లనుంచి విమాన సర్వీసులు, బ్యాంకింగ్‌కార్యకలాపాలకు తీవ్ర విఘాతం కలిగింది. మైక్రోసాఫ్ట్ కంపెనీలో తలెత్తిన సాంకేతిక విఘాతాలు ప్రపంచ వ్యాప్తంగా పలు సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. భారత్‌లోని విమాన సర్వీసులన్ని నిలిచిపోయాయి. విస్తారా, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశఎయిర్ వంటిసంస్థలు సాంకేతిక సమస్యలు ఎదుర్కొన్నాయి. బుకింగ్, చెక్‌ఇన్,విమాన సర్వీసుల అప్‌డేట్లపై సాంకేతికపర సమాచారం ఇవ్వలేకపోయాయి.కస్టమర్లకు చేతితో రాసిన స్లిప్‌లను మాత్రం అందిస్తు న్నారు. మాన్యువల్‌సేవలతో ప్రయాణీకులు ఎయిర్‌పోర్టుల్లో తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. బోర్డింగ్‌పాస్‌లు కూడా మాన్యువల్‌గానే పలు సంస్థలు జారీచేసాయి. అంతేకాకుండా ఎయిర్‌పోర్టులకు ముందుగానే వచ్చి మాన్యువల్ పాస్‌లు తీసుకోవాలని తమతమ కస్టమర్లకు అలర్ట్‌లు జారీచేసాయి. ఇండిగో, విస్తారా >>2


చెన్నై, ఢిల్లీ ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులు పడిగాపులు దృశ్యం

# వరదలపై హైఅలర్ట్


శుక్రవారం ఆయా జిల్లా అధికారులకు వరదలు,వర్షాల సందర్భంగా మార్గదర్శకాలు జారీ చేస్తున్న సీఎం చంద్రబాబు

### ఎక్కడా ఆస్తి, ప్రాణనష్టం లేకుండా తక్షణ చర్యలు తీసుకోండి
### వాగులు, కట్టలపై పూర్తినిఘా ఉంచండి
### సహాయక చర్యల్లో డైనమిక్‌గా ఉండాలి
### వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులకు వర్చువల్‌గా సిఎం చంద్రబాబు ఆదేశాలు

**విజయవాడ,జూలై 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీవర్షాలు,వరదల విషయంలో పూర్తి అప్రమత్తత్తో వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. పూర్తి అలెర్ట్‌గా ఉండి ప్రాణ, ఆస్తి, నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యుద్ధప్రతిపాదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు.ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. ఏపీలో భారీ వర్షాలు,వరదలపై శుక్రవారం పలుపర్యాయాలు సీఎం ఉండవల్లిలోని తన నివాసగృహంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారం తెలుసుకున్నారు. 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు,ఉన్నతాధికారులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జిల్లాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చెరువులు,వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.గతంలో జరిగిన ఇసుక,మట్టి, అక్రమ తవ్వకాలతో గోదావరి కట్టలు బలహీనపడ్డాయని,వాటిపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఇరిగేషన్,రెవెన్యూశాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడే సమర్దత బయటడుతుందని చెప్పారు.అధికారులు,పూర్తి అప్రమత్తంగా డైనమిక్‌గా పని చేయాలన్నారు.భారీ వర్షాలు కురుస్తున్నజిల్లాల్లో ఉన్న తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. పరిస్థితులను అంచనా వేసి,అందుకు అనుగుణంగా సహాయక చర్యలను ముందస్తుగానే చేపట్టాలన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల వారికి సురక్షిత ప్రాంతాల్లో సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి,అక్కడికి తరలించి,వారికి ఆహారం,పాలు తదితరులు అందించాలన్నారు.వైద్యసహాయక చర్యలు అందుబాటులో ఉంచాలన్నారు.వాతావరణశాఖ ద్వారా వర్షాలను, వరదలను అంచనా వేసి ప్రజలను అప్రమత్తత చేయాలని సీఎం అన్నారు.ఈఏడాది ఇప్పటివరకు సాధారణ వర్షపాతం 185మి.మిగాను,224మి.మి నమోదైందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అదనంగా 31 శాతం అదన >>2


పెద్దవాగుకు గండితో వేలేరుపాడు, అల్లూరినగర్‌లో కొట్టుకు పోయిన రహదారులు

## పెద్దవాగు గండితో
# పెను నష్టం

### కొట్టుకుపోయిన రోడ్లు
### వందల పశువులు మృతి
### నిలువ నీడలేని నిర్వాశితులు
### బైక్‌పై పర్యటించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

**వేలేరుపాడు,ఏలూరు,ప్రభాతవార్త, జూలై 19:** వేలేరుపాడు మండలానికి చెందిన ఉమ్మడి ప్రాజెక్టు 250 మీటర్ల గండిపడటంతో పలు గ్రామాలు ముంపుభారీన పడ్డాయి.వందలాదిగా పశువులు, వేల సంఖ్యలో కోళ్లు జలానికి ఆహుతయ్యాయి. ప్రధానంగా గుంజలకు కట్టి వుంచిన ఆవులు తప్పించుకోలేక చనిపోయాయి. వాటి మీద కరెంటు స్తంబాలు భారీవృక్షాలు పడ్డాయి. అల్లూరినగర్ బాధితులను జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిషోర్ పరామర్శించి వారిని సురక్షిత ప్రాంతాలకు పంపించే ప్రయత్నం చేసారు.కలెక్టర్ స్కూటర్‌పై పర్యటించి బాధితులను ఓదార్చి ధైర్యం చెప్పారు. భారీ వర్షాలు వరదలు మరికొన్ని రోజులు వుండే అవకాశం ఉన్నందున సురక్షిత ప్రాంతాలలో వుండాలని కోరారు.విద్యుత్ లైన్ల పునరుద్దరణకు ఆదేశాలు జారీచేసారు.బాధితులకు 3వేల ఆహారపొట్లాలను అందించారు.ఎగువ నుండి వరద నీరు పెరగడంతో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని కోరారు. జంగా రెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. నారాయణపురం గ్రామం వద్ద గల కట్ట మైసమ్మ గుడి వద్ద పెద్దవాగు ప్రాజెక్టు వరద నీటిలో చిక్కుకున్న 30 మందిని హెలికాప్టర్ సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూర్యతేజ పాల్గొని సహాయ చర్యలు ముమ్మరం చేసారు. కాగా వేలేరుపాడు మండలంలో అల్లూరునగర్, మేడేపల్లి, కమ్మరి గూడెం,పూటగుంపు, కోయమాదారం,రాళ్ళపూడి గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళడానికి ఏర్పాటుచేసారు. పలుచోట్ల ఇళ్ళు నేలమట్ట మయ్యాయి.ఎగువ ప్రాంతాలలో వరదలు పెరగడంతో భద్రాచలం వద్ద 25అడుగుల నీటిమట్టం ధవళేశ్వరం వద్ద 10.8 అడుగుల నీటిమట్టం నమోదయ్యాయి. పోలవరం వద్ద ఎగువ కాఫర్‌డ్యాం వద్ద 29 మీటర్లు, దిగువ కాఫర్ డ్యాం వద్ద 19 మీటర్లు వరదనీరు పెరగ డంతో సముద్రంలోని 3.5 లక్షల క్యూసెక్కుల నీరును విడుదల చేసారు. పశ్చిమలో ఎడతెరిపిలేని వర్షాలతో నక్కల కాలువ, మొగల్తూరు, గొంతేరు, దర్భరేవు, సరిపల్లి, యనమదుర్రు,కాజా,ఆచంట మురుగు కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఎగువ నుండి వరదనీరు పెరగడం స్థానికంగా వర్షాలు జోరెక్కడంతో వశిష్ట నది కూడా పొంగి ప్రవహిస్తోంది.వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడడంతో తీరప్రాంత గ్రామాలు వేములదీవి, బియ్యపుతిప్ప,పెదమైనివానిలంక,చినమైనివానిలంక,పేరుపాలెం ప్రాంతాలు మరింత సముద్రపు కోతకు గురయ్యాయి.గతంవారం రోజులుగా వర్షం ఆగకపోవడంతో సార్వా ఆకు మడులు పూర్తిగా నీటమునిగి కుళ్లిపోతున్నాయి. భారీవర్షాలతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం పట్టణాల్లో డ్రెయిన్లు పొంగి పారిశు ద్యం మరింత హీనంగా మారింది. వెంకయ్య వయ్యేరు పొంగడంతో తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ ముంపు ప్రాంతాలను సందర్శించారు. జంగారెడ్డిగూడెం ప్రాంతంలోని కరాటం జలాశ యానికి వరదనీరు పోటెత్తడంతో ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేసి 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసారు.దీంతో లక్కవరం చుట్టుప్రక్కల ప్రాంతాల్లో భూములకు, పాడి గేదెలకు నష్టం వాటిల్లింది.పశ్చిమజిల్లాలో శుక్రవారం ఉదయానికి తాడేపల్లిగూడెం 133 మి.మి, పెంటపాడులో 113 మి.మి, పెనుమంట్రలో 100మి.మి, పాలకొల్లులో 123 మి.మి అత్యధిక వర్షపాతం నమోద కాగా ఏలూరు జిల్లాలో వేలేరుపాడు మండలం లో 269 మి.మి, బుట్టాయిగూడెంలో268 మి.మి, కుక్కునూరులో 179మి.మి, జంగారెడ్డి గూడెం170 మి.మి. జీలుగుమిల్లిలో 142 మి.మి వర్షం కురిసింది.



శుక్రవారం అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై చర్చిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మండలి చైర్మన్ మోషేన్‌రాజు

# 22 నుంచి అసెంబ్లీ

### పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయండి: స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఛైర్మన్ మోషేరాజు

**సచివాలయం,జూలై 19,ప్రభాతవార్త :**ఈనెల 22 నుంచి జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సమా వేశాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏరా ్వట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి అధ్యక్షుడు కె.మోషేన్ రాజు,శాసనసభాపతి సిహెచ్ అయ్యన్నపాత్రుడు పోలీస్‌శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అసెంబ్లీ భవనంలో పోలీస్‌శాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనమండలి అధ్యక్షులు కొయ్యే మోషన్‌రాజు మాట్లాడుతూ ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88మంది కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు, కొంతమంది శాసనమండలి సభ్యులు హాజరు కానున్న నేపథ్యంలో ఆయా సభ్యులను సక్రమంగా గుర్తించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశాలకు సెక్యూరిటీ, ఇతర >>2

# ప్రధానికి జగన్‌లేఖ

### అధికారపార్టీ దౌర్జన్యాలను అరికట్టాలని వినతి

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రజలపై అధికార పార్టీ చేస్తున్న దౌర్జన్యపూర్తి చర్యలను నియంత్రించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడికి విజ్ఞప్తి చేసారు.అధికారంలో ఉన్న ప్రభుత్వం అత్యంత పాశవికంగా కక్షపూరితంగా ప్రవర్తిస్తోందన్నారు.ప్రభుత్వమే స్వయంగా అరాచకాలను ప్రోత్సహిస్తుందని అభియోగించారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ 3 పేజీల లేఖ రాశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, వారికి ఎన్నికల్లో ఓటేయని వారిపై యధేచ్ఛగా దాడులు చేస్తున్నారని లేఖలో ఆరోపించారు. వైకాంగ్రెస్ పార్టీ నేతలు, వైకాంగ్రెస్ పార్టీకి సానుభూతిపరులుగా ఉన్నవారిని లక్ష్యంగా అధికార కూటమి నాయకులు దాడులు చేస్తున్నారనీ, వైకాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్ళు, ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని లేఖలో తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసినగ్రామ,వార్డు సచివాలయాలు, రైతుభ రోసా కేంద్రాలు,విలేజ్ క్లినిక్‌లపై దాడులు చేస్తున్నారనీ, రాష్ట్రంలో వైసీపీఎంపీ,ఎంఎల్‌ఏలుగా పోటీ చేసిన అభ్యర్థులకు భద్రత కరువైందని రాశారు.

# రాష్ట్రపతి పాలన విధించాలి



### రాష్ట్రంలో శాంతి భద్రతలు విచ్ఛిన్నం
### 24న ఢిల్లీలో ధర్నా
### వినుకొండలో రషీద్ కుటుంబాన్ని పరామర్శించిన జగన్

**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని అందుకు నిరసనగా ఈనెల 24న బుధవారం ఢిల్లీలో ధర్నా చేస్తామని వైఎస్సార్సీ పార్టీ అధ్యక్షుడు, మాజీ సిఎం జగన్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో హత్యకు గురైన వైఎస్సార్సీ పార్టీ కార్యకర్తల రషీద్ కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు నిరసనగా బుధవారం ఢిల్లీలో పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ధర్నా చేస్తున్నట్టు జగన్ తెలిపారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేస్తామని అన్నారు. ఢిలీత్లలో ప్రధాని సహాఅందరికీ కలుస్తానని జగన్ తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు కేంద్రానికి వివరిస్తామని తెలిపారు. 45 రోజుల్లో దాదాపు 46 రాజకీయ హత్యలు, 300 కుపైగా హత్యాయత్నాలు, టిడిపి వేధిం పులు భరించలేక 35 మంది ఆత్మహత్యలు చేసు కున్నారని జగన్ పేర్కొన్నారు. అంతేకాకుండా 560 ప్రాంతాల్లో ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేశారని అన్నారు. ఇళ్లల్లో చొరబడుతున్నారని తెలిపారు. షాపులను కాల్చివేస్తున్నారని జగన్ పేర్కొన్నారు. వైఎస్సార్సీ సానుభూతిపరుల చినీ >>2


శుక్రవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వరదలతో నీట మునిగిన గ్రామాలు

## మరో 3 రోజులు
# భారీ వర్షాలు

### రాజమహేంద్రవరం వద్ద పెరిగిన గోదావరి ఉధృతి
### పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
### కొన్ని జిల్లాలలో స్కూళ్లకు సెలవులు

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఒడిశా,ఉత్తరాంధ్ర మీదుగా కొనసాగుతున్న అల్పపీడనం వాయిగుండంగా బలపడింది.ఇది వాయవ్య దిశగా పయనించిపూరి సమీపంలో శనివారం తెల్లవారు జామున తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తరువాత ఇది క్రమంగా బలహీన పడుతుందంటున్నారు.దీని ప్రభావంతో ఈ రాత్రి నుంచి శనివారంతో మరో రెండు రోజులు వానలు పడే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు,ఏలూరు,నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి ,పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముంది. గుంటూరు. బాపట్ల, పల్నాడు, నెల్లూరు. కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి నగర్, వైఎస్సార్ కడప. అన్నమయ్య, చిత్తూరు. తిరు పతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూటిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో అత్యవసర సహాయక చర్యలు కోసం 3 ఎస్డీఆర్‌ఎఫ్:,.2ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్ద ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రవహిస్తున్న వాగులు,కాలవలు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు.ఇకఏపీలోని పలుప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. రాజమహేంద్రవరం వద్ద గోదావరి ఉధ్ధృతిపెరిగింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్‌వద్ద నీటిమట్టం 10.8అడుగులకు >>2



# ప్రతిజిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్

### రాష్ట్ర హోంమంత్రి అనిత



**విజయవాడ.జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీవర్షాలు,వరదలను దృష్టిలో ఉంచుకుని సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు రాష్ట్ర హోం, ప్రకృతి విపత్తుల నిర్వాహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు తెలిపారు.ఏ ఒక్కరికి ఇబ్బంది కలుగుకుండా ప్రభుత్వపరమైన చర్యలను ప్రారంభించామన్నారు.ప్రకృతి విపత్తుల నిర్వాహణ శాఖ అధికారులతో ఆమె వరదల పరిస్థితిపై సమీక్షను నిర్వహించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు.నదులు పొంగి వరదలు వస్తున్నాయన్నారు.ఈ విషయంలో సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి అనిత అధికారులను అప్రమత్తం చేసినట్లు ఆమె మీడియాకు వివరించారు.ప్రజలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ఏలూరు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి తీసుకుంటున్న చర్యలపై ఆరాతీశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఏపీలోని పలుప్రాంతాల్లో భారీవర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు >>2

20-7pg2exHMNWJQE.qxd:20-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1





పెద్దవాగుగుండితో ముంపునకు గురైన ప్రాంతాలలో మోటార్ సైకిల్‌పై పర్యటించిన కలెక్టర్ వెట్రిసెల్వి



భారీ వర్షాలకు కూలిపోయిన ఇల్లు

# వరదలపై హైఅలర్ట్

>> పు వర్షపాతం నమోదైందన్నారు.13 సెంటీ మీటర్లు నమోదైన ప్రాంతాలున్నాయన్నారు. ఫ్లడ్ మాన్యువల్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో మన అధికారులు శక్తివంతంగా, సమర్ధవతంగా పనిచేస్తారన్నదే తన నమ్మకం అన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను గతంలో ఉన్న ఇతర సహాయక వ్యవస్థలను వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. మళ్ళీ వాటిని క్రియాత్మకం(యాక్టివేట్) చేయాలన్నారు. ఈకాన్ఫరెన్స్ లో అల్లూరిసీతా రామ రాజు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి. కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా జిల్లాల అధికారులు పాల్గొన్నారు. ఇక రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో శుక్రవారం కుడా ఎడతెరపి లేకుండా కురుస్తున్నాయి, ఊహించని రీతిలో వర్షాలు పలుప్రాంతాలకు భారీ నష్టం కలిగించాయి. వాగులు, వంకలు, పొంగి ప్రవహిస్తున్నాయి. గోదావరికి వరద ఉధృతి అధికంగా ఉంది. గోదావరి వరద నీట పలు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. ఉమ్మడి గోదావరి జిల్లాలపై వాన ప్రభావం తీవ్రంగానే ఉంది. ఏలూరు జిల్లాకు భారీ నష్టవాటిల్లింది. ఇదే సందర్భంలో కృష్ణానదికి వరద నీరు క్రమంగా పొంగుతుంది. నది ఉపనదులు వైరా, కట్టలేరు, పాలేరు, మునేరులకు వరద నీరు భారీగానే చేరుతుంది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆదేశాలతో అధికారులు అప్రమత్తమవుతున్నారు. అన్ని జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. విద్యుత్తు సరఫరా తదితరంశాల్లో, వరద బాధితులకు నిత్యావసర వస్తువులను అందించే దిశలో చర్యలు ముమ్మరం చేసారు. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు. ఈ రోజు బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు.

అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీనంబర్లు 1070,112,180042 50101లను సంప్రదించాలని సూచించారు.



శుక్రవారం పోలవరంప్రాజెక్టు వద్ద వరద ఉధృతి దృశ్యం

# రాష్ట్రపతి పాలన విధించాలి

>> చెట్లలను నరికేస్తున్నారని చెప్పారు. 490 ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారన్నారు. వెయ్యికి పైగా దౌర్జన్యాలు, దాడులు చేశారని జగన్ తెలిపారు. 45 రోజులు టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఇలా ఉందన్నారు. ఎంత దారుణంగా లా అండ్ ఆరనడర్ ఉందో చెప్పటానికి రషీద్ కేసే తీసుకోవచ్చున్నారు. ఇదే వినుకొండకు సంబంధించి పల్నాడు జిల్లా ఎస్పీగా ఇంతకు ముందు రవిశంకర్‌రెరడ్డి ఎస్పీగా ఉండేవారని ఆయన మంచి అధికారి అని అన్నారు. అలాంటి అధికారిని తప్పించారని అన్నారు. టిడిపికి అనుకూలంగా ఉన్న బిందుమాధవ్ అనే అధికారిని ఎస్పీగా నియమించారని తెలిపారు. ఆయన్ని ఎన్నికల కమిషనే సస్పెండ్ చేసిందన్నారు. ఆ తర్వాత మల్లికాగార్గ్‌ను నియమించిందని, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ అధికారిని ఇక్కడి నుంచి పంపించారని అన్నారు. గర్గ్ వెళ్లి పోయిన తర్వాత కొత్త ఎస్పీని తెచ్చుకున్నారని అన్నారు. కొత్త ఎస్పీ వచ్చిన రెండు, మూడు రోజులకే హత్య జరిగిందన్నారు. తాజాగా సిట్టింగ్ ఎంపి మిధున్‌రెడ్డిపై రాళన దాడి చేశారని జగన్ పేర్కొన్నారు. పుంగనూరు అన్నది తన సొంత నియోజకవర్గం వాళ్ల నాన్న ఎమ్మెల్యే, మాజీ ఎంపి రెడ్డప్ప పుంగనూరు నివాసి అని అన్నారు. ఆయన ఇంట్లో కూర్చొని ఉంటే ఏకంగా ఇంటిని దిగ్బంధం చేసి, రెడ్డప్ప కారును కాల్చేశారన్నారు. పోలీసుల సమక్షంలో ఇదంతా జరుగుతుందటే ఇంతకన్నా దారుణమైన పరిస్థితులు ఎక్కడైనా ఉంటాయా? అని అన్నారు. దొంగ కేసులు పెడుతున్నారని, లా అండర్ ఆర్డర్ గురించి పోలీసులు పట్టించుకోవటం లేదన్నారు. రషీద్‌ను దారుణంగా చంపారని, ఈ ఘటనలపై సిఎం చంద్రబాబు క్షమాపణ చెప్పాలన్నారు. ఇక మీదట ఇలాంటి సంఘటనలు జరగవని భరోసా నివ్వాలన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించేలా తాము పోరాటాలు చేస్తామని జగన్ పేర్కొన్నారు.

# మరో 3 రోజులు భారీ వర్షాలు

>> చేరుకుంది. దీంతో సముద్రంలోకి 3.50 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం, రాజా నగరం, అనపర్తి, మండపేట, కొత్తపేట, పి.గన్న వరం, అమలాపురం నియోజకవర్గాల్లో వర్షం కురుస్తోంది. దీంతో అక్కడి 7 వేల ఎకరాల్లోని పొలాలు నీటమునిగాయి. కోనసీమ జిల్లా బూరు గులంక వద్ద గోదావరిలో తాత్కాలిక రహదారి కొట్టుకుపోయింది. దేవీపట్నం మండలం గండి పోశమ్మ ఆలయాన్ని వరద ముంచెత్తింది. దీంతో ఆలయాన్ని మూసివేశారు. విలీన మండలాల్లోనూ వాగులు పొంగుతున్నాయి. వరరామచంద్రాపురం మండలంలో అన్నవరం వాగు పొంగుతోంది. దీంతో చింతూరు-వరరామచంద్రాపురం మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చింతూరు వద్ద శబరి వరద అంతకంతకు పెరుగుతోంది. కోనసీమలోని రాజోలు, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోనూ వర్షాలు కురుస్తున్నాయి. అల్లూరి జిల్లాలో భారీ వర్షాలకు కొండ వాగులు పొంగుతున్నాయి. పాడేరు మండలం రాయగడ్డ, పరదానిపుట్టు వద్ద మత్స్య గెడ్డ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. జి.మాడుగుల మండలం కుంబిడిసింగి బ్రిడ్జిపై వరద ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పెదబయలు మండలం గిన్నెలకోట, జామిగూడలో గెడ్డలు పొంగాయి. ముంచంగి గిపుట్టు మండలం బిరిగూడ గెడ్డ పొంగి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అరకు నియోజకవర్గం వ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తున్నాయి. డుంబ్రిగూడ మండలం బొందగూడ వద్ద కాజ్‌వేపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. అల్లూరి జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జ్ఞానాపురం పాత వంతెన వద్ద నీరు నిలిచింది. విశాఖ ఆర్అండ్‌బీ నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు నిలిచింది. అన్ని విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. తాండవ, వరాహ నదుల్లోకి వరద వచ్చి చేరుతోంది. జిల్లాలో విద్యాసంస్థలకు నేడు కలెక్టర్ సెలవు ప్రకటివంచారు. రైవాడ, కొనాం జలాశయాల్లోకి భారీగా వరద చేరుతోంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజయ ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కల్యాణపులోవ రిజర్వాయర్ లోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. గేట్లు ఎత్తి నీటిని సర్పా నదిలోకి విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఏలూరు జిల్లాలోని మన్యం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. దీంతో ఏజెన్సీ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలివేరు, జల్లేరు, బైనేరు వాగు, అశ్వారావుపేట, పడమటి వాగులు పొంగుతున్నాయి. సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం భారీగా పెరిగింది.

## 22 నుంచి అసెంబ్లీ

>> బందోబస్తు నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలనుంచి పోలీసు అధికారులు, సిబ్బందిని, నియమించడం జరుగుతుందని కావున వారికి సకాలంలో తాగునీరు, ఆహారం వంటి కనీస సౌకర్యాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను కె.మోషెన్‌రాజు ఆదేశించారు.

రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఈనెల 22నుంచి అసెంబ్లీ సమావేశాలు సుమారు 5రోజులపాటు జరిగే అవకాశం ఉందని కావున సమావేశాలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. అసెంబ్లీ గ్యాలరీల్లో ప్రవేశించే వారిని పూర్తిగా తనిఖీ చేశాకే అనుమతించాలని స్పష్టంచేశారు. గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. సమావేశంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, శాంతి భద్రతల ఐజి శ్రీకాంత్, గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్, ఎస్పీఎఫ్ ఎస్పీ ఎం.శంకర్‌రావు, గుంటూరు అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, విజయవాడ డిసిపి చక్రవర్తి, సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి కె.కృష్ణమూర్తి, భద్రయ్య తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 621274
2nd Prize Rs.7000/- 77512
3rd Prize Rs.3500/-
21819 30812 34688 55872 57130
62914 77116 82595 88051 98704
4th Prize Rs.200/-
0557 2562 2794 3808 4306
5079 6113 6654 6835 9845
5th Prize Rs.100/-
0519 0733 2094 2511 3496
6544 6882 7240 7949 9794
6th Prize Rs.50/-
0025 1512 2773 4292 6379 8743
0081 1534 2910 4321 6839 8858
0143 1545 3107 4351 6905 8903
0174 1580 3142 4455 7179 8921
0251 1584 3274 4659 7238 9017
0382 1763 3343 4957 7313 9037
0470 1859 3463 4975 7514 9389
0832 1879 3544 5053 7586 9417
0862 1952 3606 5077 7820 9558
0905 1955 3676 5199 7877 9611
0993 2012 3695 5271 7885 9681
1035 2134 3723 5291 7985 9708
1043 2145 3821 5391 8136 9721
1201 2243 3928 5795 8289 9732
1247 2524 4019 6008 8348 9738
1305 2569 4049 6185 8614
1418 2685 4261 6297 8671

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 316092
2nd Prize Rs.7000/- 18082
3rd Prize Rs.3500/-
00109 02725 21906 39168 39702
44711 50754 59742 77291 88064
4th Prize Rs.200/-
1609 4006 4858 5632 6043
6121 6683 8184 9586 9903
5th Prize Rs.100/-
0019 1001 2017 3036 3325
6107 6235 6877 8542 9184
6th Prize Rs.50/-
0093 1554 3702 5856 7532 8962
0250 1736 3766 6022 7603 9104
0288 1847 3791 6109 7651 9300
0395 2634 3922 6152 7756 9304
0546 2729 4007 6297 7813 9322
0555 2821 4166 6350 7905 9369
0560 2956 4174 6404 7991 9407
0643 3018 4501 6598 8024 9413
0760 3042 4742 6600 8072 9426
1146 3065 4912 6870 8259 9486
1245 3119 4957 6930 8385 9500
1260 3142 5041 7010 8400 9741
1342 3279 5145 7020 8459 9754
1395 3441 5262 7325 8560 9772
1436 3517 5387 7346 8637 9973
1535 3554 5612 7422 8718
1541 3598 5770 7490 8907

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 612245
2nd Prize Rs.7000/- 90806
3rd Prize Rs.3500/-
08211 15370 28699 51642 54757
59708 62761 68893 82002 96059
4th Prize Rs.200/-
0034 0441 3499 3869 4289
4948 6343 8397 8636 8976
5th Prize Rs.100/-
0050 0080 2536 3521 7097
7844 8163 8835 9134 9489
6th Prize Rs.50/-
0003 1650 3331 5665 6801 8573
0044 1772 3404 5745 6898 8606
0148 1988 3498 5908 6989 8858
0176 2034 3526 6154 7309 8865
0202 2045 3549 6239 7564 9010
0212 2170 3689 6325 7594 9063
0267 2210 3925 6333 7626 9254
0459 2431 4027 6360 7831 9352
0629 2511 4308 6465 7853 9453
0723 2549 4343 6497 7891 9476
0841 2731 4566 6545 7906 9484
0920 2888 4602 6582 7942 9514
1033 2979 5020 6591 7965 9560
1192 3060 5038 6695 8174 9584
1252 3104 5066 6696 8487 9985
1472 3137 5154 6700 8526
1581 3277 5404 6718 8532

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 376716
2nd Prize Rs.7000/- 17571
3rd Prize Rs.3500/-
02010 19977 22941 27533 34129
41360 45514 57150 57890 67310
4th Prize Rs.200/-
0284 1871 3523 4204 5788
6102 6559 9215 9528 9851
5th Prize Rs.100/-
1218 1538 1653 2082 2548
3209 3587 5875 6890 9049
6th Prize Rs.50/-
0001 1906 3689 4897 6638 8350
0004 2217 3693 4928 6675 8544
0216 2336 3820 4931 6688 8577
0288 2375 3846 5344 6743 8645
0320 2473 3952 5423 7065 9053
0435 2571 4015 5505 7152 9152
0730 2696 4187 5623 7393 9165
0951 2773 4399 5727 7400 9426
0952 2894 4636 5822 7428 9477
1016 2916 4650 5841 7552 9530
1168 2917 4687 6034 7741 9583
1216 2944 4688 6097 7812 9609
1260 3311 4768 6107 7836 9686
1530 3455 4774 6128 7904 9717
1687 3517 4798 6175 8122 9926
1715 3542 4890 6217 8135
1752 3557 4892 6491 8165

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 284180
2nd Prize Rs.7000/- 20094
3rd Prize Rs.3500/-
22937 34891 43485 54047 65003
70333 78127 82070 95271 97646
4th Prize Rs.200/-
0240 0550 1018 1210 1378
1507 1877 1920 4649 6247
5th Prize Rs.100/-
1327 1756 2935 4224 6612
6618 7954 8160 8302 8328
6th Prize Rs.50/-
0276 1670 3049 4747 6840 8434
0397 1875 3271 4753 7043 8548
0506 1888 3358 5110 7156 8644
0542 2038 3636 5203 7193 8659
0620 2096 3767 5484 7341 8818
0789 2123 3807 5491 7365 8839
0861 2234 3855 5692 7622 8988
0978 2282 4069 5778 7639 9361
1033 2398 4083 5933 7650 9453
1080 2466 4100 5945 7672 9704
1105 2541 4147 6073 7688 9739
1157 2561 4382 6158 7759 9797
1221 2618 4420 6437 7928 9877
1226 2699 4483 6487 7983 9972
1432 2768 4546 6623 8023 9983
1531 2838 4571 6626 8267
1583 2898 4589 6740 8377

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 149861
2nd Prize Rs.7000/- 99637
3rd Prize Rs.3500/-
05749 08714 14398 30385 36403
52277 70553 72499 77087 96532
4th Prize Rs.200/-
1471 1601 2012 3713 4073
4642 5741 7470 7596 9099
5th Prize Rs.100/-
0620 1334 1461 1892 3084
4417 5022 7144 9950 9975
6th Prize Rs.50/-
0062 1478 3537 5011 6870 8609
0114 1588 3671 5047 6943 8660
0466 2157 3673 5159 6972 8814
0471 2238 3678 5308 7040 9021
0527 2263 3815 5311 7197 9127
0617 2290 3822 5383 7336 9184
0738 2468 3842 5568 7485 9207
0873 2646 3929 5576 7534 9371
0980 2810 3963 5608 7561 9403
1000 2876 4178 5667 7763 9423
1119 2886 4270 5706 8030 9491
1131 2978 4322 5805 8032 9550
1205 3111 4343 5902 8095 9572
1220 3132 4580 6148 8135 9854
1304 3185 4704 6273 8151 9982
1384 3220 4728 6486 8203
1470 3255 4954 6826 8548

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 837700
2nd Prize Rs.7000/- 78774
3rd Prize Rs.3500/-
14134 26207 26669 33081 39276
48865 54837 64729 69402 95317
4th Prize Rs.200/-
0133 2194 3648 4084 4332
4752 6509 6656 8524 9852
5th Prize Rs.100/-
0592 0739 0918 3152 3662
4139 4324 4671 4710 8512
6th Prize Rs.50/-
0371 1721 3000 4819 6824 8611
0463 1817 3035 4940 7243 8630
0597 1838 3088 4964 7271 8752
0776 1955 3319 5044 7483 8757
0884 2034 3322 5075 7606 8826
1235 2082 3403 5084 7645 9009
1318 2124 3443 5159 7650 9223
1385 2141 3657 5343 7827 9393
1424 2154 3940 5358 8136 9458
1461 2203 4005 5386 8174 9548
1541 2214 4111 5428 8244 9650
1587 2226 4240 5503 8283 9724
1594 2250 4326 5712 8338 9844
1644 2323 4452 5741 8375 9868
1665 2576 4552 5823 8399 9917
1666 2616 4739 6055 8429
1684 2697 4758 6488 8553

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 837342
2nd Prize Rs.7000/- 63471
3rd Prize Rs.3500/-
29943 37421 40463 51387 56427
67761 72992 86105 86925 88670
4th Prize Rs.200/-
1479 3694 4095 4475 4658
5414 5464 5474 6832 8571
5th Prize Rs.100/-
1279 2016 3017 3416 4227
4570 4636 6034 6198 7185
6th Prize Rs.50/-
0011 1355 2775 4300 6419 8325
0077 1365 2859 4367 6434 8582
0193 1401 2871 4374 6458 8707
0243 1428 2873 4426 6526 8851
0349 1660 2899 4523 6528 9024
0406 1697 3003 4814 6551 9050
0487 1769 3354 5050 6779 9146
0515 2009 3367 5175 6844 9247
0634 2167 3385 5289 7160 9261
0869 2209 3413 5441 7284 9271
1116 2312 3445 5500 7344 9419
1224 2332 3621 5641 7684 9521
1270 2359 3687 5719 8018 9679
1280 2410 3696 5860 8077 9953
1297 2542 3728 5984 8291 9998
1336 2559 4274 6273 8303
1341 2743 4279 6334 8321

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 321925
2nd Prize Rs.7000/- 54623
3rd Prize Rs.3500/-
19649 21445 32404 43379 54243
65260 65946 76230 87822 98600
4th Prize Rs.200/-
1373 1585 1887 3046 4029
4126 7980 8100 8159 9107
5th Prize Rs.100/-
1486 2252 3627 4410 6009
6400 6568 7909 8591 9402
6th Prize Rs.50/-
0074 1639 3184 4691 6484 8358
0436 1701 3206 4715 6580 8375
0524 1714 3282 4869 6608 8392
0607 1738 3301 4909 6707 8425
0633 1805 3423 5132 6860 8732
0723 1944 3670 5199 6980 8888
0932 2051 3870 5244 7329 8910
0936 2060 3873 5370 7363 9111
0938 2536 3924 5386 7447 9156
1098 2689 3997 5402 7507 9322
1120 2715 4019 5530 7525 9650
1156 2751 4185 5932 7575 9752
1163 2843 4215 5965 7609 9820
1188 2961 4228 6005 7769 9943
1363 2999 4437 6159 7831 9952
1577 3016 4496 6165 7949
1632 3143 4647 6370 8112

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 153916
2nd Prize Rs.7000/- 31536
3rd Prize Rs.3500/-
18235 29301 31900 42595 53587
64287 64708 75609 86532 97549
4th Prize Rs.200/-
0154 0995 5348 6920 7045
7144 7153 7623 8471 9866
5th Prize Rs.100/-
0447 1566 1732 1907 3142
3413 4019 5097 5825 7313
6th Prize Rs.50/-
0080 1516 4108 5226 7231 8852
0181 1678 4210 5374 7414 8856
0278 1930 4237 5432 7576 9122
0349 1991 4250 5564 7593 9162
0355 2156 4408 5599 7674 9272
0740 2199 4571 5621 7959 9411
0767 2347 4673 5712 7966 9441
0785 2474 4764 5762 8122 9443
0798 2543 4825 6169 8236 9454
0980 2588 4840 6271 8281 9509
0992 2980 4918 6470 8303 9552
1001 3049 4921 6475 8385 9592
1063 3250 4957 6789 8477 9694
1118 3478 4973 6953 8594 9876
1340 3527 5089 7022 8607 9917
1392 3597 5111 7025 8831
1487 4066 5114 7107 8845

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:19/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 488911
2nd Prize Rs.1000000/- 559385
3rd Prize Rs.7000/- 60983
4th Prize Rs.3500/-
23813 33358 39243 44701 45009
56041 56080 56798 72763 96751
5th Prize Rs.200/-
0092 1006 2586 4435 6569
6741 7127 8729 9342 9511
6th Prize Rs.100/-
0513 3603 4021 4073 4922
4971 9075 9411 9548 9751
7th Prize Rs.50/-
008 184 219 379 412
546 656 719 856 975
8st Prize Rs.100000/- 488911
9st Prize Rs. 50000/- 88911
10st Prize Rs. 30000/- 8911
11st Prize Rs. 1000/- 911
12st Prize Rs. 100/- 11
13st Prize Rs. 10/- 1

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 762306
2nd Prize Rs.1000000/- 819651
3rd Prize Rs.7000/- 05221
4th Prize Rs.3500/-
11872 37437 53166 55263 62259
75312 76242 79202 85403 97929
5th Prize Rs.200/-
0557 0736 1043 3381 6635
7128 7254 7686 8597 8990
6th Prize Rs.100/-
1229 1638 3694 3906 4949
5998 7441 8889 8905 9307
7th Prize Rs.50/-
060 145 239 369 450
598 626 753 874 970
8st Prize Rs.100000/- 762306
9st Prize Rs. 50000/- 62306
10st Prize Rs. 30000/- 2306
11st Prize Rs. 1000/- 306
12st Prize Rs. 100/- 06
13st Prize Rs. 10/- 6

# ప్రతిజిల్లా కేంద్రంలో కంట్రోల్‌రూమ్

>> పొంగిపొర్లుతున్నాయి. రాజమహేంద్రవరం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటిమట్టం 10అడుగులు దాటిందన్నారు. దీంతో సముద్రంలోకి 3.50 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం, రాజానగరం, అనపర్తి, మండపేట, కొత్తపేట, పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల్లో వర్షం కురుస్తోంది. దీంతో అక్కడి 7 వేల ఎకరాల్లోని పొలాలు నీటమునిగాయి. కోనసీమ జిల్లా బూరుగులంక వద్ద గోదావరిలో తాత్కాలిక రహదారి కొట్టుకు పోయింది. దేవీపట్నం మండలం గండిపోశమ్మ ఆలయాన్ని వరద ముంచెత్తింది. దీంతో ఆలయాన్ని మూసివేశారు. విలీన మండలాల్లోనూ వాగులు పొంగుతున్నాయి. వరరామచంద్రాపురం మండలంలో అన్నవరం వాగు పొంగుతోంది. దీంతో చింతూరు-వరరామచంద్రాపురం మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చింతూరు వద్ద శబరి వరద అంతకంతకు పెరుగుతోంది. కోనసీమలోని రాజోలు, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోనూ వర్షాలు కురుస్తున్నాయి. అల్లూరి జిల్లాలో భారీ వర్షాలకు కొండ వాగులు పొంగుతున్నాయి. పాడేరు మండలం రాయగడ్డ, పరదానిపుట్టు వద్ద మత్స్య గెడ్డ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. జి.మాడుగుల మండలం కుంబిడిసింగి బ్రిడ్జిపై వరద ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పెదబయలు మండలం గిన్నెలకోట, జామిగూడలో గెడ్డలు పొంగాయి. ముంచంగిపుట్టు మండలం బిరిగూడ గెడ్డ పొంగి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అరకు నియోజకవర్గం వ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తున్నాయి. డుంబ్రిగూడ మండలం బొందగూడ వద్ద కాజ్‌వేపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. అల్లూరి జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు రెండు రోజులు కలెక్టర్ సెలవు ప్రకటించారు. ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జ్ఞానాపురం పాత వంతెన వద్ద నీరు నిలిచింది. విశాఖ ఆర్అండ్‌బీ నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు నిలిచింది. అన్ని విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. తాండవ, వరాహ నదుల్లోకి వరద వచ్చి చేరుతోంది. జిల్లాలో విద్యాసంస్థలకు నేడు కలెక్టర్ సెలవు ప్రకటివంచారు. రైవాడ, కొనాం జలాశయాల్లోకి భారీగా వరద చేరుతోంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజయ ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కల్యాణపులోవ రిజర్వాయర్‌లోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. గేట్లు ఎత్తి నీటిని సర్పా నదిలోకి విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఏలూరు జిల్లాలోని మన్యం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. దీంతో ఏజెన్సీ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలివేరు, జల్లేరు, బైనేరు వాగు, అశ్వారావుపేట, పడమటి వాగులు పొంగుతున్నాయి. సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం భారీగా పెరిగింది. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులును ఎప్పటికప్పుడు పరిస్దితులపై ఆరా తీస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-07-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి సా.6.00
పూర్వాషాఢ రా.1.48
వర్జ్యం మ.12.04-1.35
దు.ఉ.5.51-7.31
శుభసమయం : ఉ.7.45-8.20,
సా.5.30-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తీరి ఊరట చెందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం :** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. పాత బాకీలు వసూలవుతాయి.

**మిథునం:** సంతానం నూతన ఉద్యోగ ప్రాప్తి పొందుతారు. సంఘంలో గౌరవం లభిస్తుంది.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. వస్తు లాభం.

**సింహం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**తుల :** బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**మకరం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. ఉద్యోగాలలో అనుకూలత.

**కుంభం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మీనం :** శుభకార్యాలలో పాల్గొంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ఆప్తులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పలు దేశాలలో స్తంభించిన ఆన్‌లైన్

>> సంస్థలు కూడా ఇదేవిధంగా ఉన్నాయి. బెంగళూరు ఎయిర్‌పోర్టులో అయితే 90శాతం సర్వీసులన్నీ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. అన్ని విమానయానసంస్థల సర్వీసుల్లోను జాప్యం జరిగింది. అలాగే ఢిల్లీ ఎయిర్‌పోర్టు కూడా ప్రయాణికులకు హెచ్చరికలు జారీచేసింది. ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ఐటి సమస్య కారణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కొన్ని సర్వీసులు రద్దు చేసినట్లు వెల్లడించింది. హెల్ప్‌డెస్కులు ఏర్పాటుచేసి ప్రయాణికులకు సమాచారం చేరవేసారు. పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు వెంటనే స్పందించారు. ఎయిర్‌పోర్టుల అథారిటీ మాన్యువల్ పద్ధతుల్లో కొనసాగిస్తునాయని, సేవల అంతరాయాన్ని గణనీయంగా తగ్గిస్తునట్లు తెలిపారు. మైక్రోసాఫ్ట్ బ్లూ ఎర్రర్ కారణంగా అధ్వాన్నంగా ప్రభావితమైన దేశం ఆస్ట్రేలియా అన్ని ఎయిర్‌పోర్టుల్లోను సర్వీసులకు విఘాతం కలిగింది. ఇక లండన్ స్టాక్ ఎక్చేంజి సేవలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అధికారులు కూడా అనేక మేజర్ యుఎస్ ఎయిర్‌లైన్స్ అంటే డెల్టా, యునైటెడ్, అమెరిక్‌ఎయిర్‌లైన్స్ అన్ని నిలిచిపోయాయి. 911 అత్యవసర సర్వీసులు అనేక రాష్ట్రాల్లో దెబ్బతిన్నట్లు అమెరికా వెల్లడించింది. యూరోప్ దేశాలను కూడా మైక్రోసాఫ్ట్ సమస్య తాకిడి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్లకొద్దీ వినియోగదారులు బ్లూస్క్రీన్ ఆఫ్ డెత్ సమస్యనెదుర్కొన్నారు. కంప్యూటర్లకు షట్‌డౌన్ లేదా రీస్టార్ట్‌చేసినా సమస్యలు అదేవిధంగా కొనసాగడంతో సేవలకు ఫుల్‌స్టాప్ పడింది. మైక్రోసాఫ్ట్ 365, మైక్రోసాఫ్ట్ అజూర్ వ్యవస్థలకు ఈ తీవ్రత మరింత ఎక్కువ ఉంది. బ్యాంకింగ్ రంగంలో భారతీయ స్టేట్‌బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులకు విఘాతం కలిగింది. ఇన్‌స్టాగ్రామ్, అమెజాన్, జిమెయిల్ సంస్థలకు కూడా ఈ సమస్య తాకిడి ఎక్కువగా ఉందని అమెరికా ట్రాకింగ్ వెబ్‌సైట్ డౌన్ డిటెక్టర్ వెల్లడించింది.

**సాంకేతిక లోపం గుర్తించాం.అప్‌డేట్స్ విడుదలయ్యాయి:ఐటి మంత్రి అశ్వినీ వైష్ణవ్**

మైక్రోసాఫ్ట్ విండోస్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంపై కేంద్ర ఐటిశాఖమంత్రి అశ్వినివైష్ణవ్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వం మైక్రోసాఫ్ట్‌తో నిరంతరం టచ్‌లో ఉందని, సాంకేతిక సమస్యకు మూలాలను గుర్తించినట్లు ఆయన ఎక్స్‌లో వెల్లడించారు. వీటిని పరిష్కరించేందుకు అప్‌డేట్‌లు విడుదలయ్యాయని ప్రకటించారు. నేషనల్ ఇన్‌ఫర్మేటిక్స్ నెట్‌వర్క్ ఎటువంటి ప్రభావానికి గురికాలేదని మంత్రి వెల్లడించారు. ఈ సమస్యకు సంబంధించి కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్) సాంకేతిక సలహాలను జారీచేస్తోందని తెలిపారు. విండోస్ హోస్ట్స్‌కు సంబందించిన క్రౌడ్ స్ట్రైక్ ఏజెంట్ ఫాల్కన్ సెన్సర్ రీసెంట్ అప్‌డేట్ మూలంగానే ఈ సమస్య తలెత్తిందని సెర్ట్ తన అడ్వయిజరీలో పేర్కొంది. క్రౌడ్ స్ట్రైక్ టీమ్‌మార్పులను రివర్ట్‌చేసిందని సెర్ట్ వివరించింది. మైక్రోసాఫ్ట్ విండోస్ బ్లూస్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ తలెత్తడంతో స్క్రీన్ ఒక్కసారిగా ఆఫ్ అయి డెత్ ఎర్రర్ దర్శనమిస్తోంది. భారత్, అమెరికా, యూరోప్, ఆస్ట్రేలియా ఖండంలోని దేశాల్లో ఈ ఎఫెక్ట్ ఎక్కువ ఉండటంతో అత్యవసర సర్వీసులకు తీవ్ర విఘాతం కలిగింది.

# భార్యాభర్తల మధ్య వివాదాలు పిల్లల సంరక్షణకు అవరోధం కాకూడదు: హైకోర్టు

**- తల్లిదండ్రుల ప్రేమపొందటం పిల్లల కనీస మానవహక్కు**

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** భార్యాభర్తల మధ్య వివాదాలు పిల్లల సంరక్షణకు అవరోధంగా మారడానికి వీల్లేదని హైకోర్టు తేల్చిచెప్పిందితల్లిదండ్రుల ప్రేమానురాగాలు, ఆప్యాయత, రక్షణ పొందడం మైనర్ల కనీస మానవ హక్కు అని స్పష్టంచేసింది.. మామ వద్ద ఉంటున్న ఏడేళ్ల తన కుమారుడిని కలుసుకునేందుకు తండ్రికి వెసులుబాటు ఇచ్చింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హరీ, జస్టిస్ విజయ్‌తో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ఏడేళ్ల కుమారుడికి తనను సహజ సంరక్షకుడిగా ప్రకటించాలని కోరుతూ కడపకు చెందిన ఓ వ్యక్తి అనంతపురం జిల్లా కోర్టులో 2020లో పిటిషన్ వేశారు. దాన్ని కొట్టేయడంతో 2023లో హైకోర్టును ఆశ్రయించారు. భార్య వద్ద ఉన్న తన కుమారుడిని కొద్దిసేపు కలుసుకునేందుకు అవకాశం ఇవ్వాలని అనుబంధ పిటిషన్ వేశారు. తన భార్య మరో వ్యక్తిని వివాహం చేసుకొని సౌదీలో ఉంటోందని, తమ కుమారుడిని ఆమె తండ్రి వద్ద వదిలిపెట్టి వెళ్లారని తెలిపారు. తమ కుమారుడు ఆమె వద్దే ఉండేలా 'ఖుల్లా' ప్రకటన చేశారన్నారు. ఈ నేపథ్యంలో మామ వద్ద ఉంటున్న కుమారుడిని కలుసుకునేందుకు తనకు హక్కు కల్పించాలని కోరారు. ఆమె తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ పిటిషనర్ మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారని, ఈ నేపథ్యంలో భర్తను వదిలేశారని చెప్పారు. ఇరువైపుల వాదనలు విన్న ధార్మసనం: భార్యభర్తల మధ్య అహంతో ప్రారంభమయ్యే వివాదాలు తీవ్రమైన గొడవలుగా మారుతాయని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తుచేసింది. తల్లిదండ్రుల ప్రేమ, అనురాగం, ఆప్యాయత, సహవాసం, రక్షణ పొందడం పిల్లల కనీస మానవ హక్కు అని స్పష్టం చేసింది. కదిరి పట్టణంలో తాత ఇంటివద్ద ఉన్న కుమారిడిని వారంలో ఓసారి కలిసి రెండు గంటలు గడిపేందుకు పిటిషనర్‌కు వెసులుబాటు ఇచ్చింది. రోజూ కొద్ది నిమిషాలు కుమారుడికి ఫోన్ చేసి మాట్లాడుకునే అవకాశం ఇచ్చింది.

# వినతులతో పోటెత్తిన టిడిపి జాతీయ కార్యాలయం



శుక్రవారం టిడిపి కార్యాలయంలో ప్రజల అర్జీలు స్వీకరిస్తున్న రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసయాదవ్

**- భూసమస్యలు, నిరుద్యోగ సమస్యలు, అక్రమ కేసులుపై వినతులు**

**- ఫీజురియింబర్స్‌మెంట్ సమస్యలు, పింఛన్ సమస్యలపై వినతుల స్వీకరణ**

**- అర్జీలను స్వీకరించిన అనంతరం పరిష్కరిస్తామని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు 'పల్లా' వెల్లడి**

**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ వినతుల స్వీకరణ కార్యక్రమానికి అర్జీదారులు పోటెత్తారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నేరుగా వారి నుంచి వినతులు స్వీకరించారు. వెంటనే పరిషనకరించదగిన వినతులపై సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి అర్జీదారుల సమస్యను తెలియజేసి ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారుర. ముఖ్యంగా భూ కబ్జాలు, అక్రమ కేసులు, నిరుద్యోగ సమస్యలు, ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్యలు, పింఛన్ సమస్యలు, ఇళ్ల సమస్యలు, వైఎస్సార్సీ హయాంలో అక్రమంగా ఆపేసిన బిల్లులు, తొలగించిన ఉద్యోగాలు, ఇంకా వైఎస్సార్సీ తొత్తులుగా పనిచేస్తున్న అధికారుల సమస్యలపై అర్జీలు పోటెత్తాయి. పలువురు వైద్య సహా యార్థం సిఎం రిలీఫ్ ఫండ్‌ను అభ్యర్థించగా, పార్టీ కసం పనిచేసి నాయకులు నామినేటెడ్ పదవులు ఆశిస్తూ పల్లాకు వినతులు అందించారు. అర్జీదారుల్లో రాయలసీమ నుంచి వందల మంది వచ్చి వారి సమస్యలపై వినతులు అందించారు. నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవరానగనికి చెందిన కాటసాని వెంకట రమణారెడ్డి తన భూ సమస్యలను 'పల్లా' వద్దకు తీసుకొచ్చారు. తాము ముగ్గురు అన్నదమ్ముల మని, తన సోదరుల భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించి తన భూమిని ఆన్‌లైన్ చేయకుండా అధి కారులు ఇబ్బంది పెడుతున్నారని సమస్య లను పరిష్కరించాలని కోరారు. వెంటనే పల్లా ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిషనకరించాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గం దొనకొట మండలం, సుబ్బరాయుపల్లె నుంచి వచ్చిన వెంకట లక్ష్మి తనకు ఎవరూ లేరని, ఉండటానికి ఇల్లు కూడా లేదని, కూలీ చేసుకుంటూ బతుకుతున్న తనకుసాయం చేయాలని అర్థించారు. కడప జిల్లా పోరుమామిళ్ల మండలం నుంచి వచ్చిన షేక్ లియాజ్ తమ భూసమస్యను వివరించారు. వైసిపి వైస్ ఎంపిపి ప్రోద్బలంతో అప్పటి ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తమపై అక్రమ కేసులు పెట్టి వేధించారని, వాటిని పరిష్కరించాలని కోరారు. తంబళ్లపల్లె నుంచి 100 మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు తమ సమస్యను విన్నవించారు.

తమ నియోజకవర్గంలో ఇన్‌చార్జిని నియమించాలని కోరారు. విదేశాల్లో డాక్టర్ కోర్సులు చదువుతూ, కరోనా సమయంలో ఇండియాకు వచ్చిన తాము ఇంటర్న్‌షిప్ సమస్యను ఎదుర్కొంటున్నామని తమ సమస్యను పరిష్కరించాలని పలువురు వైద్యులు కోరారు.

# శ్రీవారి సేవలో మాజీ మంత్రి టి.సుబ్బరామిరెడ్డి



**తిరుమల,జులై 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగు ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు మాజీమంత్రి టి.సుబ్బరామిరెడ్డితెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎమ్డీఒ వెంకటరమణరావు కుటుంబానికి మంత్రి 'నిమ్మల' పరామర్శ

**- అధైర్యపడొద్దు, ధైర్యంగా ఉండాలని విజ్ఞప్తి**

**- అదృశ్యం కేసు దర్యాప్తు పురోగతిపై అధికారులతో ఆరా**



**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** కొద్ది రోజులుగా అదృశ్యమైన పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఎమ్డీఒ వెంకట రమణరావు కుటుంబ సభ్యులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శించారు. పెనమలూరు మండలం కానూరులో నివాసం ఉంటున్న ఎమ్డీఒ నివాసానికి వెళ్లారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్యపడొద్దని ధైర్యంగా ఉండాలంటూ మంత్రి రామానాయుడు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్డీఒ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదృశ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్డీఒ అదృశ్యకేసు దర్యాప్తు పురోగతి, ఏలూరు కాలువలో గాలింపు చర్యలు గురించి కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాల ఎస్పీ, కలెక్టర్లతో ఫోన్‌లో ఆరా తీశారు. ఎమ్డీఒ కుటుంబ సభ్యులను అధైర్యపడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఏలూరు కాలువలో గాలింపు చర్యల్లో భాగంగా డ్రోన్ ద్వారా గుర్తింపు చర్యలు.

# అప్పట్లో అత్యాచార నిందితుల్లో సగం మంది జగన్‌తో సెల్ఫీలు దిగారు

**- జగన్‌పై కూడా రేప్ కేసులు పెట్టాలి కదా?: మంత్రి 'అనగాని'**



**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** తాజాగా మాజీ సిఎం జగన్ వినుకొండ పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం ట్వీట్ చేశారు. 'నిందితుడు టిడిపి నేతలతో దిగిన ఫొటోలు ఉన్నాయి. వాళ్లపై కేసులుఎందుకు పెట్టలేదని పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి పేర్కొన్నారని, అలా అయితే వైఎస్సార్సీ హయాంలో జరిగిన అత్యాచార నిందితుల్లో సగం మంది జగన్‌తో సెల్ఫీలు దిగారని తెలిపారు. వాళ్లతోపాటు జగన్‌పై కూడా రేప్ కేసులు పెట్టాలి కదా..అంటూ మంత్రి అనగాని ట్వీట్ చేశారు.

# మద్యం అక్రమాలపై సిఐడి దర్యాప్తు ముమ్మరం

**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్‌గా పనిచేసిన వాసుదేవ రెడ్డి మద్యం వ్యవహారంలో తీవ్ర అక్రమాలకు పాల్పడ్డారనే దిశలో సీఐడీ కూపీ దర్యాప్తు ముమ్మరం చేసింది. గత ప్రభుత్వ హాయంలో ఆయన ప్రత్యక్ష ప్రమేయంతో పలు అక్రమాలు జరిగినట్లు ఏపీ సిఐడి ఆరోపించింది.ఆ దిశలో దర్యాప్తు జరుపుతుంది. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్‌గా గత ప్రభుత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించింది. ఎక్సైజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి, కమిషనర్ లకు ఫైళ్లు పంపకుండా నిర్ణయాలు తీసుకునేలా అధికారాలు ఇచ్చింది. ఉన్నతాధికారులను బదిలీ చేయించగలనంటూ వాసుదేవరెడ్డి బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి.

మద్యం కొనుగోళ్లలోనూ భారీగా అవకతవకలకు పాల్పడ్డారనే అబియో గాలను ఆయనపై సీఐడీ అభియో గిస్తుంది. 2014-2019 మధ్యలో తక్కువ రేటు ఉన్న మద్యం బ్రాండ్‌లు 32 అందుబాటులో ఉంటే వాటిని గత ప్రభుత్వం రెండుకి కుదించింది.

# సిఎం చంద్రబాబు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి రాజమౌళి



**విజయవాడ,జూలై19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి రాజమౌళి నియమితులయ్యారు. ఇటీవల కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ అయిన రాజమౌళి శుక్రవారం ఏపీ ప్రభుత్వానికి రిపోర్టు చేసారు.ఆ వెంటనే ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారిగా ఉన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 2015-19 మధ్య ముఖ్యమంత్రి కార్యదర్శిగా సీఎంవోలో రాజమౌళి పనిచేసారు.ప్రస్తుం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఇప్పుడు ఆయన ప్రభుత్వ అభ్యర్ధన మేరకు ఏపీ సర్వీసులకు వచ్చారు.



# 23నుంచి కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన

**- రెండు గ్రామాల దత్తతకు శ్రీకారం**

**కుప్పం, జూలై 19 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఈనెల 23-26 తేదీల్లో నాలుగు రోజుల పాటు కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా సిఎం సతీమణి గుడుపల్లె మండలం కంచిబందార్లపల్లి, కుప్పం మండలం పైపాళ్యం గ్రామాలను దత్తత తీసుకోనున్నారు. ఈసందర్భంగా మహిళలతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుప్పంలో నారా భువనమ్మ పర్యటన వివరాలిలా.. ఈనెల 23వతేది మధ్యాహ్నం 12గంటలకు గుడుపల్లె మండల ం కమ్మగుట్టపల్లి చేరుకుంటారు. అక్కడ మహిళలతో ముఖాముఖి కార్యక్రమం అనంతరం కంచిబందార్లపల్లి గ్రామాన్ని చేరుకుని గ్రామాన్ని దత్తత తీసుకునే కార్య క్రమంలో పాలొ ంటారు. మధ్యాహ్నం 3.30గంటలనుంచి గుత్తార్లపల్లి, కోటపల్లి గ్రామాల్లో మహిళలతో ముఖాముఖి అనంతరం సాయంత్రం 5.45గంటలకు కుప్పం పిఇఎస్ అతిథిగృహం చేరుకుని అక్కడే బస చేస్తారు. 24వతేది ఉదయం 9గంటలకు కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్‌చే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం కుప్పం మండలం ఎన్. కొత్తపల్లి, నడిమూరు గ్రామాల్లో మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12.15గంటలకు పైపాళ్యం గ్రామం చేరుకుని గ్రామాన్ని దత్తత తీసుకునే కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఉర్లఓబనపల్లి, గుడ్లనాయనపల్లి గ్రామాల్లో మహిళలతో ముఖాముఖి అనంతరం పిఇఎస్ ఆడిటోరియంలో కుప్పం కోఆర్డినేషన్ కమిటీ, ప్రభావవంతులతో సమావేశమవుతారు.

# వాసంతి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

**వాసంతి తల్లిదండ్రులు ఇద్దరు పిల్లలను చూస్తే హృదయం కలచివేస్తుంది**

**ఈ సంఘటన వెనక ఎంతటి పెద్దవారి హస్తం ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తిలేదు**

**- రోడ్లు, భవనాల మంత్రి బిసి జనార్ధనరెడ్డి**



వాసంతి కుటుంబానికి చెక్కును అందజేస్తున్న మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యే

పగిడ్యాల, జూలై 19,ప్రభాతవార్త వాసంతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామనీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అలోచలో వుందనీ రోడ్డు భవ నాల శాఖమంత్రి బిసి.జనార్దనరెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామానికి చెందిన వాసంతి (9)అదుకోవడానికి 7వతేదీన పాత ముచ్చుమర్రి పార్కుకు వెళ్లిన వాసంతిని ఆదేగ్రామానికి చెందిని ముగ్గురు మైనర్ బాలురు లైంగికంగా దాడీ చేసి హత్యచేసి శవం ఆచూకిలేకుండా చేసిన సంఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఈ హృదయ విధారకమైన సంఘటన రాష్ట్రప్రజలను కలిచివేసింది. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్తముచ్చు మర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామంలో నివాసం వుంటున్న వాసంతి కుటుంబ సభ్యులను శుక్రవారం రోడ్డు భవనాలశాఖ మంత్రి బిసి. జనార్ధనరెడ్డి, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్‌లు పరామర్శించారు. వాసంతి తల్లి సుజాత ఏడుస్తూ పాప పోయి 13రోజులు అయిందిసార్ పాప ఆచూకి ఇంతవరకు లేదు సార్ మా పాపకావాలి సార్ అనీ కన్నీటి పర్యంతమయ్యారు. ధైర్యంగా వుండమ్మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రభుత్వం అని ్నవిధాల అదుకుంటుందన్నారు. నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి వాసంతి తల్లిని ఓదార్చారు ధైర్యంగా వుండమనీ నేను ఉన్నాననీ చెప్పారు. వాసంతి తల్లిదండ్రులు సంగెం మద్దిలేటి,సంగెం సుజాతకు రూ.10లక్షల చెక్కు ను అందజేశారు. ఈ సం దర్భంగా మంత్రి బిసి.జనార్ధనరెడ్డి మాట్లా డుతూ వాసంతి తల్లిదండ్రుల ఆవేదన ఇద్దరు పిల్లను చూస్తుంటే హృదయం కలిచివేసిందన్నారు. ఏమిటి ఈ సమాజంలో చిన్న పిల్లలపై ఈవిధంగా జరుగు తుందనీ, జరిగిన విధానమే కాకుండా వాసంతి శవాన్ని లేకుండా తల్లిదండ్రులు కడచూపుకూడా లేకుండా చేయడం దుర్మార్గమన్నారు. దీని వెనక ఎంత పెద్ద వారు ఉన్నా వదిలిపెట్టే ప్రశక్తిలేదన్నారు. కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా కొత్తగా వచ్చారు తాము న్యాయం చేస్తామన్నారు. వాసంతి బాడీకోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయనీ ఇక్కడ జరిగింది ఏమి టంటే చుట్టూ పక్కన ముచ్చుమర్రి ఎత్తిపోతల పథక ం కాలువ, రిజర్వాయర్ ఇవి వుండటంవల్ల వాటిలో శవం వేసినందున గాలింపు చర్యలు కొనసాగుతు న్నాయనీ పోలీసులు ఎన్నో కష్టాలు పడుతు న్నారనీ శవం ఆచూకి దొరకలేదనీ గాలింపు చర్యలు కొనసాగుతాయన్నారు. బాధిత కుటుం బాన్ని ఆదుకుని భవిషత్తులో వారి పిల్లలను చదువుకు గానీ కుటుంబానికి సహకారాలు అందించేందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారికి ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయన్నారు.

# ఎంపి మిధున్,మాజీ ఎంపి రెడ్డెప్ప, దేశం నాయకులపై కేసులు నమోదు

**పుంగనూరు,జూలై 19 ప్రభాతవార్త:** పుంగనూ రులో గురువారం ఉద్రిక్తత,ఘర్షణలకు సంబం ధించి పుంగనూరు పోలీసులు రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి,చిత్తూరు మాజీ ఎంపి ఎన్.రెడ్డెప్ప లతో పాటూ తెలుగుదేశం,కూటమికి చెందిన వారిపై శుక్రవారం పలుకేసులు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి, చిత్తూరు మాజీ ఎంపి ఎన్. రెడ్డెప్పను కలవడానికి గురువారం పోలీసులకు ఎటు వంటి సమాచారం అందివ్వకుండా పట్టణం లోనికి రావడం జరిగింది. గతంలో జరిగిన ఘర్షణల నేపథ్యంలో ఎంపి మిధున్‌రెడ్డి పట్టణం లోకి రావడంతో గోబ్యాక్ మిధున్‌రెడ్డి అంటూ రైతులు,కూటమి నేతలు నిరసన తెలిపారు. ఈనేపధ్యంలో మిధున్‌రెడ్డి, మాజీ ఎంపి రెడ్డెప్ప ఇంట్లో ఉన్నట్లు తెలియడంతో ఆందోళనాకారులు ఆయన ఇంటిని చుట్టుముట్టారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు,ఊర్లోకి ఎలా వస్తారని ప్రశ్నిస్తూ కూటమి నాయకులు రెడ్డెప్ప ఇంటి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈనేపధ్యంలో ఎంపి మిధున్‌రెడ్డి వెంట వచ్చిన వైకాపా నాయకులు,అక్కడ గుమికూడిన కూటమి నాయకులు కార్యకర్తల మధ్యన ఘర్షణ చెలరేగింది. ఇరువర్గాలు రాళ్ళు రువ్వుకున్నారు. ఈఘటనకు కారణమైన ఇరువర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈఘర్షణలలో తనపై హత్యాయత్నం జరిగిందని పేర్కొంటూ తెలుగుదేశం నాయకుడు సయ్యద్‌సుహేల్‌బాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపి మిధున్‌రెడ్డిని ఏ1గా,మాజీ ఎంపి రెడ్డెప్పను ఏ2గానూ, మరో 34 మందిపై పోలీసులు పలు సెక్షన్లకింద కేసులు నమోదుచేశారు. అదే విధంగా దేశం నాయకుడు ఆర్కే ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపి మిధున్‌రెడ్డి, మాజీ ఎంపి రెడ్డెప్పతో సహా 33 మందిపై సెక్షన్ 307తో పాటూ పలు సెక్షన్లకింద కేసులు నమోదుచేశారు. అయితే, మాజీ ఎంపి రెడ్డెప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు 9మందితో పాటూ మరి కొందరిపై ఎస్సీ ఎస్టీకేసులు నమోదయ్యాయి.ఈనెల 28 వరకుఎటువంటి ర్యాలీలు,సభలు నిర్వహిం చరాదని పేర్కొంటూ ఎస్పీ మణికంఠ చందోల్ ప్రకటించి, నియోజకవర్గంలో 144 సిఆర్‌పిసి సెక్షన్ అమలు చేశారు. ఈనేపథ్యంలో ఎంపి మిధున్‌రెడ్డి మరోసారి సదుం మండల కేంద్రంలో పర్యటనకు సిద్దమయ్యారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత'ల చిరునామా: 1) మెస్సర్స్ వి వన్ ఇండస్ట్రీస్, రిజిస్టర్డ్ ఆఫీస్: హెచ్ నెం.03, భారత్ టవర్స్, 5వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016, 2) శ్రీమతి నారా ఉషశ్రీ, భర్త: శ్రీ నారా విశ్వనాథ్, హెచ్ నెం.3, భారత్ టవర్స్, 5వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.802, 7వ అంతస్తు, యంవివి రాయల్ ప్యాలెస్, డి.నెం.10-1-8/43, కైలానమెట్ట, వాల్తేరు అప్‌ల్యాండ్స్, జివియమ్‌సి, విశాఖపట్నం-530003, 3) శ్రీమతి నారా ఉషశ్రీ (లేటు నారా విశ్వనాథ్ గారి లీగల్ వారసులు), భర్త : లేటు నారా విశ్వనాథ్, హెచ్ నెం.03, భారత్ టవర్స్, 5వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016 మరియు వ్యక్తిగత హామీదారులు

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.16-04-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.15-04-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.9,32,76,613/- (అక్షరాల తొమ్మిది కోట్ల ముప్పై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఆరు వందల పదమూడు రూపాయలు మాత్రమే) + తేది.16.04.2021 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.28.01.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 30-01-2022న (ఈనాడు : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.16-04-2021న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

ఆస్తి నెం-1: ఐటమ్ నెం-1: మెస్సర్స్ వి వన్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ నారా విశ్వనాథ్, తండ్రి: శ్రీ నారా వెంకట సత్యనారాయణ గారి పేరున గల ఆస్తి : (డాక్యుమెంట్ నెం.4703/2016, తేది.28-09-2016 ప్రకారం) షెడ్యూల్ ఆస్తి -డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూల్: విశాఖపట్నం జిల్లా, ఆనందపురం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, ఆనందపురం మండలం, వెల్లంకి గ్రామ పంచాయితీ పరిధి, వెల్లంకి గ్రామం, సర్వే నెం.263/4లోని ఎ.0.30 సెంట్లు లేదా 0.120 హెక్టార్లు లేదా 1452 చ॥గ॥లు లేదా 1214.06 చ॥మీ॥ల ఖాళీ స్థలం అందు 3393 చ॥అ॥ల పరిధిలో మెయిన్ ఫ్యాక్టరీ భవనం, 1271 చ॥అ॥ల పరిధిలో క్వార్టర్స్ బ్లాక్ మరియు 94 చ॥అ॥ల పరిధిలో టాయిలెట్ బ్లాక్‌తో కూడిన ఆర్‌సిసి భవనం అన్ని ఈజీమెంటరీ హక్కులతో. హద్దులు: తూర్పు: సాడి యల్లాయమ్మ గారి మిగిలిన భూమి, దక్షిణం: తోనంగి అప్పన్న మరియు సాడి నర్సింగరావు గార్లు అమ్మిన భూమి, పడమర: చుక్కా పైడిరాజు గారి భూమి, ఉత్తరం: వెల్లంకి గ్రామంకు వెళ్ళు రోడ్డు.

ఐటమ్ నెం-2: శ్రీ నారా విశ్వనాథ్, తండ్రి: శ్రీ నారా వెంకట సత్యనారాయణ గారి పేరున గల ఆస్తి : (డాక్యుమెంట్ నెం.4282/2016, తేది.07-09-2016 ప్రకారం) షెడ్యూల్ ఆస్తి-డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూల్: విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, వెల్లంకి గ్రామ పంచాయితీ పరిధి, వెల్లంకి గ్రామం, సర్వే నెం.263/4లోని 281 చ॥గ॥లు లేదా 236.04 చ॥మీ॥ల ఖాళీ స్థలం అందు గల ఆర్‌సిసి భవనం అన్ని ఈజీమెంటరీ హక్కులతో. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్రధాన రాజేంద్ర ప్రసాద్ గారి భూమి, పడమర: చుక్కా పైడిరాజు గారి భూమి, ఉత్తరం: రోడ్డు.

ఆస్తి నెం-2: శ్రీ నారా విశ్వనాథ్, తండ్రి: శ్రీ నారా వెంకట సత్యనారాయణ గారి పేరున గల ఆస్తి : (డాక్యుమెంట్ నెం.1924/2016, తేది.26-05-2016 ప్రకారం). షెడ్యూల్ -డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూల్: శ్రీకాకుళం జిల్లా, కాశీ బుగ్గ సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్, పలాస మండలం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, పురుషోత్తంపురం గ్రామం, ఆర్‌టిసి కాంప్లెక్స్ దగ్గర, సమీప డి.నెం.15-1-897, పట్టా నెం.24, ఆర్‌యస్ నెం.57/3లోని మొత్తం ఎ.0.75 సెంట్లు లేదా 0.303 హెక్టార్లు లేదా 3630 చ॥గ॥లు లేదా 3035.142 చ॥మీ॥ల ఖాళీ స్థలం అందు గల ఆర్‌సిసి భవనం అన్ని ఈజీమెంటరీ హక్కులతో. హద్దులు: తూర్పు: మళ్ళ ఆనందరావు గారికి చెందిన మహమ కాజు మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ, దక్షిణం: రోడ్డు, పడమర: మళ్ళ రాఘవరావు గారి భూమి, ఉత్తరం: రోడ్డు.

తేది: 19-07-2024 ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 9(1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతలు & హామీదారులు : మెస్సర్స్ బార్ కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్స్ : శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు & శ్రీ బొడ్డేపల్లి ప్రవీణ్ కుమార్, ఇ.నెం.29-3, ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ లే అవుట్, రామాలయం గుడి దగ్గర, సింహపురి కాలనీ, వేపగుంట, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530047. శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు, తండ్రి : అక్కయ్య (మేనేజింగ్ పార్ట్‌నర్ & వ్యక్తిగత హామీదారు), ఇ.నెం.29-3, ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ లే అవుట్, రామాలయం గుడి దగ్గర, సింహపురి కాలనీ, వేపగుంట, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530047. శ్రీ బొడ్డేపల్లి ప్రవీణ్ కుమార్ (మేనేజింగ్ పార్ట్‌నర్ & వ్యక్తిగత హామీదారు), ఇ.నెం.29-3, ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ లే అవుట్, రామాలయం గుడి దగ్గర, సింహపురి కాలనీ, వేపగుంట, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530047. శ్రీమతి బొడ్డేపల్లి రత్నం (వ్యక్తిగత హామీదారు), భర్త: శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు, ఇ.నెం.29-3, ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ లే అవుట్, రామాలయం గుడి దగ్గర, సింహపురి కాలనీ, వేపగుంట, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530047.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.18-01-2024న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.18-01-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.4,26,09,124/- (అక్షరాల నాలుగు కోట్ల ఇరవై ఆరు లక్షల తొమ్మిది వేల నూట ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.16.05.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.18-05-2024న (వార్త - విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్- విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.18-01-2024న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తుల వివరములు**

పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న స్టాక్స్ మరియు రావలసిన బకాయిలు.

పార్ట్-2: ఐటమ్ నెం.ఎ: పార్వతీపురం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.97/2008, తేది.23.01.2008 ప్రకారం శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు గారు తనఖాపెట్టిన స్థిరాస్తి: సమాన తనఖాలో గల విజయనగరం జిల్లా, పార్వతీపురం సబ్ డివిజన్, పార్వతీపురం మండలం, వెంకంపేట గ్రామం & పంచాయితీ, లక్ష్మీ నగర్ వద్ద ఆమోదం పొందిన లే అవుట్ నెం.06/06, సర్వే నెం.106/1, ప్లాట్ నెం.లు 125,126 & 127లలోని 600 చ॥గ॥ల విస్తీర్ణంలో శ్రీ ఎస్టేట్స్ అను పేరు గల నివాస ఇల్లు పార్వతీపురం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.97/2008, తేది.23.01.2008 ప్రకారం శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.128, 129 & 130లలోని స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.124లోని స్థలం, పడమర : లే అవుట్ రోడ్డు, ఉత్తరం: 25 అ॥ల లే అవుట్ రోడ్డు.

ఐటమ్ నెం.బి: గోపాలపట్నం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.3154/2001, తేది.20.09.2001 ప్రకారం శ్రీమతి బొడ్డేపల్లి రత్నం, భర్త : బొడ్డేపల్లి ఆనందరావు గారు తనఖాపెట్టిన స్థిరాస్తి : సమాన తనఖాలో గల జివిఎమ్‌సి విశాఖపట్నం, ఎన్ఎడి కొత్త రోడ్డు, గణేష్ నగర్ దగ్గర, గౌరి నగర్ లోని వార్డు నెం.44ఎ, బుచ్చిరాజుపాలెం యొక్క సర్వే నెం.32, అసెస్మెంట్ నెం.73999/1199, డి.నెం.58-13-99/2 లోని 116.07 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి భవనం విశాఖపట్నం, గోపాలపట్నం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.3154/2001, తేది.20.09.2001 ప్రకారం శ్రీమతి బొడ్డేపల్లి రత్నం, భర్త : బొడ్డేపల్లి ఆనందరావు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : ఇండియన్ రైల్వేస్‌కు చెందిన ఆస్తి, దక్షిణం : ఇండియన్ రైల్వేస్ కు చెందిన స్థలం, పడమర : గెడ్డ మరియు ఆ తదుపరి అప్పన్న గారికి చెందిన ఆస్తి, ఉత్తరం: హక్కుదారులు విడిచిపెట్టిన 10 అ॥ల దారి.

ఐటమ్ నెం.సి: గోపాలపట్నం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2278/2001, తేది.08.08.2001 ప్రకారం శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు గారు తనఖాపెట్టిన స్థిరాస్తి: సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం ఎస్ఆర్ఓ, పెందుర్తి మండలం, వేపగుంట గ్రామం, డి.నెం.29-3, సర్వే నెం.28/పి లోని ఫేజ్-1 లే అవుట్, వేపగుంట గ్రామం, వుడా మంజూరు చేసిన ప్లాన్ ప్రకారం గల ప్లాట్ నెం.ఎ-130 లోని 166.67 చ॥గ॥లు లేదా 139.357 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి మరియు భవనం విశాఖపట్నం, గోపాలపట్నం ఎస్ఆర్ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2278/2001, తేది.08.08.2001 ప్రకారం శ్రీ బొడ్డేపల్లి ఆనందరావు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.ఎ-131 (ఆర్‌సిసి భవనం డి.నెం.29-2), దక్షిణం : ప్లాట్ నెం.ఎ-133, పడమర : ప్లాట్ నెం.ఎ-129, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు.

తేది: 19-07-2024 ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


20-7Pg3exHMNWJQE.qxdo/p:20-7Pg3exHMNWJQE.qxd 1/1/02 6:28 AM Page 1

20-7PDg7exHMNWJQE.qxd:20-7PDg7exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1



# గిరిజన మహిళతో విజయసాయి విషయం డైవర్ట్ చేయటానికి జగన్ అష్టకష్టాలు

## - వ్యక్తిగత హత్యలను టిడిపికి అంటగడుతున్నారు - రాజకీయ రాక్షసత్వానికి కేరాఫ్ జగన్‌రెడ్డే

## - మీడియా సమావేశంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



శుక్రవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి తన ఉనికిని కాపాడుకోవటానికి శవరాజకీయాలకు తెరలేపారని, బాధితుల పరామర్శకు వెళ్లి రాబంధుల్లా ప్రవర్తిస్తున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. వ్యక్తుల మధ్య జరిగిన హత్యను టిడిపికి రుద్దుతున్నారని అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో పల్లా మీడియాతో మాట్లాడారు. హత్యా రాజకీయాలకు గకేరాఫ్ జగన్‌రెడ్డి అని, వైఎస్సార్సీ పాలనలోనే ముస్లింపై హత్యలు ఎక్కువగా జరిగాయని తెలిపారు. మోకాలికి బొడిగుండుకు ముడిపెట్టినట్టుగా జగన్‌రెడ్డి మాటలు ఉన్నాయని అన్నారు. జగన్‌రెడ్డి మరోసారి శవరాజకీయాలు అంటే ఏంటో చూపించారని అన్నారు. గత 40 ఏళ్లలో ఏ రోజు కూడా టిడిపి హత్యారాజకీయాలు చేయలేదన్నారు. జగన్‌రెడ్డి బాధిత కుటుంబం వద్దకు వెళ్లింది పరామర్శకు కాదని రాజకీయం చేయటానికి అని అన్నారు. గవర్నర్ ప్రసంగం ఆపుతామని , ఢిల్లీలో ధర్నాలు చేస్తామనటం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి వైఎస్సార్సీ నేతలు అబద్ధాలు,అసత్యాలతో విషం చిమ్ముతున్నారని అన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను తెలుగుదేశం పార్టీకి ముడిపెట్టటం దారణమన్నారు. వ్యక్తిగత కక్షలతో హత్య జరిగితే రాష్ట్రపతి పాలన కోరటం సిగ్గుచేటన్నారు. గిరిజన మహిళతో విజయసాయిరెడ్డి విషయాన్ని డైవర్ట్ చేయటానికి జగన్‌రెడ్డి ఈ హత్యారాజకీయాలకు తెరతీశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత టిటిడిలో సగం వాటాను తెలంగాణకు ఇచ్చారని, సుమారు 15 మంది కమ్మవారికి మంత్రి పదవులు ఇచ్చారని చెప్పటం.. ఇంగ్లీషు మీడియం తీసి తెలుగు మీడియం పెట్టారని చెప్పటం, ఏదోక రకంగా టిడిపిపై అసత్యాలు అబద్ధాలతో ఫేక్ ప్రచారమే లక్ష్యంగా వైఎస్సార్సీనేతలు పెట్టుకున్నారని అన్నారు. జగన్‌రెడ్డి ఒక ఫేక్ పర్సన్ అని అన్నారు. ఆయన రాజకీయ రాక్షసత్వానికి ఒక కేరాఫ్ అడ్రస్ అని అన్నారు. రషీద్ హత్యకు జిలాని కారణమని, వారి మధ్య ఏడాదిగా గొడవలు ఉన్నాయన్నారు. ఏడాది క్రితం ఆరోజు ఉన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు వద్ద వాళ్ల పంచాయతీ జరిగిందని అన్నారు. ఆ పంచాయతీ తెగకపోవటంతో ఆ కోపంలోనే ఈ హత్య జరిగిందన్నారు. దీన్ని నేడు జగన్‌రెడ్డి హత్యారాజకీయాలకు తెరతీశారన్నారు. ముస్లిం సోదరులకు టిడిపి ఎప్పుడూ అండగానే ఉందన్నారు. వైఎస్సార్సీ పాలనలోనే ముస్లీం సోదారులపై హత్యలు జరిగాయన్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాం అనే వ్యక్తి కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. టిడిపి ఎపుడూ ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. జగన్‌రెరడ్డి తన ఉనికిని కాపాడుకోవటానికి శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎపుడూ కూడా టిడిపి హత్యారాజకీయాలకు దూరంగా ఉంటుందన్నారు. టిడిపి పార్టీ అలాంటి వారిని ఉపేక్షించదని తెలిపారు. హత్యారాజకీయాల్లో ఉంటే వారిపై కఠినంగా ఉంటామన్నారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి ఒక నిర్మాణాత్మకమైన పాత్ర పోషించాలని అన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ఆయనకు ప్రజలు సిఎం పదవి ఇచ్చారని, ఆయనతోనే రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యమన్నారు. హత్యతో సంబంధం ఉన్నవారు అందరూ జగన్‌రెడ్డితోఫొటోలు దిగారని, రాజకీయ నేతలతో ఫొటోలు దిగినంత మాత్రాన వారు కూడా దోషులు కారని అన్నారు. 36 రోజులకే 'తల్లికి వందనం' అమలు చేయాలని మాట్లాడటం దారుణమన్నారు. మేం చెప్పినట్టే ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. తల్లికి వందనం కూడా అమలు చేస్తామన్నారు. చంద్రబాబు అధికారం లోకి వచ్చిన వెంటనే ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఒక్కసారే రూ.1000 పెంచి పింఛన్లు అందజ ేయటం జరిగిందన్నారు. ఇకనైనా జగన్‌రెడ్డి అసత్యాలను మానుకుని నిర్ణయాత్మకమైన రాజకీయం చేస్తే మేలు అని అన్నారు.

# జోరువానలోనూ 'ప్రజాదర్బార్'కు వినతుల వెల్లువ

## -వారం వారం సమీక్ష-శాఖలవారీగా విభజించి పరిష్కారానికి కృషి

## -అధికారులు, సిబ్బందికి మంత్రి నారా లోకేష్ ఆదేశాలు



శుక్రవారం ప్రజల వినతులు స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేష్

**అమరావతి, జూలై 19, ప్రభాతవార్త ప్రతినిధి:** సమస్యల పరిష్కార వేదిక 'ప్రజాదర్బార్'కు వస్తున్న వినతులపై వారం వారం సమీక్షించ నున్నట్టు రాష్ట్ర, విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లిలోని నివాసంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంగళగిరితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారు. తాము పడుతున్న కష్టాలు, సమస్యలపై మంత్రి లోకేష్‌ను నేరుగా కలిసి అర్జీలు అందజేస్తున్నారు. ఆయా విన్నపాలను శాఖలవారీగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్టు తెలిపారు. ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి, వాటి స్టేటస్‌ను ఎప్పటికపుడు తెలియ జేయాలని అధికారులు,. సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల విన్నపాలపై వారం వారం సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు. కాగా శుక్రవారం ఉదయం జోరువానలోనూ 19వ రోజు ప్రజాదర్బార్‌కు ప్రజలు అనూహ్యంగా తరలివచ్చి వినతులు అందజేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 27 వేల మంది కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్మికులకు టెండర్లతో పనిలేకుండా మస్టర్ రోల్ ద్వారా కొనసాగించాలనే హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని విన్నవించారు. అంగన్‌వాడీ పాఠశాలలకు శాశ్వత భవనం నిర్మించండి: అద్దెభవనంలో ఉన్న తాడేపల్లి కృష్ణనగర్ అంగన్‌వాడీ పాఠశాలకు స్థలం కేటాయించటంతోపాటు శాశ్వత భవనం నిర్మించాలని డి. లీల మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేవారు. పక్షవాతంతో మంచానికి పరిమితమైన తనకు పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని నవులూరుకు చెందిన బేతపూడి కోటేశ్వరరావుకోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు పిల్లల చదువులు భారంగా మారాయని ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని ఉండవల్లికి చెందిన టి.మైనర్‌బాబు కోరారు. సివిల్ ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆత్మకూరుకుచెందిన సిహెచ్.కళ్యాణ్ బాబు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ వారికి భరోసానిచ్చారు.

# రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు

## - మాజీ సిఎం వైఎస్ జగన్ -ఎక్స్‌వేదికగా ఆరోపణ



**విజయవాడ,జూలై 19,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతుందని ఎక్స్(ట్వీటరు) సామాజిక మాధ్యమం వేదికగా ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మరోసారి ఆరోపించారు.కొత్త ప్రభుత్వం వచ్చి నెలన్నర రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు,అత్యాచారాలు,రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు,విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందని ఆరోపించారు.వినుకొండలో వైకాంగ్రెస్‌పార్టీ కార్యకర్త రషీద్ హత్య ఘటన దీనికి పరాకాష్టగా పేర్కొన్నారు.నడిరోడ్డుపై జరిగిన దారుణకాండ ప్రభుత్వానికి సిగ్గుచేటు,ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో వెనకుండి ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.ఎవరి స్థాయిలో వాళ్ళు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటిని నిర్వీర్యం చేసారన్నారు.దీంతో నేరగాళ్ళు,హంతకులు చెలరేగిపోతున్నారు.అధికారం శాశ్వతం కాదని,హింసాత్మక విధానాలనను వీడాలని చంద్రబాబును గట్టిగా హెచ్చరిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది.శాంతి భద్రతలు అన్నవి కన్పించడంలేదు,లా అండ్ ఆర్డర్ సరిగా లేదన్నారు.ప్రజల మాన,ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది.వైఎస్సార్సీపీని అణగోక్కాలన్న కోణంలో ఈ దారుణాలకు పాల్పడుతున్నారు.వినుకొండలో హత్యకు గురైన తమ కార్యకర్త రషీద్ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తుంటే అడ్డుకునే ప్రయత్నం ప్రభుత్వం చేసింది.ఐనప్పటికి తామె లెక్కించమన్నారు.చట్టప్రకారమే తాము వినుకొండకు వెళ్ళామన్నారు.వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్యపడవద్దని,వారికి అన్ని రకాలుగా అండగా

ఉంటామని భరోసా ఇచ్చారు,ఇక మాజీ సీఎం జగన్ వినుకొండ వెళ్ళారు.రెండు రోజుల కితం దారుణ హత్యకు గురైన వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ రషీద్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆయన శుక్రవారంఉదయం తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి వినుకొండ బయలు దేరారు.

అయితే ఆయనకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో ఏసీ పనిచేయకపోవడంతో ఆయన మార్గమధ్యంలోనే ఆ వెహికిల్ దిగి,మరో వాహనంలో వెళ్ళారు.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పూర్తి వివరాలంటూ కుప్పం పోలీసులకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ.జూలై 19,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగార్జున యాదవ్‌పై నమోదు చేసిన కేసులో పూర్తి వివరాలు సమర్పించాలని కుప్పం పోలీసులను హైకోర్టు ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 25 కు వాయిదా వేసింది.అప్పటి వరకు ఈ కేసులో ఎటువంటి తొందరపాటు చర్యలుండవన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. ఓ టీవీ చర్చా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కె.వరుణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నాగార్జున యాదవ్‌పై కుప్పం పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిని కొట్టివేయాలని నిందితుడు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది దుష్యంత్‌రెడ్డి వాదనలు వినిపించారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లన్నీ ఏడేళ్లలోపు జైలు శిక్షకు వీలున్నవేన్నారు. 41ఏ నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలి తప్ప అరెస్టు చేయడానికి వీల్లేదన్నారు. పోలీసుల తరపు న్యాయవాది సాయిసూర్యతేజ వాదనలు వినిపిస్తూ పూర్తి వివరాలు సమర్పించడానికి ఈ నెల 25 వరకు సమయం కావాలన్నారు.

## యాజమాన్య కోటా కింద పొందే ఎంటెక్ కోర్సుల ఫీజులను నిర్ణయించిన ప్రభుత్వం

**విజయవాడ,జూలై 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాల్లో యాజమాన్య కోటా కింద పొందే ఎంటెక్ కోర్సుల ఫీజులను 2024-25 సంవత్సరాలకుగాను నిర్ణయించింది.ఈ ఫీజులను రూ.50వేల నుంచి రూ.90వేల వరకు గరిష్టంగా ఉండే విధంగా నిర్ణయం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.తాజా విద్యాసంవత్సరానికే ఈ ఫీజులు వర్తిస్తాయి,రాష్ట్రంలోని మొత్తం 178 కళాశాలలకు తాజాగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు వర్తిస్థాయి.ప్రభుత్వ కళాశాలల్లో ఫీజు రీఎంబర్స్‌మెంట్ అమలవుతుంది.ప్రైవేటు కళాశాలల్లో చేరేవారికి ఎలాంటి ఫీజులు తిరిగి వెనక్కి చెల్లించే విధానం ఉండదు.బీటెక్‌కు కనీస ఫీజును రూ.40వేల నుంచి రూ.43వేలకు ప్రభుత్వం ఇప్పటికే పెంచింది.,కనిష్టంగా ఫీజును రూ.43వేల నుంచి గరిష్టంగా రూ.1.05లక్షలుగా నిర్ణయించింది.అయితే ఇంజినీరింగ్ కోర్సుల ఫీజులను పెంచడాన్ని విద్యార్ధి సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

## రొట్టెల పండగకు రూ.5కోట్ల నిధులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 19,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు జిల్లాలోని బారాషహీద్ దర్గాలో మూడోరోజు రొట్టెల పండగ నిర్వహిస్తున్నారు. భారీగా ఈ పండుగకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివస్తున్నారు. మతాలకతీ తంగా ఎంతో నమ్మకంతో ఈ పండుగలో ప్రజలు పాల్గొంటారు.రొట్టెల పండుగ ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అక్కడికి వచ్చిన భక్తులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రొట్టెల పండగకు ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వేడుకల నిర్వహణకు రూ.5 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నాడు.ఈ పండుగ రాష్ట్రంలోని ప్రజల సంఘీభావతకు నిదర్శనమన్నారు.ఇది అందరి పండుగగా తరతరాలుగా జరుగుతుందన్నారు.అందరం ఒక్కటేననే భావన ప్రజల్లో విశ్వాసాన్ని నింపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చంద్రబాబు తెలిపారు.

రొట్టెల పండుగ ఘనంగా నిర్వహించడానికి అన్ని విధాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.పండుగకు తరలి వచ్చే విశ్వాసుల కోసం భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు.

## భారీ వర్షాలకు నీట మునిగిన వరిచేలు, నీటిలో నారుమళ్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 19, (ప్రభాతవార్త) :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు 600 ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని మండల వ్యవసాయాధికారి సీహెచ్‌డి విజయ్ కుమార్ తెలిపారు. పుల్లేటికుర్రు, గంగలకుర్రు, పసుపల్లి, ఇరుసుమండ, మొసలపల్లి, కె.పెదపూడి, వ్యాఘేశ్వరం, ముక్కామల, చిరతపూడి, ఇసుకపూడి తదితర గ్రామాల్లో నీట మునిగిన వరిచేలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో 6 ఎకరాల్లో వరి నారుమడి వర్షపు నీటిలో మునిగిపోయిందన్నారు.

మండలంలో 2,990 ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారని, ఇప్పటి వరకు 1,850 ఎకరాల్లో వరినాట్లు వేశారన్నారు.

వరిచేలల్లో ఉన్న వర్షపు నీటిని బయటకు తరలించేలా రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏఓ వెంట వీఏఏలు, వీహెచ్ఏలు ఉన్నారు.

# స్టాఫ్ నర్సింగ్ కౌన్సెలింగ్‌లో గందరగోళం

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త :** సాధారణ బదిలీల్లో భాగంగా వైద్యారోగ్య శాఖ చేపట్టిన స్టాఫ్ నర్సింగ్ కౌన్సిలింగ్‌లో గందరగోళం తలెత్తింది. దరఖాస్తులో తాము పేర్కొన్న ఆప్షన్ ప్రకారం అధికారులు బదిలీలు చేపట్టడం లేదని నర్సులు భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో ఉస్మానియా మెడికల్ కళాశాలలో నిర్వహించిన నర్సింగ్ కౌన్సిలింగ్ ఆగిపోయింది. బదిలీలకు సంబంధించిన ఇచ్చిన మార్గదర్శకాలను అధికారులు పాటించడం లేదనీ, ఆప్షన్స్ ఇచ్చినప్పటికీ వేకెన్సీ ఉన్న హాస్పిటల్స్‌కు బదిలీ చేయడం లేదని నర్సులు ఆందోళన చేశారు. లాంగ్ స్టాండింగ్ పేరుతో ప్రస్తుతం ఉన్న వాళ్లను బదిలీ చేయడంతో పాటు ఆప్షన్ ఇచ్చిన వాళ్లను సైతం అక్కడికి బదిలీ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మరి ఖాళీగా ఉన్న పోస్టులను ఎలా నింపుతారని అధికారులను నిలదీశారు. తాము ఆప్షన్ ఇచ్చిన చోట కాకుండా అధికారులు ఇష్టం వచ్చిన చోట బదిలీ చేసి వెళ్లిపోవాలని బలవంత పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పౌజ్ కేసులు, ఉద్యోగుల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని బదిలీలు చేపట్టాల్సి ఉండగా, అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదన్నారు. కాగా, నర్సుల ఆందోళనతో ఉస్మానియా మెడికల్ కళాశాలలో కౌన్సిలింగ్ నిలిచిపోయింది. దీంతో స్టాఫ్ నర్సులు డీపీహెచ్ కార్యాలయానికి భారీ ర్యాలీగా బయల్దేరారు.

# బిజెపి గెలుపు దేశానికి గర్వకారణం

## ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై ప్రజలకు విశ్వాసం

## రాష్ట్రంలో మళ్లీ మోసపూరిత పాలనే!

## పౌర సన్మానంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న నేతలు

**తాండూరు, జులై 19, ప్రభాతవార్త :** బిజెపి గెలుపు దేశానికి గర్వకారణమని.. ప్రధాని నరేంద్రమోడీ పాలనపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన తప్పులనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని కొండా విమర్శించారు. శుక్రవారం తాండూరులో ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి పౌర సన్మానం కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గజమాల, పూల మాలలు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానిం చారు. ఎంపి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపు దేశానికి గర్వ కారణ మన్నారు. తెలంగాణలో 8 పార్లమెంట్ స్థానాల్లో బిజెపి గెలుపు నాయకులు, కార్యకర్తల కృషితోనే సాధ్యమైందని అన్నారు. తాండూరులో అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి 4వేల మెజార్టీ వస్తే.. పార్ల మెంట్ ఎన్నికల్లో 80వేల ఓట్లు రావడం చరిత్రాత్మ కమన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతమంది స్వార్థ రాజకీయాలకు పాల్పడినా ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బీజేపి అధికారం చేపట్టిందని, దేశప్రజలకు నరేంద్రమోడీ పాలనపై విశ్వాసం చూపించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ మోస పూరిత పాలన పురుడు పోసుకుందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న తప్పును కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తుందని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఖజానా లేకుండానే ప్రజలను, రైతులను మభ్య పెట్టేందుకు ప్రయ త్నం చేస్తుందని మండిపడ్డారు. ఒకేసారి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మాట మార్చిందని అన్నారు. 40లక్షల మంది రైతులకు రుణమాఫీ కావల్సి ఉండగా కేవలం 10లక్షల మందికే అమలు చేస్తున్నదని ఆరోపించారు. తెలం గాణలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్‌కుమార్, జిల్లా ప్ర ధానకార్యదర్శి కృష్ణా ముదిరాజ్, పట్టణ అధ్యక్షు డు నాగారం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోకి మాదకద్రవ్యాలను అనుమతించం

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జులై 19:** దేశంలోకి ఎట్టి పరిస్థితుల్లో నూ కనీసం ఒక గ్రామ్ మాదకద్రవ్యాన్ని సైతం కేంద్ర ప్రభుత్వం అనుమతించబోదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గురువారం స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల సరఫరా గొలుసును సమూలంగా ధ్వంసం చేయడానికి యాంటీ నార్కోటిక్ ఏజెన్సీలు కఠినవైఖరి అలంభించాలని ఆయన అన్నారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కేంద్ర, రాష్ట్రాలకు చెందిన మాదకద్ర వ్యాల నిరోధక సంస్థల సీనియర్ అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మనస్ హెల్ప్‌లైన్ నంబర్ '1933' తోపాటు ఈ-మెయిల్ ఐడి ఇన్ఫొ.ఎన్‌సిబిమనస్ ఎట్‌దిరేట్ జిఒవి.ఇన్.ను కేంద్రమంత్రి ప్రారంభిం చారు. ఈ హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రజలు ఉప యోగించుకుని అక్రమ మాదకద్రవ్యాల గురించిన సమాచారాన్ని ఎన్‌సిబి అధికారులకు అందిం చవచ్చని, అలాగే సదరు ఈ మెయిల్ ఐడి ద్వారా తమకు తెలిసిన సమాచారాన్ని నమోదు చేయవచ్చని ఆయన వివరించారు. అక్రమ మాదక ద్రవ్యాల వ్యాపారం ద్వారా వచ్చే సం పాదనతోపాటు అక్రమ మాదకద్రవ్యాల వ్యాపా రమంతా మాదకద్రవ్య ఉగ్రవాదంగా తయారై దేశ భద్రతకే పెనుముప్పుగా తయార యిందని కేంద్రమంత్రి అన్నారు. మాదక ద్రవ్యాలను ఉప యోగించే వారిని పట్టుకోవడమే కాకుండా మాద కద్రవ్యాల పూర్తి నెట్‌వర్క్‌ను చేధించడమే అన్ని రకాల మాదకద్రవ్యాల నిరోధక సంస్థలు తమ లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మన దేశంలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రాలను ఏ రూపం లోనూ అనుమతించే ప్రసక్తేలేదని, అలాగే అక్రమ మాదకద్రవ్యాల రవాణా కోసం దేశ సరిహద్దులను ఏ రకంగానూ ఉపయోగిం చుకు నేందుకు అవకాశం ఉండకుండా మాదకద్ర వ్యాల నిరోధకసంస్థ (ఎన్‌సిబి) అధికారులు అప్రమత్తం గా ఉండాలని కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు.అక్రమ మాదకద్రవ్యాల సరఫరా చైన్‌ను ధ్వంసం చేయడానికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ కఠినంగా ఉండాలని, అలాగే అక్రమ మాదక ద్రవ్యాలసరఫరాను అడ్డుకునేందుకు భూ, వాయు, జలమార్గాలను తనిఖీ చేయాలన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గత ఐదేళ్ల కాలం లో మాదకద్రవాలకు వ్యతిరేకంగా పటిష్టంగా పోరాటం చేస్తున్నదని, అందుకోసం నిర్మాణా త్మక, సంస్థాగతంగా, సమాచారపరంగా సంస్క రణలు చేపట్టిందని కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు.

# ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ ఆలోచన దుర్మార్గం

## పార్లమెంట్‌లో బిల్లుపెడితే దేశవ్యాప్త ఉద్యమం, ఆలిండియా బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** ప్రభుత్వరంగ బ్యాంకులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీ కరించేందుకు కుట్రలు పన్న డం దుర్మార్గమని ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబిఇఏ)జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు విమర్శించారు. బ్యాంకు ఉద్యోగులు, దేశప్రజలు వ్యతిరే కిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ప్రైవేటీకరణ బిల్లును పార్ల మెంట్‌లో ప్రవేశపెడితే దేశవ్యాప్తంగా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. బ్యాంకుల జాతీయాకరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఏపీ, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య (ఎపిటిబిఇఎఫ్) ఆధ్వర్యంలో సచివాయలం యూనియన్ బ్యాంకుశాఖ నుంచి నెక్లెస్‌రోడ్ ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ గతంలో 26 ప్రభుత్వరంగ బ్యాంకులు ఉండగా ప్రస్తుతం అవి 12కు తగ్గడం విచారకరమన్నారు. దేశ ప్రజల మధ్య ఉన్న ఆర్థిక అసమానతలను తొలగించ డంలో ప్రభుత్వరంగ బ్యాంకులు గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశ ప్రగతి, అభివృద్ధి కోసం, ప్రజలకు ఉపయోగపడేవిధంగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ జాతీయకరణ చేశారని గుర్తుచేశారు. ఎపిటిబిఇఎఫ్ అధ్యక్షులు టి.రవీంద్రనాథ్ మాటా ్లడుతూ బ్యాంకుల జాతీయకరణ చేసినరోజు దేశ ఆర్థిక చరిత్రలో ముఖ్యమైన రోజని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపిటిబిఇఎఫ్ సంయుక్త ప్రధాన కార్యదర్శి పి.వి కృష్ణారావు, ఉప ప్రధానకార్యదర్శి సమద్ ఖాన్, బ్యాంక్స్ రిటైరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అర్థ గణాంక శాఖ బదిలీలపై ఆందోళన

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగుల బదిలీలు జరుగుతున్నా తమకు మాత్రం న్యాయం జరగడం లేదని అర్థ గణాంక శాఖ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బదిలీలకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏ ఉద్యోగి అయినా నాలుగేళ్లకు మించి ఒకే చోట పనిచేయరాదన్న నిబంధన ఉంది. అయితే ఈ నిబంధనను తుంగలో తొక్కి బదిలీ ల్లో తమకు అన్యాయం చేస్తున్నారన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే యువతకు భవిష్యత్తు

## ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్

## ఇఎస్ఐ కళాశాల మెడికోలకు డ్రగ్స్‌పై అవగాహన

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త :** డ్రగ్స్‌ను ఒకసారి వినియోగిస్తే దానికి బానిసలుగా మారతారనీ, దానికి దూరంగా ఉంటేనే యువతకు భవిష్యత్తు ఉంటుందని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్ అన్నారు. డ్రగ్స్‌కు బానిసలుగా మారితే శరీరం, మెదడు, కుటుంబ పరువుతో పాటు సమాజంలో గుర్తింపు లేకుండా పోతుందని పేర్కొన్నారు. శుక్రవారం సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రి మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. యువత గంజాయి ఇతర డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిర్వహిస్తున్న దాడుల్లో ఎక్కువగా ఇంజనీరింగ్, మెడికల్, యూనివర్సిటీ విద్యార్థులు కనిపించారని చెప్పారు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టాల వల్ల డ్రగ్స్ విక్రేతలు, రవాణాదారులు, నిల్వ చేసిన వారు సైతం శిక్షార్హులుగా మారతారని తెలిపారు. నార్కోటిక్స్ కిందకు వచ్చిన డ్రగ్స్‌ను వినియోగిస్తే సెక్షన్ 37 కింద కేసు పెడితే నాన్‌బెయిల్ కేసుగా నమోదవుతుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్‌ను కంట్రోల్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదనీ, డ్రగ్స్ తీసుకున్నా, కలిగి ఉన్నా ఏడాది శిక్షతో పాటు రూ.20 వేలు జరిమానా విధిస్తారని చెప్పారు. అలాగే, సెక్షన్ 28 ప్రకారం డ్రగ్స్ కలిగి ఉన్న ప్రాంత యజమాని కూడా నేరస్తుడుగా పరిగణించబడతాడని వివరించారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ఆగస్టు 31 డెడ్‌లైన్‌గా విధించుకున్నామనీ,

దీంతో ప్రత్యేకంగా దాడులు నిర్వ హిస్తున్నామని చెప్పారు. మీ స్నేహితులలో ఎవరైనా డ్రగ్స్ దాచిపెట్టినా, రవాణా చేసినా ఎక్సైజ్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఈ సదస్సులో ఈఎస్ఐ మెడికల్ కళాశాల డీన్ కుమార్ చౌహాన్, సుధీర్ శర్మ, ఈఎస్ సౌజన్య, ఎస్సై పటేల్ బానోత్ పాల్గొన్నారు.

## 300 మంది భక్తులకు అన్నదానం



ఆరిలోవ, జూలై 19, ప్రభాతవార్త

స్థానిక 13వ వార్డు దీనదయాళ్‌పురం శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని గౌతమి గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో శుక్రవారం మధ్యాహ్నం నల్ల జర్ల మురళీవసంత అరుణ కుమారి, దేవి, రమ్య కుటుంబసభ్యుల ఆర్థిక సాయంతో సుమారు 300 మంది భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. ఆలయ అన్నదానం కమిటీ సభ్యులు అప్పారి మరిడిశెట్టి, అప్పారి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ గత 13 ఏళ్లగా అమ్మవారి ఆలయంలో ప్రతి శుక్రవారం భక్తులసహాకరంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ప్రమాదకర వాగుల వెంబడి రాకపోకలు వద్దు : సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, జూలై 19, ప్రభాతవార్త



తీవ్రంగా కురుస్తున్న వర్షాల నేపద్యంలో ప్రమాదకర వాగుల వెంబడి రాకపోకలను ప్రజలు సాగించవద్ధని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌సన్యాసినాయుడు కోరుతున్నారు. శుక్రవారం నెల్లిమెట్ల..నెల్లిమెట్ల కాలనీ మద్య ఆర్‌అండ్‌బి రహదారి మద్యలో గల వాగు, వట్టిగడ్డ,.. ఎర్రంపాడు గ్రామాల మద్య వాగులను సిఐ సన్యాసినాయుడు పరిశీలించారు. జిల్లా ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాలుతో ప్రమాదకర వాగులు వద్ద పోలీసు బందోబస్తునుఏర్పాటు చేసినట్లు సిఐ అన్నారు. వర్షాలు తగ్గే వరకూ ప్రత్యామ్నాయ రహదారులు ద్వారా రాకపోకలను సాగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. సిఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ వెంకయ్య, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, కానిస్టేబుల్ చందు, పాల్గొన్నారు.

## స్త్రీనిధి రూ.32 లక్షలు బకాయిలను వసూలు చేయండి : ఏజీఎం రామరాజు



రాజవొమ్మంగి, జూలై 19, ప్రభాతవార్త

మండలంలో 14 గ్రామసమైఖ్యల పరిధిలో ఏళ్ళతరబడి బకాయిలు ఉన్న స్త్రీ నిధి రూ.32 లక్షలను వసూలు చేయాలని ఏజియం రామరాజు సిసిలకు సూచించారు. శుక్రవారం మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో స్త్రీ నిధి రుణ బకాయిలపై సిసిలు, విఓఏలతో సమావేశాన్ని నిర్వహించారు. స్త్రీనిధి బకాయిలు ఎక్కువగా ఉన్న వంచంగి, చిన్నయ్యపాలెం, కింద్రకాలనీ, కొత్తకింద్ర వసూలు అవ్వకపోవడంపై సిసిలు, విఓఏలను అడగటం జరిగింది. కొత్తగా రుణాలు మంజూరుకు బకాయిలు సమస్య ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏజియం. రామరాజు, స్త్రీ నిధి మేనేజర్ ఏ.ప్రవీణ్, ఏపియం ఆదినారాయణ, సిసిలు సూర్యనారాయణ, నిర్మల, పూర్ణిమ, గౌరమ్మ, నానిబాబు,సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, విజయ్‌రాజ్, 59 విఓఏలు పాల్గొన్నారు.

## మండల సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను తహాశీల్ధారు తనిఖీలు

రాజవొమ్మంగి, జూలై 19, ప్రభాతవార్త



మండలంలో గల జెడ్డంగి గ్రామంలో ఉన్న మండలస్థాయి సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను మండల తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ శుక్రవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. గోడౌన్‌లో ఉన్న స్టాక్ ప్రకారం రికార్డులను పరిశీలించారు. గోడౌన్ స్టాక్ నిల్వ సామర్ధ్యాన్ని గోడౌన్ సూపరిండెంట్ శ్రీనివాస రావు అడిగి తెలుసుకున్నారు. సకాలంలో డిపోలకు సరుకులు చేరేలా చూడాలని అన్నారు. సకాలంలో స్టాక్ గోడౌన్‌కు రాకపోతే తన దృష్టికి తేవాలని తహాశీల్ధారు అన్నారు. ఈకార్యక్రమంలో తహాశీల్ధారు డి.వి.వి.సత్యనారాయణ, డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సత్యనారాయణ, విఆర్వో సీతారపు నానాజీ, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, డిఇఓ అపర్ణ, జూనియర్ అసిస్టెంట్ కె.సచిన్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం ద్వారా ఎరువులను రైతులకు అందించాలని సబ్‌కలెక్టర్‌కు విన్నపం



రాజవొమ్మంగి, జూలై 19, ప్రభాతవార్త

ప్రభుత్వం ద్వారా రైతులకు ఎరువులు అందించడానికి ఏర్పాటు చేయించి సహాకారం అందించాలని రంపచోడవరం సబ్‌కలెక్టర్ ప్రశాంత్‌కుమార్‌కు లబ్బర్తి యంపిటిసి, మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు వినతి పత్రాన్ని గురువారం జెడ్డంగి సచివాలయంలో ఇచ్చారు. రాజవొమ్మంగి సహాకార పరపతి సంఘం, రైతు భరోసా కేంద్రాలు ద్వారా ఎరువులను ప్రభుత్వ నిర్ణయ ధరకు ఇవ్వడం జరిగేదని సబ్‌కలెక్టర్‌కు అర్జీని ఇచ్చి పెద్ధిరాజు వివరించారు. ఈవిషయంపై సంబందిత అధికారులతో మాట్లాడి పరిష్కరించనున్నట్లు సబ్‌కలెక్టర్ అన్నారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో తొలగించిన బస్‌షెల్టర్లు, చేతిపంపులు, పైపులైన్లు, విద్యుత్ దీపాలను సంబందిత కాంట్రాక్టరుతో ఏర్పాటు చేయించాలని పెద్ధిరాజు సబ్‌కలెక్టర్‌ను కోరారు. అప్రోచ్‌రోడ్లు కూడా వేయాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, గొల్లపూడి పెద్ధిరాజు, నల్లా సత్యనారాయణ, ముప్పన మోహన్‌కుమార్, మరిచర్ల శ్రీను, షేక్ బాజీ పాల్గొన్నారు.

## డ్రైవర్లుపై బిఎన్‌ఎస్ 106 (1అండ్2) రద్దు చేయాలి

**ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజుఫర్**

ఆరిలోవ, జూలై 19, ప్రభాతవార్త




రోడ్డు రవాణా డ్రైవర్లుకు ఊరిత్రాడు వంటి బిఎన్ ఎస్ సెక్షన్ 106(1అండ్2), మోటారు ట్రాన్స్ పోర్టు సవరణ చట్టం 2019,జివో నెం 21ని రద్దు చేయాలని, డ్రైవర్లుకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్‌లో పన్ను మినహాయింపు ఇవ్వాలని, డిమాండ్లను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పార్లమెంట్ అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయించాలని అల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శివాజీ, ముజుఫర్ హామ్మాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రవాణా కార్మికుల రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆటో రిక్షా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముజుఫర్ మాట్లాడుతూ మోటారు ట్రాన్స్ పోర్టు చట్టం, సెక్షన్ 106 అనేక దాడులు చేస్తున్నారని, రవాణా రంగంలో అత్యధిక మంది ప్రయాణీకులకు సేవలందించే వారిలో రోడ్డు రవాణా డ్రైవర్లది కీలకస్థాన మన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం డ్రైవర్లు మెడకు ఉరితాడు బిగించే విధంగా సెక్షన్‌లు తీసుకువచ్చిం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శంకర్, బి.జగన్, శివ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేవీబీ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు వెల్లడి

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

కరూర్ వైశ్యాబ్యాంక్ 2024జూన్ 30నాటితో ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈసందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రగతి లాభదాయికత, సొత్తు నాణ్యత మూడు మార్గదర్శక ప్రమాణాల ఆధారంగా చేస్తున్న కృషి ఫలితంగా మరొక బలమైన త్రైమసిక పనితీరుని కరబర్చగలిగానే వున్నాయనీ బ్యాంక్ స్ధిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. ఆర్ఎఎం విభాగాల్లో సమగ్ర అభివృద్ధి ప్రోత్సహకరంగా వుందన్నారు. బ్యాలెన్స షీట్ పరిమాణం 15.08శాతం వృద్ధితో 2024జూన్ 30 నాటికి రూ.1,08,874కోట్లుగా వుంది. గత ఏడాది కన్నా 15.16శాతం వృద్దితో రూ. 22,388కోట్లు ఎక్కువ సాధించింది. గత ఏడాదితో పోలిస్తే ఆర్ఎం 20శాతం వృద్ధి సాదించింది. జూన్ 2023తో పోల్చినప్పుడు జూన్ 2024 త్రైమాసిక లో నికర లాభం 27.86శాతం అద్భుత వృద్ధి నమోదు చేసుకుని రూ.459కోట్లు సాధించి గత ఏడాది ఇదే త్రైమిసికలో అది రూ. 359 కోట్లుగా వుండేది అని వివరించారు.

## గెలాక్సీ వాచ్ 7, వాచ్ అల్ట్రా, బడ్స్ 3 సిరీస్‌ను విడుదల చేసిన శాంసంగ్

ఆరిలోవ, జూలై 19, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శంసంగ్, తమ సరికొత్త గెలాక్సీ బడ్స్ 3, గెలాక్సీ బడ్స్ 3ప్రో, గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ వాచ్ అల్ట్రా స్మార్ట్‌వాచ్‌లను ముందస్తు అర్డర్ చేసి వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌లను ప్రకటించింది. గెలాక్సీ వాచ్ పోర్ట్‌ఫోలియోకి సరికొత్త, అత్యంత శక్తివంతమైన జోడింపు గెలాక్సీ వాచ్ అల్ట్రా. అత్యుత్తమ మేధస్సు సామర్థ్యాలతో తదుపరి దశ విజయాల కోసం మెరుగైన ఫిట్‌నెస్ అనుభవాల కోసం రూపొందించబడింది. ఇది టైటానియం గ్రేడ్ 4 ఫ్రేమ్, 10 ఏటీఎం వాటర్ రెసిస్టెన్స్‌తో వస్తుంది. సముద్రంలో ఈత కొట్టడం నుండి అసాధారణమైన వాతావరణంలో సైక్లింగ్ చేయడం వంటి అధునాతన ఫిట్‌నెస్ అనుభవాల కోసం విస్తృత శ్రేణి ఆల్టిట్యూడ్‌లో కూడా పనిచేయగలదు. గెలాక్సీ వాచ్ లైనప్‌లో అత్యధిక బ్యాటరీ జీవితాన్ని కలిగి ఉంటుంది, గరిష్టంగా 100 గంటల వరకు పవర్ సేవింగ్‌ను మరియు 48 గంటల పాటు వ్యాయామం చేసే పవర్ సేవింగ్‌ను అందిస్తుంది.

## శాకంబరీదేవిగా దర్శనమిచ్చిన విజయదుర్గాదేవి అమ్మవారు



మధురవాడ, జూలై 19, ప్రభాతవార్త

విశాఖలోని మధురవాడ ట్రైలర్స్ కొలనీలో శ్రీవిజయదుర్గాదేవి అమ్మవారి దేవస్ధానంలో శుక్రవారం శాకంబరీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి అమ్మవారు శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వివిధ రకాలైన పళ్ళు, ఆకుకూరలు కూరగాయలతో అమ్మవారికి అలంకరణ చేశారు. అమ్మవారి మూల విరాట్‌తో పాటు ఆలయంలోని దేవతామూర్తులు ఆలయ ప్రాంగణం అంత వివిధ కూరగాయాలతో కదంబ ప్రసాదాన్ని వితరణ చేశారు. లోకం సస్య శ్యామలంగా పాడిపంటలతో ఉండడానికిఎటువంటి కరువు కాటకాలు రాకుండా ఆషాడమాసంలో శాఖంబరీ ఉత్సవాలు నిర్వహిస్తారు. శుక్రవారం కావడంతో శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన విజయదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున పోటేత్తారు. ఆలయదర్మకర్త బంగారు లక్ష్మీ, ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు శ్రీకాంత్‌వ శర్మ అమ్మవారికి పంచామృతాలు నారికేల పసుపు కుంకుమ సుగంధ ద్రవ్య జాలలతో అభిషేకం జరిపించారు. తూన వస్త్రాలు వివిధ కూరగాయాలుతో పండ్లుతో పూలమాలలతో విశేషంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.

## వరదల సమయంలో అధికారుల నిర్లక్ష్యపు తీరును విడనాడాలి..!

**కూనవరం మండలంలో అంతా సమన్వయంగా కలిసికట్టుగా పనిచేయాలి -సీపీఎం ప్రజాప్రతినిధులు, నాయకులు**



కూనవరం, జూలై 19, (ప్రభాతవార్త)

కూనవరం మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యపు తీరును మార్చు కోవాలని వరదల సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని మండల సిపిఎం ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ విమర్శలు చేశారు. ముఖ్యంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన వరద సమావేశంలో తహశీల్దార్ తీరు చూస్తుంటే వరద పరిస్థితులను ఏ విధంగా, ఎదుర్కొంటారో అర్థం కావడం లేదని వారు విమర్శించారు. ప్రక్క మండలంలో విఆర్‌పురం తహశీల్దార్ ప్రజాప్రతి నిధులను, ప్రజలను కలుపుకుని పోయి సమస్యలు పరిష్కారం చేస్తూ ఉంటే ఇక్కడ ఆ పరిస్థితులు కనపడటం లేదని అన్నారు. వరద రిలీఫ్ కేంద్రాలను గుర్తించడంలోనూ, అక్కడ సదుపాయాలను సమకూర్చే దిశగా చర్యలు చేపట్టడంలోనూ భాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని అన్నారు. అలాగే పునరావాసాలు కూడా ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తిస్తున్నారని వారు విమర్శించారు. అధికారులు సమన్వయ లోపం కారణంగా వరదలు వస్తే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అధికారుల తీరు మార్చుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని వారు అన్నారు. ఎంపిటిసి జయసుధ, సర్పంచ్‌లు మడకం నాగమణి, అమ్మాజీ, వెంకమ్మ, రామారావు, సిపిఎం నాయకులు తాళ్లూరి శ్రీనివాసరావు, శ్యామలకృష్ణ, కొండా ఈశ్వర్, తలగాని నాగరాజు పాల్గొన్నారు.

## మారికవలసలో ఏపీటిడబ్ల్యుసి గర్ల్స్ హాస్టల్‌లో మలేరియా కేసులు రిపోర్ట్



మధురవాడ, జూలై 19, ప్రభాతవార్త

మారికవలసలో గల ఏపీటిడబ్ల్యుసి గర్ల్స్ హాస్టల్‌లో 2 మలేరియా కేసులు రిపోర్ట్ అయినందున సదరు హాస్టల్‌ను డా.పి.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సందర్శించి అక్కడ పిల్లలకు దోమ తెరలు వాడాలని హాస్టల్ పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూడాలని ఓవర్ హెడ్ ట్యాంక్ తరుచూ క్లోరినేషన చేయించాలని హాస్టల్ వార్డెన్‌కు సూచించారు. తదుపరి మారికవలస లోగల పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించి అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్య క్రమాలను అడల్ట్ బిసిజి వాక్సిన్ సెషన్ ప్లానింగ్ లబ్దిదారులు జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఎనిమియా మీద ఎన్‌ఎన్‌ఎంఎస్ ఆశా కార్యకర్తలు సూపర్‌వైజర్‌ను లబ్ధిదారులను గుర్తించి ప్రతీ గర్భిణులకు ఐరన్ మాత్రలు అందజేయాలని తెలిపారు. స్టాప డేయేరియా ప్రోగ్రాం మీద ప్రజలందరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వర్షాకాలం కాబట్టి కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని ప్రతీ శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలని తెలిపారు. పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు తులసిరాజ్ డిఎంఓ, ఏఎంఓ మలేరియా సిబ్బంది, నాగభూషణం ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యానికి మూగజీవి బలి



**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు**

ఆరిలోవ, జూలై 19, ప్రభాతవార్త

విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యానికి మూగజీవి విద్యుత్ ఘాతానికి బలైన ఘటన స్థానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్ చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గురువారం నుండి కురుస్తున్న కుండపోత వర్షానికి ప్రమాదకరమైన విద్యుత్ తీగలు వెలాడడంతో ఆ తీగలు తగలి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో స్థానికులు జీవీయంసీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన అధికారులు అక్కడకు చేరుకొని జెసిబితో ఆవు మృతదేహాన్ని తరలించారు. గత కొన్ని రోజులుగా ప్రమాదకరమైన విద్యుత్ తీగలు వెలదుతున్న విద్యుత్ అధికారులు ఎవరూ పట్టించుకోలేదని, ప్రధాన రహదారిలో ఇంత నిర్లక్ష్యంగా కరెంటు వైర్లను వదిలేసి చోద్యం చుస్తున్న సిబ్బందిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## 21న గురుపౌర్ణమి మహోత్సవం



జగదాంబ, జూలై 19, ప్రభాతవార్త

నగరంలోని అస్సాంగార్డెన్స్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీశివరామ కృష్ణ దేవాలయంలో గల ఉపాలయంలో వేంచేసి ఉన్న శ్రీశిరిడి సాయిబాబా వారిసన్నిధిలో 21వ తేదీ ఆదివారం గురుపౌర్ణమి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు కార్యనిర్వహణాధికారిణి జివి రమా బాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాయికృష్ణశర్మ నేతృత్వంలో ఉదయం 11గంటలకు స్వామివారికి అన్నాభిషేకం అలంకరణ హారతి అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ తిరిగి సాయంత్రం 6గంటలకు శిరిడి సాయి భజన జరుతుందని తెలిపారు. భక్తులు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని బాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.




## జోరువానలో బిఎంఎస్ ఆందోళన

జగదాంబ, జూలై 19, ప్రభాతవార్త

భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) అనుబంధ బిపిఎంఎస్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఇండియన్ నేవీ సివిలియన్ మజ్దూర్ సంఘ్ (ఐఎన్‌సిఎంఎస్) ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా శుక్రవారం తూర్పు నావికాదళ పరిధిలో వివిధ రక్షణ రంగ విభాగాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. రక్షణ రంగ కార్మికులు దీర్ఘకాలికంగా ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని జోరువానలో నావల్ డాక్‌యార్డ్ ఎంఒ(వి), ప్రధాన ద్వారాల ఎదుట నినాదాలు చేస్తూ నిరసన తెలియచేసారు. రక్షణ రంగ కార్మికులు ఉద్యోగులకు రద్దు చేసిన పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ఎనిమిదవ వేతన సంఘంను వెంటనేనియమించాలని ఆదాయపన్ను పరిమితిని 8 లక్షలకు పెంచాలని పెన్షన్ కమ్యూటేషన్ భాగాన్ని 15 ఏళ్ళకు బదులు 12 ఏళ్ళకు మార్పు చేయాలని రక్షణ మంత్రిత్వశాఖ పరిధిలో ఉన్న అన్ని ఖాళీలను భర్తీచేయాలని కారుణ్య నియామకాలకు సడలింపు కల్పించాలని డిసెంబర్ 31 జూన్ 30న పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రతి ఏటా జనవరి నెల 1న జూలై ఒకటో తేదీన నోషనల్ ఇంక్రిమెంట్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఫెడరేషన్ అఖిలభారత కార్యదరిశ పి.విద్యాసాతర్ సిఇసి మెంబర్ సత్య శ్రీనివాస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ రాజేష్, గౌరవ అధ్యక్షులు పి.దేముడు నాయుడు నాయకత్వం వహించారు. యూనియన్ నాయకులు పి.సురేష్, పి.రాజు, ఆకుల విశ్వేశ్వరరావు చింతాడ రమణ, పిజి రెడ్డి, ప్రవీణ్‌కుమార్, లక్ష్మణ్, శ్రీనివాస రావు, మల్లికార్జునరావు దత్త, జగదీష్, సభ్యులు ఎంఒవి వర్క్‌కమిటీ సభ్యులు సురేష్, మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

## కిడ్నీ కాన్సర్ రోగికి రోబోటిక్ సర్జరీతో ప్రాణాలు కాపాడిన మెడికవర్ వైద్యులు

జగదాంబ, జూలై 19, ప్రభాతవార్త




కిడ్నీ కాన్సర్ రోగికి రోబోటిక్ సర్జరీతో మెడికవర్ వైద్యులు ప్రాణాలు కాపాడారు. ఒడిస్సాలోని రాయగడకు చెందిన 70 ఏళ్ళ రోగి క్రియాటినిన్ సాథయి 3.8 ఎంజి/డిఎల్‌తో దీర్ఘకాలిక మూత్రపిండ వైఫల్యంతో వైజాగ్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ భాస్కర్‌ను సంప్రదించారు. రోగిని పరీక్షించిన వైద్యులు గడిన పరక్షలు నిర్వహించి అతనికి ఎడమ కిడ్నీ దిగువ భాగంలో 10 సెం.మీ పెద్ద కిడ్నీ కణితి ఉందని నిర్ధారించారు. అది బయాప్సీ కాన్సర్‌ను సూచించింది. డాక్టర్ భాస్కర్ క్యాన్సర్ కణితి కారణంగా పేషెంట్‌ని ఛీఫ్ రోబోటిక్ సర్జన్, సర్జికల్ ఆంకాలజిస్ట డాక్టర్ కార్తీక్ చంద్రకు అప్పగించారు. అటువంటి రోగులలో సాధారణంగా మొత్తం మూత్రపిండం తొలగించబడుతుంది. అయితే డాక్టర కార్తీక్ చంద్ర రోబోటిక్‌పార్షియల్ నెఫ్రెక్టమీ అని పిలిచే ఒక ప్రత్యేకమైన శస్త్రచికిత్సను నిర్వహించారు. చిన్న కోతతో రోబోటిక్ పరికరాలతో సంక్లిష్టమైన ఈ ప్రక్రియను చేయగలిగారు. ఇందులో చిన్న మార్జిన్‌తో కణితిని మాత్రమే తొలగించి మిగిలిన కిడ్నీని రక్షించారు. ఈ ప్రక్రియలో రక్తనష్టం చలా తక్కువగా ఉది. రక్తమార్పిడి అవసరం లేదని వైద్యులు తెలిపారు. రోగి శస్త్రచికిత్స తర్వాత రోజు కూడా నగవగాలిగాడు, తక్కువ నొప్పి, అతను త్వరగా కోలుకున్నాడు, మూత్రపిండాల వైఫల్యం స్థిరీకరించబడిందని, రోగికి డయాలసిస్ కూడా అవసరం లేదన్నారు. అనంతరం రోగి మాట్లాడుతూ తన్ను కాపాడిన మెడికవర్ హాస్పిటల్‌సకు ధన్యవాదాలు తెలిపి, అతని బంధువులు, వైద్యులు, మెడికవర్ సిబ్బంది పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం

విశాఖపట్నం,జూలై 19 ప్రభాతవార్త

మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేరు నిలిచిపోవడంతో విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మైక్రోసాఫ్ట్ సెట్ డౌన్ కావడంతో ప్రపంచ వ్యాప్తంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ఈ సమస్యతో విశాఖ విమానాశ్రయంలో గంటల తరబడి ప్రయాణికులు పడిగాపులు కాసారు. విమాన రాకపోకలు సమాచారం అందకపోవడంతో కొంతమేర ప్రయాణికులతో పాటు అధికారులు కూడా ఇబ్బంది పడ్డారు. బోర్డింగ్‌పాస్‌లు ఇవ్వడంలో ఆలస్యం అయింది. కొన్ని విమానాలకు బోర్డింగ్‌పాస్‌లు కూడా అధికారులు ఇవ్వలేదు. దీంతో పలు విమానాలు పలు సంస్థలు రద్దు చేసాయి.

## మునగపాక తెలుగుదశం గ్రామసభ..

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

మునగపాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దాడి శివ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో మునగపాక గ్రామ రోడ్లు డ్రైనేజీలు, పలు అబివృద్ధి కార్యక్రమాలు కోసం చర్చించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెంటకోట విజయ్ హాజరయ్యారు. వీరితోపాటు పెంకటకోట శ్రీరామ్‌మూర్తి, అడారి లక్ష్మణ బొశెట్టి గోవింద్, ఆడారి గోవింద్, వెలగా మురళి, కాండ్రేగుల భాగ్యరాజ్ పెంటకోట కళ్యాణ్ చక్రవర్తి సూరిశెట్టి దుర్గినాయుడు సూరిశెట్టి శ్యామ్ వేగి దేవత నాయుడు సరగడం జగన్, కపి నరసింహారావు రంగాల అనిల్ అలాగే మునగపాక గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇన్చార్జి వీసీల నియామకంలో ఉత్తరాంధ్రకు పెద్దపీట

**ఉత్తరాంధ్ర విద్యార్థి సేన హర్షం రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత**

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలకు ఇన్చార్జి వైస్ ఛాన్సలర్‌ల నియామకాలలో ఉత్తరాంధ్ర జిల్లాలకు పెద్దపీట వేయడాన్ని ఉత్తరాంధ్ర విద్యార్థి సేవ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా నియిముతులైన ఆచార్య జి శశిభూషణరావుని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఒంగోలు ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ నియిమితులైన ఆచార్య డివి ఆర్ మూర్తిని ఉత్తరాంధ్ర విద్యార్థి డివిఆర్ మూర్తి ని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఘనంగా అభినందించడం జరిగింది. ఈసందర్భం ఉత్తరాంధ్ర విద్యార్థి సేవ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం నాయకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ ఇంచార్జి వైస్ ఛాన్సలరల నియామకాలలో ఉత్తరాంధ్ర చెందిన ముగ్గురు ఆచార్యులను ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి ఎంపిక చేయడం పట్లచాలా ఆనందంగా ఉందని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా సీఎం చంద్రబాబు నాయుడుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెఇయజేస్తూ గత ప్రభుత్వం పాలనలో అతలాకుతలమైన ఉన్నత విద్యావ్యవస్థను గాడిలో పెట్టడానికి ప్రణాళిక బద్ధమైన చర్యలు ప్రారంభమయ్యాయని ఉత్తరాంధ్ర జిల్లాల విశ్వవిద్యాలయాలకు భవిష్యత్తులో కూడా ఉత్తరాంధ్ర జిల్లాల ఆచార్యులను నియమించడం వలన ఈ ప్రాంతం విద్యా రంగంలో అబివృద్ధ చెందుతుందని ఆవాభావం వ్యక్తం చేశారు. ఈప్రాంత విద్యార్థులు పరిశోధకుల అవసరాలను తెలుసుకొని విశ్వవిద్యాయాలను అభివృద్ధి దిశగా నడిపించాలని ఇన్చార్జి వీసీలను కోరారు. ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ డివిఆర్ మూర్తిని అభినందించే సమయంలో జర్నలిజం విభాగాధిపతి ఆచార్య వినయ్‌కుమార్ డా.రామచంద్రరావులు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఆచార్య రాంబాబు, డాక్టర్ కొల్లి రవి, డాక్టర్ సూర్యారావు విద్యార్థి సేన ఏయూ ఇంచార్జి కంటంరెడ్డి సూర్య నారాయణ నాయకులు రఘు విసినిగిరి నాగరాజు, సోమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భయం భయం

**-చుట్టుప్రక్కల వాళ్ళు భయభ్రాంతులు**

ఎలమంచిలి, జూలై 19, ప్రభాతవార్త

ఎలమంచిలి మునిసిపాలిటీ పరిధిలో పట్టణంలోని సన్నాసమ్య వీధి మెయిన్‌రోడ్డు పక్కనే ఒక పాత భవనం ఎప్పటి నుండో నిర్మాణస్యంగా ఉంది కూలిపోయే స్థితిలో ఉంది దీని యాజమాని పట్టించుకోకపోవడంతో చుట్టు పక్కల వాళ్ళు మున్సిపాలిటీ అధికారులను తమ సమస్యను విన్నవించుకున్నారు. కొద్దిరోజుల క్రితం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ భవన యాజమానికి సమాచారం ఇచ్చి ఆ భవన సముదయాన్ని సమాచారం ఇచ్చి ఆ భవన సముదాయాన్ని పరిశీలించి వెళ్లారు. కానీ ఇప్పటివరకు ఏ చర్యలు చేపట్టలేదు. ఈ మధ్యకాలంలోనే వర్షాలు మొదలవడం రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో ఈ భవనం ఎప్పుడు కూలిపోతుందో అంటూ భయంతో బిక్కుక్కుమని నివసిస్తున్నారు. ఈ భవనం పక్కనుంచే లోపలికి కొన్ని గృహ సముదాయాలు ఉన్నాయి వీటిలో ప్రజలు నివసిస్తున్నారు. మున్సిపాలిటి అధికారులు తక్షణం స్పందించి ఈ గృహసముదాయ యజమానికి ఈ భవనాన్ని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## ఆచార్య డివిఆర్ మూర్తికి ఘన సత్కారం

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉపకులపతిగా నియమితులైన సందర్భంగా ఆచార్య డివిఆర్ మూర్తిని పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా (పిఆర్ఎస్ఐ). విశాఖ చాప్టర్ కార్యదర్శి అదపు రెడ్డి గోవిందరావు ఘనంగా సత్కరించారు. అనంతరం విశాఖ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ పిఆర్ఎస్ఐ విశాఖ చాప్టర్ 2017సం.లో ఆచార్య డివిమూర్తి చైర్మన్ ఉన్న సమయంలో ప్రపథమంగా విశాఖలో పబ్లిక్ రిలేషన్ సొసైటీ 39వ జాతీయ పబ్లిక్ రిలేషన్స్ మూడు రోజుల సదస్సును కూడా నిర్వహించిన ఘనత మూర్తి దేనని కొనియాడారు. డాక్టర్ డివిఆర్ మూర్తి స్ఫూర్తితోనే మేమంతా ముందుకు సాగుతున్నామని ఇకముందు కూడా ఆయన సలహా సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు.

## ఎంఎస్ఎంఇ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన మంత్రి శ్రీనివాస్

ఎలమంచిలి, జూలై 19, ప్రభాతవార్త

రాంబిల్లి మండలంలోని పూడి గ్రామం పరిధిలోగల ఎస్ఈ జెడ్‌లో సూక్ష్మ మధ్యతరహా శాఖ మంత్రి శ్రీనివాస్ శుక్రవారం పర్యటించారు. ఎస్సీ జెడ్‌లో గల ఏంఎస్ఎం ఈ శిక్షణా కేంద్రాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కంపెనీ ప్రతినిధులతో పాటు శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కంపెనీల అవసరాలు తెలుసుకోవడంతో పాటు శిక్షణా కేంద్రాన్ని పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందుటకు ఎంటువంటి శిక్షణ అవసరము తెలుసుకొని విధానపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యుత్ ట్రాన్స్‌పోర్ట్ మొదలైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని హాజరైన కంపెనీల ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఎంఎస్ఎంఇ శిక్షణ కేంద్రంలో మంచి సౌకర్యాలు ఆధునిక శిక్షణ అందుబాటులో ఉన్న అవగాహన లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని శిక్షణా సంస్థ ప్రతినిధుల మంత్రికి వివరించారు. ఎనిమిదో తరగతి నుంచి ఉన్నత చదవులు వరకు ఇక్కడ శఢిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఎస్సీఎస్టీలకు అక్ష రూపాయలు కోర్స్ వరకు ఉచిత శిక్షణ అందిస్తామన్నారు. అనంతరం సేజ్‌లో గల జననీస్ కంపెనీ టాయిలెట్స్ రేర్ ఎర్త్ మంత్రి సందర్శించారు ఈకార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోసం గురూ...

**జిల్లాలో రేషన్ మాఫియా -దారి మల్లుతున్న రేషన్ బియ్యం -బ్రాండెడ్ కంపెనీలలో కల్తీ**

అనకాపల్లి, జూలై 19, ప్రభాతవార్త

ఈ రోజుల్లో అన్నీ కల్తీనే.ప్రధానంగా బియ్యం వంటనూనెలలో కల్తీతో ఏది ఒరిజినల్ ? ఇటీవల కాలంలో జిల్లాలో రేషన్ మాఫియా కార్యకలాపాలు ఊపందుకున్నాయి ఏది నకిలీనో తెలియక ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. పేదలకు చెందిన రేషన్ బియ్యం పక్కదరి పట్టడం వలన బియ్యంలో కల్తీ జరుగుతుంది. రేషన్ బియ్యం కార్డు ద్వారా తీసుకుని కొంతమంది డీలర్లు దళారులకు విక్రయిస్తున్నారు. దళారులు తమ మోపడ్ వాహనాలపై ఇళ్లకు వెళ్లి కేజీ పదిహేను రూపాయలకు బియ్యం కొనుగోలు చేస్తున్నారు. ఈ విధంగా అనకాపల్లి జిల్లా నుంచి సేకరించిన బియ్యం కొంతవరకూ గోదావరి జిల్లాకు తరలిపోగా మరికొంతమంది నర్సీపట్నం అనకాపల్లి, డివిజన్లు పరిధిలోగల మిల్లులకు చేరుతున్నాయి. రాత్రి వేళల్లో ఇటు చోడవరం అటు పాకరావుపేట వైపు దర్జాగా ఈ బియ్యం గమ్యాలకు తరలించేస్తున్నారు. ఈ బియ్యాన్ని మిల్లర్లు పాలిష్ చేసి బ్రాండెడ్ బియ్యంగా తయారు చేస్తున్నారు. మంచి బియ్యం అమ్ముకుంటున్న వారి దగ్గరికే మరలా ఈ బియ్యం బ్రాండెడ్ రూపంలో చేరుతుండడం విశేషం. తమ రేషన్ బియ్యం 15రూపాయలకు అమ్ముకుంటున్న వారు తిరిగి అదే బియ్యాన్ని కేజీ 55రూ.కు కొనగోలు చేసి మెసపోవడం కొసమెరుపు నక్కపల్లి మండలం ఉపమాక ప్రాంతంలో ఒక మహిళబ్రాండెడ్ బియ్యం కొనుగోలు చేసింది. వండిన తర్వాత తెల్లగా ముద్ద అయిన అన్నం చూసి ఉసూరుమంటూ వేరొక బ్రాండ్ ను కోనుగోలు చేసామని వాపోయింది. వైసీపీ హాయాంలో మిల్లర్లు, దళారులకు స్వర్ణయుగం అనే చెప్పాలి. ఎందుకంటే ఈ దందానున అడ్డుకునేవాడు కానీ అడిగేవాడు కానీ లేరు. దాడులు చేయాల్సిన విజిలెన్స్ అధికారులు తూతూ మంత్రంగా ఎప్పడో ఎక్కడో దాడులు చేసి ఒకటీ ఆరా కేసులు పెట్టడంతో ఈ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోతుంది. బ్రాండెడ్ కంపెనీల బియ్యంలో మోసాలు ఎక్కువగా ఎలమంచిలి, ఎస్ రాయవరం, నక్కపల్లి, పాకరావుపేట, అనకాపల్లి, చోడవరం ప్రాంతాలలో జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఈ రేషన్ దందా జరుగుతుందని ఇటు సివిల్ సప్లయ్ అధికారులకు అటు పోలీసులకు విజిలెన్స్ అధికారులకు తెలుసు రాత్రి వేళల్లో తరలిపోతున్న రేషన్ బియ్యాం పట్టబడినా పోలీసులు ఎందుకు విడిచి పెడుతున్నారు. ఏ మిల్లులో కల్తీ జరుగుతుందో విజిలెన్స్ అధికారులకూ తెలుసు. వాళ్లెందుకు దాడులు చేయడం లేదు? అంతా మాఫియా ప్రభావం, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ రేషన్ మాఫియాపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏపీ మెడ్‌టెక్ జోన్‌ను సందర్శించిన ఎంఎస్ఎంఈ మంత్రి

**వైద్య పరికరాల తయారీ, వసతుల గురించి తెలుసుకున్న మంత్రి శ్రీనివాస్ -వివిధ కంపెనీల సీఈవోలతో ఆత్మీయ భేటీ**

విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

విశాఖపట్నం ఉక్కు నగరం పరిధిలో ఉన్న ఏపీ మెడ్ టెక్ జోన్‌ను రాష్ట్ర ఎంఎస్ఎంఈ సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. అక్కడ వివిధ కంపెనీలత ఆపరేషన్స్ ప్రక్రియలను పరిశీలించారు. వైద్య పరికరాల తయారీకి సంబందించిన వివిధ కంపెనీలను సందర్శించిన ఆయన వివిధ కంపెనీల సీఈవోలతో ఆత్మీయంగా భేటీ అయ్యారు. అక్కడున్న వసతులు కంపెనీలు ఉద్యోగులు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు మెడ్‌టెక్ జోన్ ప్రతినిధులు అక్కడున్న వివిధ కంపెనీలను చూపించారు. వాటి ద్వారా ఉత్పత్తయ్యే పరికరాలు మార్కెటింగ్ ట్రెండ్ ఇతర అంశాల గురించి వివరించారు. ఆయన వెంట పలు కంపెనీల సీఈవోలు విశాఖపట్నం అనకాపల్లి జిల్లాల పరిశ్రమల శాఖా ధికారులు గణపతి, శ్రీధర్ ఉన్నారు.

## అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

పాడేరు, జూలై, 19, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 08935-293120,08935-293448 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని వరదలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సహకారం కావాలంటే పై నంబర్లను సంప్రదించాలని ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## ఎస్టీ కమిషన్ దృష్టికి వచ్చిన ఆదివాసీల సమస్యలను పరిష్కారానికి కృషి

**జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్**




పాడేరు, జూలై, 19, ప్రభాతవార్త

పాడేరు ఆదివాసీ ఉద్యోగ భవనం నందు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసి, ప్రజా సంఘాలతో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ సమావేశం గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషన్ సభ్యులు హుస్సేన్ మాట్లాడుతూ ఆదివాసీ లకు ఎవ్వరికీ అన్యాయం జరిగిన కమిషన్ దృష్టికి తీసుకురావాలని అయన కోరారు. కమిషన్ సభ్యుడు హుస్సేన్‌కు గిరిజన ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. బాబురావు నాయుడు, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు P.V.రమణ,జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, బిజెపి నాయకులు పాంగి రాజారావు, ఉమామహేశ్వరరావు, సింహాచలం,రామారావు దొర,ఈశ్వరరావు, రామారావు, గిడ్డి వరలక్ష్మి, గంగరాజు,వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు కమీషన్ సభ్యుడికి థింసా నృత్యాలు,డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.

## జాతీయ రహదారిపై నీరు నిల్వలేకుండా చర్యలు

**సమస్యల పరిష్కారం ప్రజా ప్రతినిధుల బాధ్యత**
**సంగివలస చెరువు శుభ్రం చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే గంటా**




భీమునిపట్నం జూలై, 19, ప్రభాతవార్త

జాతీయ రహదారిపై ప్రధానమైన సంగివలస జంక్షన్ వద్ద నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వర్షం నీరు నిలిచిపోవడం వల్ల వాహన చోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులతో కలిసి శుక్రవారం ఈ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సమస్యపై ఇరిగేషన్, ఎన్.హెచ్.ఎ.ఐ., జీవీఎంసీ, రెవిన్యూ అధికారులు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. గంటా వెంట టిడిపి నాయకులు కోరాడ రాజబాబు, చిక్కాల విజయ్ బాబు, గాడు అప్పలనాయుడు, ఎన్.స్వామి, గాడు వెంకటప్పడు, జనసేన నాయకులు పంచకర్ల సందీప్, బీజేపీ నాయకుడు కె.రామునాయుడు ఉన్నారు.

## అరకులో అగ్రికల్చర్ గొడౌన్ నిర్మించాలి : ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్



అరకులోయ, జూలై, 19, ప్రభాతవాం

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండల కేంద్రంలో రైతుల సౌకర్యార్థం 100 క్వింటాల ఎరువులు విత్తనాలు నిల్వచేసే అగ్రికల్చర్ గోడౌన్ ను ఏర్పాటు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు గత్తుం బుజ్జి బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గిరిజన రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కె రామారావు, కె బుజ్జి బాబు , జి. సత్యరావు, టి. కృష్ణ రైతులు పాల్గొన్నారు.

## తమ పంటను డైరెక్టుగా అమ్ముకునే విధానంతో రైతులకు మేలు : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, జూలై, 19, ప్రభాతవార్త



పండించే రైతులు తమ పంటను డైరెక్టుగా అమ్ముకునే విధానం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రైతు ఉత్పత్తిదారుల సంఘాలు డిస్ట్రిక్ట్ లెవెల్ మోనటరింగ్ కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో గల వివిధ రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులతో, రైతులు పండించే పంటలు, వాటి మార్కెటింగ్ అవకాశాలతో పాటు రైతు పండించిన పంటను స్టోరేజ్ చేసే అవకాశాలు గురించి చర్చించారు. ఈ సమావేశంలో నాబార్డ్, హార్టికల్చర్, అగ్రికల్చర్, డిఆర్ డిఎ, ఫిషరీస్ శాఖల అధికారులు, ఎల్.డి.ఎమ్., వివిధ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో మిషన్స్ శక్తి సంకల్ప కార్యక్రమం



భీమునిపట్నం జూలై, 19, ప్రభాతవార్త

భీమిని పట్నం జి.వి.ఎమ్ .సి ఫస్ట్ డివిజన్ పరిధి పాత 5, 6, 7 వార్డుల అంగన్వాడీ కేంద్రాల్లో మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు పాల్గొన్నారు ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిలక నర్సింగరావు, సరగడ నర్సింగ్ రావు, యూత్ ప్రధాన కార్యదర్శి దండి వెంకటేష్, ఎస్ ఎస్ ఎల్ అధ్యక్షులు మద్దిల సుబ్బారావు, సీనియర్ నాయకులు కోటేశ్వరరావు, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ వెలగపూడి ప్రమీల మహిళా రక్షణ కార్యదర్శులు ఏ ఎన్ ఎం లు అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్స్ పెద్ద ఎత్తున మహిళలు బాలింతలు పాల్గొన్నారు

## టి.నగరపాలెం గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహణ

భీమునిపట్నం జూలై, 19, ప్రభాతవార్త



స్థానిక మండలంలో టి.నగర పాలెము పంచాయితీ సర్పంచ్ పోట్నూరు చాద గౌతమి, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నచి వాలయం ఆధ్వర్యంలో వైజాగ్ మెడికవర్ హాస్పిటల్ నుంచి గుండె, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు వచ్చారు.టి.నగరపాలెం గ్రామం లో మెడికల్ క్యాంపు పెట్టి గ్రామ ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితిని చెక్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సచివాలయం వైద్య సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పంచాయితీ వార్డు మెంబర్ పూసర్లరామారావు యాదవ్..బాయన మంగరాజు,రాజగిరి రామచంద్ర రావు ,పోలిపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు సుమారు వంద మంది గ్రామ ప్రజలు హాజరై వివిధ రకాల సమస్యలు పై వైద్య పరీక్షలు చేయించుకుని మందులు ఉచితముగా పంపిణీ చేశారు..

## వరదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు...

ఎటపాక, జూలై, 19, ప్రభాతవార్త



మండలంలోని గౌరిదేవి పేట, నందిగామ, ముర్రు మూర్రు గ్రామాలలో గోదావరి వరదల పై వీఆర్ కమిటీలతో ముంపుకు గురవుతున్న కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలా లేదా వండి పెట్టాలనా అనే విషయంపై ప్రజల అభిప్రాయాలు సేకరించి దానిని ఒక తీర్మానం చేసి మండల రెవెన్యూ అధికారికి సమర్పించారని తెలిపారు. వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు మాట్లాడుతూ... వరదలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సావిత్రి , సర్పంచ్ పాయం నాగమణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాలు

అనకాపల్లి, జూలై, 19, ప్రభాతవార్త



దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవునిగుమ్మం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్ర ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు, పులఖండం గిరిబాబు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో వేద పండితులు చక్రాబ్జమండలార్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఆలయ కార్య నిర్వహణ అధికారి రాజు సులోచన, ఆలయ పర్యవేక్షకులు సకల గోవిందరావు, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్ బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన వందేళ్లనాటి భారీ చింత వృక్షం

వి.ఆర్.పురం, జూలై, 19, ప్రభాతవార్త



మండల కేంద్రం వి.ఆర్.పురంలోని ప్రముఖ గ్రామీణ వైద్యులు లోకేశ్వరావు ఇంటి ఎదుట, ఒడ్డిగూడెం వెళ్ళే ప్రధాన రహదారి పై శుక్రవారం వందేళ్ళ నాటి భారీ చింత వృక్షం నేల కూలింది. నిత్యం జనంతో రద్దీగా ఉండే రహదారి పై భారీ వృక్షం కూలిన సమయంలో,కుంభవృష్టి గా వర్షం కురుస్తుంది. దీంతో ఆ ప్రాంతంలో పెనుప్రమాదం తప్పినట్లైంది. అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది కూలిన చెట్టును యుద్ధప్రాతిపదికన తొలగించి, రాకపోకలను పునరుద్ధరించారు. స్థానిక తహసీల్దార్ మౌలానా ఫాజిల్ పనులను పర్యవేక్షించారు.

## ఎంపీపీపై కూటమి నాయకుల బెదిరింపు ధోరణి సరికాదు

**చిత్తశుద్ధి ఉంటే సుపరిపాలన అందించండి : మాజీ పిఏసిఎస్ చైర్మన్ అరుణ్ కుమార్**

గూడెం కొత్తవీధి, జూలై, 19, ప్రభాతవార్త



అధికార దాహంతో కక్ష సాధింపు చర్యలో భాగంగా జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారిని మండల కూటమి నాయకులు బెదిరింపు చర్యలకు పాల్పడటం సరికాదని ప్రజా సొమ్ము దేశంలో పదవులలో ఉన్నవారికి గౌరవించాల్సిన అవసరం ఉందని మాజీ పిఏసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సుపరిపాలన అందించాలని ఖరీఫ్ సీజన్లో రైతులకు అందించాల్సిన వాటిపై శ్రద్ధ పెట్టాలన్నారు. వైకాపా నాయకులు బాబి పాల్గొన్నారు.

## వాగులో నిరసన వంతెన కోసం తపన

**వర్షాకాలంలో అనారోగ్యం వస్తే ప్రాణం పోవాల్సిందేనా?..మాగోడు ప్రభుత్వాలకు అంతుపట్టదా?**



గూడెం కొత్తవీధి, జూలై, 19, ప్రభాతవార్త

ఏళ్లతరబడి ఇబ్బంది పడుతున్నా, ప్రాణాలు పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదిన వెంటనే గాలికొండ పంచాయితీ పరిధిలో రహదారి వంతెనల నిర్మాణ సమస్యలు పరిష్కరించాలని సుమారు 7 గ్రామాల ప్రజలు వాగు మధ్యలో నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. ప్రాణాలు పోతున్న సమయంలోనూ వాగులు వంకలు దాటుకొని ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో హడావిడిగా బ్రిడ్జి నిర్మిస్తామని కొలతలు చేపట్టిన అధికారులు నేటి వరకు కనీస నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై వారు అసహనం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసి మమ్మల్ని నమ్మించి మోసం చేయడం భావ్యం కాదంటూ కన్నీరు మున్నీరవుతున్నారు. కనీసం కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందేమోనని దయచేసి సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు ఏడు గ్రామాల ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి రహదారి నిర్మాణం చేపట్టి తమకు కష్టాల నుంచి విముక్తి కలిగించాలని ప్రాధేయపడుతూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జోరు వానలో ఐటిడిఎ పిఒ చైతన్య సుడిగాలి పర్యటన

**యుద్ధ ప్రాతి పదికన కొండ చర్యల తొలగింపు - చప్ట పటిష్ట చర్యలకు పిఒ చైతన్య ఆదేశాలు**

వి.ఆర్.పురం, జూలై, 19, ప్రభాతవార్త




బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా,మన్యంలో గత మూడు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వి.ఆర్.పురం మండలంలో జనజీవనం స్థంభించింది. శుక్రవారం చింతూరు ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య జోరు వానలో, స్థానిక తహసీల్దార్ మౌలానా ఫాజిల్ తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. పరిస్థితిని దగ్గరుండి సమీక్షించారు. వి.ఆర్.పురం, చింతూరు రెండు మండలాల నడుమ గల ఆర్.అండ్.బి రహదారి మార్గంలోని అన్నవరం చప్ట వద్ద వరద ప్రమాద స్థాయిని మించి ప్రవహించింది. గురువారం ఆసాంతం మార్గంలోని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం వరద దగ్గుముఖం పెట్టటంతో, జెసిబిల సహాయంతో, చప్టపై మేటవేసిన పెద్దపెద్ద చెట్లు, చెత్త, చెదరం, బురదను తొలగించి, చప్ట పై రాకపోకలను పునరుద్ధరించారు.

**అన్నవరం చప్ట పటిష్ట చర్యలకు పిఒ ఆదేశాలు......**

భారీగా వచ్చి పడిన వరద కారణంగా,గత రెండేళ్ల క్రితం నిర్మించిన అన్నవరం చప్ట శ్లాబు అడుగు భాగం కోతకు గురైనట్లు అధికారులు గుర్తించారు. చప్ట స్లాబు కూలిపోకుండా తక్షణమే,చప్ట పటిష్ట చర్యలు చేపట్టాలని, సంభందిత అదికారులను పిఒ చైతన్య ఆదేశాలిచ్చారు.

**కొండచరియ యుద్ధ ప్రాతిపదికన తొలగింపు..........**

ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన పాపికొండలకు వెళ్ళే ప్రధాన రహదారి పై పోచవారం గ్రామం వద్ద భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఆ మార్గంలో గురువారం పూర్తిగా రాకపోకలు స్థంభించాయి. గురు,శుక్రవారం రెండు రోజులపాటు రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖల అధికారులు యంత్రాల సహాయంతో, యుద్ధ ప్రాతిపదికన కొండ చర్యలను తొలగించి,రాకపోకలను పునరుద్ధరించారు. ఐటిడిఎ పిఒ చైతన్య కొండచర్య తొలగింపు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. కార్యక్రమంలో జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, ఆర్ఐ మడకం రామకృష్ణ వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## "జాజులబంద" అంగన్వాడీ పిల్లలకు సరుకులు పంపిణీ



**గ్రామాన్ని సందర్శించి విచారణ చేసిన ఐసీడీఎస్ పి ఓ బృందం.**

కొయ్యూరు, జూలై, 19, ప్రభాతవార్త

జాజులబంద అంగన్వాడీ పిల్లలకు పూర్తి స్థాయిలో సరుకులు అందాయి. ఈ మేరకు కొయ్యూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి, సూపరవైజర్ సునీతా పలువురు సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం జుజులబంద గ్రామాన్ని సందర్శించి అంగన్వాడీ సెంటర్లో ఉన్న 17 మంది పిల్లలు, గర్భిణీలకు పి ఓ, సూపరవైజర్ సమక్షంలో పౌష్టికాహార సరుకులు అందజేసినట్టు తెలిపారు. మండలంలో అతి మారుమూల కొండపై ఉన్న జాజులబందలో అంగన్వాడీ పిల్లలకు సరుకులు అందటం లేదని ఆ గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. దింతో సుమారు 8కిలోమీటర్లు దూరం ఎడతెరుపులేని వర్షం లో( కాలిబాటన కూడా నడిచి వెళ్లలేని) మూలపేట పంచాయతీ, కొండసంత అంగన్వాడీ పరిధిలో జాజులబంద అవాస గ్రామానికి వెళ్లి స్థానిక అంగన్వాడీ సెంటర్ లో పి ఓ విజయకుమారి, సూపర్వైజర్ సునీతా బృందం ప్రతి నెల సరుకులు అందుతున్నది లేనిది గ్రామస్తులు, లబ్ధిదారులను అడిగితెలుసుకున్నారు. జూరు, బురద బోరున కురిసే వర్షం సైతం లెక్క చేయక గ్రామాన్ని సందర్శన కు రావటం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పి ఓ పర్యటన లో సూపరవైజర్ సునీతా, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, కార్యకర్త విజయ, మహిళా పోలీస్ నాగమణి తదితరులు జాజులబంద సందర్శించిన వారిలో ఉన్నారు.

## భర్తతో గొడవ .. భార్య అదృశ్యం

విశాఖ క్రైమ్, జూలై, 19,, ప్రభాతవార్త

భర్తతో గొడవపడి భార్య అదృశ్యమైన ఘటన పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగింది ..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లాకు చెందిన రుషికొండ .ఐటి సెజ్, పీవీఆర్ కంపెనీలో ఉప్పు శ్రీను కార్మికుడిగా పనిచేస్తూ అక్కడే భార్య అనితతో కలిసి ఉంటున్నాడు .. ఈ నెల 17వతేదీన డబ్బుల విషయమై భార్యతో గొడవపడ్డాడు. ఈ మేరకు గురువారం ఉదయం చూసే సరికి భార్య కనపడకపోవడంతో అన్ని చోట్ల వెతికిన ఫలితం లేకపోయింది .. దీంతో శుక్రవారం భార్య కనపడడం లేదని పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గెస్ట్ టీచర్స్‌ని విధుల్లోకి తీసుకొని కాంట్రాక్ట్ టీచర్స్‌గా నియమించాలి


**సమగ్ర శిక్ష స్టేట్ సెక్రటరీ కి కేజీబీవీ గెస్ట్ టీచర్స్ వినతి**

ఎటపాక, జూలై, 19, ప్రభాతవార్త



గత 6 సంవత్సరాలుగా గెస్ట్ టీచర్స్‌గా పనిచేసిన తమను విధుల్లోకి తీసుకొని కాంట్రాక్ట్ టీచర్స్ గా నియమించాలని కోరుతూ సమగ్ర శిక్ష స్టేట్ సెక్రటరీ మధు సూధన్ కు ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు ద్వారా కేజీబీవీ గెస్ట్ టీచర్స్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కసుర్భా గాంధీ బాలికా విద్యాలయాల నందు 2016నుండీ గెస్ట్ టీచర్స్ గాపనిచేస్తున్న తమ ను రెండు దఫాలుగా రంపచోడవరంలో, కాకినాడలో కౌన్సిలింగ్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి డెమో క్లాస్ డిఇఓ సమక్షంలో తీసుకొని మా ప్రతిభను గుర్తించిన అదికారులు గెస్ట్ టీచర్స్ గా నియామకాలు జరిపారన్నారు. భవిషత్ లో కూడా మిములను కొనసాగిస్తామని హామీ ఇచ్చి, పై అధికారుల సమక్షంలో అప్పాయింట్ మెంట్ ఆర్డర్ ఇచ్చినారు అని అప్పటినుండి మేము రెగ్యులర్ సి ఆర్ టి టీచర్స్ తో సమానంగా నైట్ డ్యూటీ లు, సండే డ్యూటీలు, పండగ డ్యూటీలు, స్టడీ అవర్స్ డ్యూటీలు చేస్తూ మా సబ్జక్ట్ లలో 100శాతం ఫలితాలు తీసుకొచ్చాము అన్నారు. మాకు అవకాశం కల్పించకుండా అనుభవం లేనివారిని తీసుకొని ఎక్స్పీరియన్స్ వున్న మాకు అన్యాయంచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న తమను విధుల్లోకి తీసుకొని సిఆర్టిలు గా నియమించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు . దీనికి స్పందించిన అదికారులు ముంపు మండలాల కేవీబీవీ లొ పనిసేసే మీ డేటా తెప్పుంచి త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వినతీ పత్రం ఇచ్చిన వారిలో ఎటపాక సిపిఎం మండల కార్యదర్శి ఐ వి, ఎటపాక, కూనవరం, వీఆర్ పురం, వై రామవరం, గంగవరం కేజీబీవీ గెస్ట్ టీచర్స్ కుమారి, వనజ, చంద్రమ్మ, పద్మశ్రీ, శాంతి లత, రామలక్ష్మి, పద్మ, సీతమ్మ ,తదితరులు ఉన్నారు.

## "జాజులబంద "లబ్ధిదారులకు పింఛన్లు సమస్య 'పరిష్కారం'!




కొయ్యూరు, జూలై, 19, ప్రభాతవార్త

పింఛన్లు అందక ఇబ్బంది పడుతున్న నలుగురు జాజులబంద గిరిజన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణి సమస్య పరిష్కారం అయ్యింది. తమకు ఏప్రిల్, మే నెలలకు అందాల్సిన వృద్యాప్య పింఛన్లు పంపిణి చేయలేదంటూ ఆ గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన కలెక్టర్ సంభంధిత అధికార్లు ఆదేశిస్తూ తక్షణమే ఆ సమస్యపై చర్యలు చేపట్టాలంటూ ఎంపీడీఓ సీతయ్య కు ఆదేశించారు. దింతో గురువారం ఇద్దరు కార్యదర్శులను పరిశీలించాలని ఆదేశించటంతో గ్రామానికి వెళ్లి దర్యాప్తు చేయగా పింఛన్లు అందని వారిలో ముగ్గురికి బ్యాంక్‌లో జమ కాగా వారి అకౌంట్ నుండి పొందినట్టు ఆయా ముగ్గురు లబ్ధిదారులైన మర్రి రామారావు, వంతల కొనే, లకు బ్యాంక్ లో జామ కాగా, పాంగి సుబ్బారావు తన అకౌంట్ మనుగడ లో లేని కారణం గా వెల్ఫిర్ అసిస్టెంట్ లాగిన్ లో ఉన్న పింఛన్ నగదు ను గ్రామం వెళ్లే పరిస్థితి లేక అతని మనవడు అకౌంట్ లో జమచేసి అందించనట్టు విచారణ లో తేలినట్టు లబ్ధిదారులు తెలిపారని విచారణ అధికార్లు తెలియజేసారు. జాజుల బంద లో పింఛన్లు పంపిణి సమస్య పూర్తిగా పరిష్కారం అయినట్టు ఎంపీడీఓ లాలం సీతయ్య తెలియజేసారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా బ్యాంకుల జాతీయకరణ దినోత్సవం

అరకులోయ, జూలై, 19, ప్రభాతవార్త




అరకలోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం బ్యాంకుల జాతీయకరణ దినోత్సవం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ 1969 వ సంవత్సరం జులై 19 న బ్యాంకుల జాతీయకరణ జరిగిందన్నారు. దీని కారణంగానే బ్యాంకుల సేవలు పట్టణ ప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే గ్రామీణ ప్రాంత ప్రజలు బ్యాంకుల సేవలు ద్వారా అనేక ఆర్థిక ప్రయోజనాలను పొందగలిగారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ నగదును సురక్షతంగా పొందు పరుచుకునేందుకు బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని అన్నారు. బ్యాంకు ఖాతా వివరాలను అపరిచితులకు తెలియకుండా జాగ్రత్త పడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు కే బాలరాజు, ఎస్ అన్నపూర్ణ, జి సంధ్య , ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో బినామీ నిరోధిక చట్టం ఏర్పాటు చేయాలి

**జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్‌కు వినతి**



పాడేరు, జూలై, 19, ప్రభాతవార్త

ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని,ఏజెన్సీలో వలసలు నివారించాలని, 1/70 చట్టం అమలు పెపర్లకే పరిమిత అయిందని,ఈ చట్టం పటిష్ఠంగా అమలు అయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని,ఏజెన్సీలోబినామీ నిరోధిక చట్టం ఏర్పాటు చేయాలని,గిరిజన మహిళను వివాహం చేసుకున్న గిరిజ నేతరులకు పుట్టిన పిల్లలకు ఎస్టీ సర్టిఫికెట్ అధికార్లు ఇవ్వకుండా కమీషన్ ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ కు వినతి పత్రం అందజేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు,జిల్లా అధ్యక్షులు కోడా సింహాద్రి,జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి చందర్ రావు,కోశాధికారి రండి చిన్నయ్య,సబ్ కోశాధికారి కోడా విశ్వనాథం పేర్కొన్నారు.సమస్యలపై కమీషన్ సభ్యులు హుస్సేన్ సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు తెలిపారు.

## ఐదో తరగతి విద్యార్థుల ఆహ్వాన వేడుక

కొయ్యూరు జూలై, 19, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కొయ్యూరు గురుకుల పాఠశాల యందు 2024 25 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల ఎన్నికలు నిర్వహించడం జరిగింది అని ప్రిన్సిపాల్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల యొక్క ఆసక్తిని బట్టి వివిధ విభాగాలకు విద్యార్థుల నుండి శాస్త్రీయ పద్ధతిలో వారి నుండి నామినేషన్ తీసుకోవడం జరిగింది ఈ నెల 18 నా పాఠశాల ప్రధానాచార్యులు ఉప ప్రధానాచార్యులు మరియు ఉపాధ్యాయులు సమక్షంలో విభాగాల వారీగా పోలింగ్ బూతులను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ఎన్నికల్లో పాఠశాల విద్యార్థులు అందరూ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకుని తమకు నచ్చిన నాయకుల్ని ఎన్నుకున్నారన్నారు ఎన్నికల అనంతరం ఎన్నిక కాబడిన విద్యార్థుల నాయకులతో తమ విధులను తెలియజేస్తూ వారితో పదవీ ప్రమాణ స్వీకారములు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఏటి డబ్ల్యు ఓ క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ మోహన్, వైస్ ప్రిన్సిపాల్ కె శివాజీ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఐదో తరగతి విద్యార్థుల ఆహ్వాన వేడుక**

2024 25 విద్యా సంవత్సరం సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి కి ప్రవేశ పరీక్ష ద్వారా ఈ పాఠశాల అర్హత సాధించి పాఠశాలలో జాయిన్ అయిన ఐదవ తరగతి విద్యార్థులకు తమ తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల యందు ఆహ్వాన వేడుక నిర్వహించినారు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులతో సమానంగా భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశమునకు పాఠశాల ప్రధానోచార్యులు మోహన్ ఉప ప్రధాన చార్యులు శివాజీ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వస్థలం కబ్జా కాకుండా కాపాడండి

**జైభీమ్ రావ్ భారత్ పార్టీ నర్సీపట్నం నేత నేతల నాగేశ్వరరావు**



నర్సీపట్నం జూలై, 19, ప్రభాతవార్త

నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి అనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంను అక్రమంగా కబ్జా చేసి ప్రభుత్వ స్థలంలో కొంత మంది షాపులు నిర్మించుకుంటున్నారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ నర్సీపట్నం నేత నేతల నాగేశ్వరరావు ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వారికి కొంత మంది ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు మద్దతుతో సదరు ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కట్టడాలు జరిగాయన్నారు. లక్షలు విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జా చేసి షాపులు కట్టుకున్న వారికి మద్దతుగా నిలిచిన ఏరియా ఆసుపత్రి ఏరియా ఆసుపత్రి యాజమాన్యంపైన జిల్లా హెల్త్ డిపార్టుమెంట్ అధికారుల పైన సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా కాపాడాలని కోరారు. ఏరియా ఆసుపత్రి దగ్గర ప్రభుత్వ స్థలం అక్రమంగా కబ్జా జరిగిన హెల్త్ డిపార్టుమెంట్ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి ఎవరి పర్యవేక్షణలో ఉందో విచారించాలన్నారు. అధికారులు పట్టించుకోకపోవడం వాటి వెనుక అధికారులు రాజకీయ నాయకుల అండ ఉందని షాపు యాజమానులు అధికారులు వెన్నిదున్నగా నిలబడ్డారని తేటతెల్లమౌతుందన్నారు. ప్రభుత్వ స్థలం కబ్జా జరిగిన అధికారులు చూసి చూడనట్లు ఉండటం దారుణమన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు, మున్సిపాల్ అధికారులు, హెల్త్ డిపార్టుమెంట్ అధికారులు స్పందించి ఈ షాపులను తొలగించి ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడాలని, లేనిపక్షంలో న్యాయపోరాటం చేస్తామని ఆయన చెప్పారు.

## మున్సిపల్ కార్మికులకు పని భారం తగ్గించాలి

నర్సీపట్నం జూలై, 19, ప్రభాతవార్త



మున్సిపల్ కార్మికలకు పని భారం తగ్గించాలని, పెరిగిన జనాభా తగ్గట్టుగా పారిశుధ్య కార్మికులను నియమించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటి జనాభా పెరిగిందని, పెరిగిన జనాభా తగ్గట్టుగా పారిశుధ్య కార్మకులు లేరన్నారు. దీంతో తీవ్రమైన పని భారం పెరిగిందన్నారు. పని చేయకపోతే బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. గతంలో ట్రాక్టర్కు నలుగురు వర్కర్స్ ని ఇస్తే ఇప్పుడు ఇద్దరినే ఇస్తున్నారన్నారు. మరో పక్కన శానిటేషన్స్ వర్కర్స్, డ్రైవర్ డ్యూటీలు వేస్తున్నారని మండిపడ్డారు. అలాగే సరిపడ్డా పనిముట్లు లేవని, పుష్ కాట్లు, ట్రాక్టర్లు మరమ్మత్తులకు గురయ్యాయని చెప్పారు. కార్మికులకు క్యాజువల్ లీవులు సక్రమంగా ఇవ్వడం లేదని, వర్షాకాలంలో ప్రారంభం అయినా నేటికి రైన్ కొట్లు, సబ్బులు, నూనెలు, గ్లాజులు, బూట్లు ఇవ్వలేదని చెప్పారు. కావున ఈ సమస్యలు పరిష్కారం కొరకు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రా శ్రీను, రమణ, లోవరాజు, బాబూరావు తదితర్లు పాల్గొన్నారు.

## కుండ పోత వర్షం.... బిక్కు బిక్కు మంటున్న కొండప్రాంత వాసులు



గాజువాక, జూలై, 19,ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షనికి పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 62వ వార్డులో కొండవాలు ప్రాంతాలలో కొండచరియలు విరిగి పడుతున్నాయి. గుడివాడ అప్పన్న కాలనీలో కొండ చరియాలు విరిగి పడడంతో స్థానికలు భయాందోళనకు గురివుతున్నారు. ఎన్టీఆర్ నగర్ నుంచి అచ్చినాయుడు లోవ వెళ్లే మార్గంలో వర్షం నీరు తో పాటు బురద నీరు ఎన్ బ్లాక్ లోకి రావడం తో బిల్డింగ్ లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న వార్డు తెలుగుదేశం అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు, ఎడ్మిన్ నాగరాజు, ప్లానింగ్ కమలాకర్, సునీల్, నాగిరెడ్ల నర్సింగ్రావు, చండి తో కలిసి సంఘటన స్థలనికి వెళ్లారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం అని స్థానికులకు భరోసా ఇచ్చారు.


## వర్షాలపై...ఏది అప్రమత్తత! : కానరాని అధికారిక చర్యలు?

గొలుగొండ జూలై, 19, ప్రభాతవార్త

తుఫాను ప్రభావంతో మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అధికారికంగా మండల అధికారులు ఒక ప్రకటన విడుదల చేయలేదు. వర్షాలకు ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని విషయంపై, గెడ్డల, వాగులు పరిసరాల్లో నివసించే గ్రామాల్లో ముందస్తు సురక్షిత సమాచారం ఎక్కడా వినిపించలేదు. రెవెన్యూ అధికారులు ముందుగా గ్రామాల్లో సమాచారం చేరవేసి అప్రమత్తం చేసేవారు. గ్రామాల్లో అధికారులు పర్యటించి స్థానిక సమస్య లపై ఆరా తీసి ఇబ్బందులను గుర్తించేవారు. అయితే ఇవేమీ జరగకపోగా ప్రజలకు ఎటువంటి సూచనలు కానీ హెచ్చరికలు గాని చేరవేయకపోవడంపై పంచాయతీల్లో ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. గత మూడు రోజులుగా తేలిక పాటుగా ప్రారంభమైన వర్షాలు గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం మధ్యాహ్నం వరకు, మరల సాయంత్రం నుండి రాత్రంతా కురుస్తూనే ఉన్నాయి. ప్రజలు వర్షాలు దృశ్య అప్రమత్తంగా ఉండాలని ఈ సమాచారం ద్వారా తెలియజేస్తున్నాం.


## వరద ప్రభావిత ముంపు గ్రామాన్ని సందర్శించిన జమాల్ ఖాన్

వి.ఆర్.పురం, జూలై, 19, ప్రభాతవార్త



పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామమైన మండలంలోని శ్రీరామగిరి గ్రామం,గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తడిసి ముద్దైంది. సమీప అడవుల నుండి పెద్ద ఎత్తున వరద వచ్చి పడటంతో,వరద నీరు గ్రామంలోని ఇళ్ళలోకి చేరింది. దీంతో గడిసిన రెండు రోజులుగా శ్రీరామగిరి వాసులు నరకయాతన పడుతున్నారు. విషయం తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు జామాల్ ఖాన్ శుక్రవారం శ్రీరామగిరి గ్రామాన్ని సందర్శించారు. గోదావరి వరదల విషయంలో భయపడవద్దని, ఖాన్ వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో జెడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, ముస్లీం మైనార్టీ నాయకులు సయ్యద్ సర్ఫరాజ్, మాజీ జడ్. పి.టి.సి ముత్యాల రామారావు, సూఫీ, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రియాజ్, నటరాజ్ పాల్గొన్నారు.

## గృహాలు మరుగుదొడ్ల నిర్మాణం పై దృష్టి సారించండి : గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు





గూడెం కొత్తవీధి, జూలై, 19, ప్రభాతవార్త

మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గృహాలు మరుగుదొడ్ల లబ్ధిదారులకు నిధులు మంజూరు కానున్నాయని మండల గృహ నిర్మాణ శాఖ అధికారి సెగ్గే సూరిబాబు తెలిపారు. శుక్రవారం ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో ఆయన సమీక్షించారు. గృహ లబ్ధిదారులందరూ ఎంజిఎన్ఆర్ఇజిఎస్,ఐహెచ్.హెచ్ఎల్ఎస్ నిధులను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయా ఉపాధి హామీ మండలాధికారి అప్పలరాజు, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్లు కే గిరీష్, పి చిట్టి పడాల్, కంప్యూటర్ ఆపరేటర్ అర్జున్,సచివాలయం, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కపల్లి మండలంలో 44.4 మిల్లీమీటర్ల వర్షం పాతం నమోదు

నక్కపల్లి, జూలై, 19, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రెండు రోజుల నుంచి మండలంలోని కురుస్తున్న వర్షాలకు అధికారులు అప్రమత్తమయ్యారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చిరుజల్లులు వర్షం కురుస్తూనే ఉంది గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. మండలంలోని 44.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీర ప్రాంతాల్లో తాసిల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నారు.

## ఎంఎస్ఎంఈ శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన మంత్రి



5లో

## విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం

- పలు విమానాలు రద్దు - ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు



5లో

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- వర్షాల నేపథ్యంలో హోంమంత్రి అనిత ఆదేశం





విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. శుక్రవారం స్థానిక విలేఖరులతో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏలూరు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లతో ఆమె మాట్లాడారు. ఆయా జిల్లాలో వర్షాలపై తీసుకుంటున్న చర్యలపై ఆరా తీసి, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసామని వివరించారు. ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు.

# నేడే గిరి ప్రదక్షిణ

- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ అధికారులు
- భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగరాదు : కలెక్టర్



9లో



# ఎడతెరిపిలేని వర్షం

- నగరంలో స్తంభించిన జనజీవనం
- పాఠశాలలకు రెండు రోజులపాటు సెలవు

విశాఖపట్నం,జూలై 19, ప్రభాతవార్త

అల్పపీడనం ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా విస్తారంగా గత రెండు రోజులుగా వర్షలు కురుస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో జనజీవనం స్తంభించిపోయింది. వ్యాపారస్తులకు వ్యాపారం లేకుండాపోయింది. నగరంలోని వన్‌టౌన్, పూర్ణామార్కెట్, రైల్వేస్టేషన్ రోడ్డు, రామకృష్ణ థియేటర్ రోడ్డు, వెలంపేట, పూర్ణామార్కెట్, తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. జ్ఞానాపురం పాతవంతెన వద్ద వరద నీరు నిలిచిపోయింది. విశాఖ ఆర్ అండ్ బి కార్యాలయం నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తోంది. కార్యాలయాలు, పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాళ్ల లోతు నీటిలో వాహనాలు నడుపుతూ అవస్థలు పడ్డారు. ఏకధాటిగా వర్షాలు, కురుస్తున్న నేపథ్యంలో విశాఖ,





అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు. జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు.

**నేడు భారీ వర్షాలు**

నేడు కూడా ఉత్తరాంధ్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురవనున్నాయి. అవకాశం బట్టి మాత్రమే ప్రజలు బయటకు రావాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఏపి మెడ్‌టెక్ జోన్ సందర్శన

- వైద్యపరికరాల తయారీ , వసతులపై ఆరా తీసిన మంత్రి శ్రీనివాస్



5లో

## ఆచార్య డివిఆర్ మూర్తికి ఘన సత్కారం



5లో

## ఇన్‌చార్జి విసిను కలిసిన ఉత్తరాంధ్ర విద్యార్థి సేన



5లో

## భయం.. భయం

- ఎలమంచిలి పట్టణం సన్యాసమ్మ వీధిలో పాడుబడ్డ పాత భవనం
- ఎప్పుడు కూలుతుందోమోనన్న భయంలో స్థానికులు



5లో

## మునగపాక టిడిపి గ్రామసభ

- పార్టీ గ్రామ అధ్యక్షుడు దాడి శివ ఆధ్వర్యంలో...



5లో

# ఏయులో ఇనుప కంచె తొలగింపు

- గత పాలకుల హయాంలో విసి ఛాంబర్, పరిపాలనా భవనంలోకి రాకుండా ఏర్పాటు







9లో



విశాఖ సిపి శంఖబ్రత బాగ్చీను నూతన డిజిపి గోపీనాథ్ జెట్టి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. అనంతరం పలు విషయాలపై మాట్లాడారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## గిరిజనులకు అన్యాయం జగరనివ్వం

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జతోతు హుస్సేన్





8లో

## గిరి ప్రదక్షిణను సక్సెస్ చేయండి : కలెక్టర్



నేడు జరగనున్న గిరిప్రదక్షిణను విజయవంతం చేయాలని కలెక్టర్ హరేందిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
విశాఖపట్నం, ప్రభాతవార్త

## గిరి ప్రదక్షిణకు 2600 మంది ..
## పోలీసులతో బందోబస్తు : సిపి శంఖబ్రత



9లో

## భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి : తాసిల్దార్ అప్పలరాజు



ఎలమంచిలి,జూలై, 19, ప్రభాతవార్త

బంగాళా ఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో మరో 3రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎలమంచిలి తాసిల్దార్ అప్పలరాజు తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారంఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రెవెన్యూ అధికారులతో తాసిల్దార్ మాట్లాడుతూ, లోతట్టు గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చెయ్యాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇవ్వడానికి జిల్లాకలెక్టర్ ఆదేశంతో తహశీల్దార్ కార్యాలయం లోనే కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసామన్నారు. 9490734011,8247845510 నంబర్లకు సమాచారం తెలపాలన్నారు. అల్పపీడనం ఉధృతం గాలులు వీచే అవకాశం ఉండటం వీలైనంత విద్యుత్ అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉందని, గ్రామీణ ప్రజలు తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా ఏదైనా సమస్య ఉంటే పైన తెలిపిన నెంబర్లకు సమాచారం తెలపాలన్నారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులను సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేసామని తెలిపారు.

## వెల్లంకి ఎస్‌బిఐ కార్యాలయంలో అగ్ని ప్రమాదం



ఆనందపురం, జూలై, 19, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని వెల్లంకి ఎస్‌బిఐ కార్యాలయంలో శుక్రవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. బ్యాంక్ ఉన్న భవనంలో నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు ఎగ జిమ్మడంతో గమనించిన స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దీంతో వెంటనే బ్యాంకు అధికారులకు, చిట్టివలస అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఈ మేరకు అక్కడ చేరుకున్న అగ్నిమాపక కేంద్రం అధికారులు ముందుగా బ్యాంక్ భవనం తలుపులు తెరిచి లోపలికి వెళ్ళి పరిశీలించారు. అనంతరం అగ్ని మాపక శకటాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. బ్యాంక్ భవనం లోపల మెయిన్ స్విచ్ వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగినట్లు గుర్తించారు. ఆ పక్కనే ఉన్న ఓవర్ స్లిప్పులకు మంటలు అంటుకున్నాయి. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ భారీ స్లిప్పులు మాత్రమే మంటల్లో కాలిపోయాయని ఇంకా ఎటువంటి నష్టం వాటిల్లలేదని ఖాతాదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెప్పారు. బ్యాంక్ యథావిధిగానే పనిచేస్తుందని ఖాతాదారులు సేవలను వినియోగించుకోవాలని కోరారు.

## జగన్నాథపురంలో ప్రత్యేక వైద్య శిబిరం - అదుపులోనే డయేరియా



గ్రామంలో అందరికీ తనిఖీలు

ఆనందపురం, జూలై, 19, ప్రభాతవార్త

ఆనందపురం మండలం చందక పంచాయతీ జగన్నాథపురం గ్రామంలో డయేరియా ప్రబలి పలువురు అనారోగ్యం పాలైనా ఈ మేరకు వైద్యాధికారులు గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. కుళ్ళిన చేపలు తినడం వలన బాధితులు వాంతులు విరేచనాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కాగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జగదీశ్వరరావు గురువారం రాత్రి కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. అలాగే రాత్రి 11 గంటల ప్రాంతంలో జగన్నాథపురం గ్రామాన్ని సందర్శించారు. అస్వస్థకు గురైన రోగులు ఇంటికి వెళ్లి పరిసరాలను పరిశీలించారు. డయేరియా గ్రామంలో వ్యాప్తి చెందకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనుమానం ఉన్న వ్యక్తులకు తనిఖీలు చేసి మందులను అందజేస్తున్నామని చెప్పారు. ఇంటింటికి క్లోరిన్ మాత్రలను పంపిణీ చేశామని చెప్పారు.

## నీట మునిగిన మెట్ట పంటలు - ఆందోళనలో రైతులు



ఆనందపురం, జూలై, 19, ప్రభాతవార్త

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాలలో గల మెట్ట పంటలు నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆనందపురం, చందక, కుసులవాడ, బంటుపల్లి వారి కల్లాలు, తర్లువాడ, గిడిజాల, వేములగొట్టిపాలెం, ముచ్చర్ల, బోయిపాలెం, పాలవలస, తదితర గ్రామాల్లో మెట్ట పంటలను రైతులు వేశారు. బంతి, కనకాంబరం, మల్లెగులాబీ వంటి పూల తోటలు, బీర, వంగ, బీట్ రూట్, చిక్కుడు వంటి కూరగాయల పంటలు, గోంగూర, తోటకూర పంటలు విస్తారంగా సాగుచేస్తున్నారు. ఈ దశలో భారీ వర్షాలు కురవడం వలన మడులలో నీరు నిల్వ ఉండి పోవడంతో పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బంతి తోటలు పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడడంతో రైతులు ఏటు పాలు పోనీ స్థితిలో ఉన్నారు.

## రోడ్డు మార్గం సూచిక బోర్డును కప్పేసిన ముళ్ల కంపలు



అయోమయంలో వాహన చోదకులు

ఆనందపురం, జూలై, 19, ప్రభాతవార్త

రహదారి మార్గంలో ముందున్న ప్రాంతాలను వాహనచోదకులు తెలుసుకోవడానికి అధికారులు రోడ్డుకిరువైపులా సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తుంటారు. అలాగే ఆనందపురం- పెందుర్తి రూట్లో ఆనందపురం జంక్షన్ వద్ద పెద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. అందులో ఏ మార్గం ఎటువైపు వెళ్తుంది? రాబోయే ప్రాంతాలు, ఇతర వివరాలను నమోదు చేశారు. ఈ బోర్డును ముళ్లకంపలు కప్పేయడంతో బోర్డు వివరాలు కనిపించడం లేదు. దీంతో వివరాలు తెలియక వాహన చోదకులు తికమక పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సూచిక బోర్డు కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.


## మోకాళ్లతో తిరుమల మెట్లు ఎక్కి మొక్కుబడి తీర్చుకున్న 'కొప్పిశెట్టి'



నక్కపల్లి, జూలై, 19, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో శాసనసభ్యురాలుగా వంగలపూడి అనిత పోటీ చేసిన సందర్భంలో భారీ విజయం సాధిస్తే మోకాళ్లతో నీ మెట్లు ఎక్కుతానని మొక్కుకున్న మొక్కుబడులను మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నేరుగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి ఆ మొక్కుబడులను శుక్రవారం తిరుమల తిరుపతి కొండపైకి ఎక్కి తీర్చుకున్నారు.అనంతరం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ముందుగా వెంకటేష్ కొత్తమండి గ్రామనుంచి నాయకులతో తిరుమల తిరుపతికి అలిపిరి నుండి కాలినడకన వెళ్లారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ అనితమ్మ భారీ మెజార్టీతో గెలిస్తే తిరుపతి మెట్లు ఎక్కి వస్తానని మోకాళ్ల పర్వతం మోకాళ్లతో నడుస్తానని మొక్కుకున్నానని తెలిపారు. ఆమె విజయం సాధించి హోం మంత్రి అయినందుకు మొక్కు చెల్లించుకున్నానని అన్నారు. కొప్పిశెట్టి వెంట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వారిలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు,జానకి శ్రీను,అమలకంటి అబ్బెం, జిల్లా పార్టీ నాయకులు కురందాసు నూకరాజు,గింజాల లక్ష్మణరావు,కొప్పిశెట్టి బుజ్జి,ఎన్.వెంకటరాజు,గుర్రం రామకృష్ణ,లింగం నాయుడు.. తిరుమల రావు ,గోసల శ్రీకాంత్, గింజాల శ్రీనివాసరావు, కళ్ల శ్రీను ఉన్నారు.


## జీఓ 3 పునరుద్దరణకు జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జె.హుస్సేన్ కి ఏపీటీఎఫ్ జిల్లా శాఖ వినతి



పాడేరు, జూలై, 19, ప్రభాతవార్త

జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జె.హుస్సేన్ కి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పక్షాన స్థానిక పీఎంఆర్సీ భవనంలో కలిసి గిరిజన ప్రాంతంలో గల విద్యారంగ సమస్యలు ముఖ్యంగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ జి ఓ ఎస్ tw 960 ,గవర్నమెంట్ మరియు జిల్లా పరిషత్ 1000 పాఠశాలల వరకు ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయని అక్కడ పనిచేయుచున్న ఉపాధ్యాయులు మీటింగ్స్ లేదా వ్యక్తిగత పనిమీద సెలవు పెట్టినప్పుడు ఎక్కువ శాతం పాఠశాలలు మూత పడుతున్నాయి. పేద గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందటం లేదు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో గతంలో జి. ఓ. నెంబరు 3 ఉండేదని దాని మూలంగా స్థానిక గిరిజనులకు 100%ఉద్యోగ అవకాశాలు ఉండేవి కానీ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న క్రమంలో జి. ఓ. నెంబరు 3 సుప్రీం కోర్టు రద్దు చేయటం మూలంగా మైదాన ప్రాంతం నుండి ఇక్కడకు వచ్చి పని చేయుచున్న ఉపాధ్యాయులకు ఇక్కడ స్థానిక గిరిజన భాష మాండలికం అర్థం కావటం మూలంగా తీవ్ర నష్టం జరుగుతుందని కావున స్థానిక గిరిజన అభ్యర్థులచే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యామ్నాయ జి.ఒ. లేదా ఆర్డినెన్సు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన్ రావు,కార్యదర్శి బట్టి. చిన్నారావు, జిల్లా నాయకులు కిల్లో. పోతురాజు, జిల్లా ఉపాధ్యక్షులు దేవుడు. శతకుమార్, ఖోడ గంగరాజు,హుకుంపేట అధ్యక్షులు ఎం.సత్యారావు తదితరులు పాల్గొని వినతిపత్రం అందజేసినట్లు జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొట్ల శ్రీనివాస్ కుటుంబానికి జామాల్ ఖాన్ ట్రస్ట్ ఆర్థిక చేయూత



వి.ఆర్.పురం, జూలై, 19, ప్రభాతవార్త

మండలంలోని ఒడ్డిగూడెం గ్రామానికి చెందిన కొట్ల శ్రీనివాస్ కుటుంబానికి, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జామాల్ ఖాన్, వారి జె.కె.సి.టి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5.వేలను అందజేశారు. శుక్రవారం ఈ మేరకు ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ సర్వరాజ్, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావు, టిడిపి సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావుల చేతుల మీదుగా అట్టి నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. చేతి వృత్తులు చేసుకొని కుటుంబాన్ని పోషించుకునే నిరుపేద వ్యక్తి కొట్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం విధితమే. బాధిత కుటుంబ దీనగాథ తెలుసుకున్న జామాల్ ఖాన్ తన ట్రస్ట్ ద్వారా ఆర్థిక చే అందించి, తనలోని మానవత్వాన్ని మరోక్కసారి చాటుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్యాల సిద్దు (సిద్ధార్థ), ముత్యాల చంద్రశేఖర్, శంకర్, అది, కెవి.అంజి, పి.శంకర్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుపై అప్రమత్తమైన అధికారులు..



నక్కపల్లి, జూలై, 19, ప్రభాతవార్త

గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకుండా ప్రధానంగా మత్స్యకారులు సురక్షితంగా ఉండేటట్లు పంచాయతీరాజ్, రెవెన్యూ వర్గాలు అప్రమత్తమయ్యాయి. తుఫాను ప్రభావం పెద్దగా ఉండటంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు మండలస్థాయి అధికారులు డిఎల్‌పిఓ ఎస్ఎన్ఎస్ మూర్తి సారథ్యంలో సమీక్షిస్తున్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడారు అనంతరం తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురిసే అవకాశముండడం తీసుకోవాల్సిన జాగ్రత్తలు పైన మూర్తి అన్ని గ్రామాల కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో సమీక్ష జరిపి పలు సూచనలు చేశారు. ప్రధానంగా శానిటేషన్, తాగునీరు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన నక్కపల్లి మండలం వద్ద అన్ని గ్రామాల్లో తుఫాన్ ముందు, తుఫాన్ తరువాత తీసుకోవలసిన చర్యలు పైన దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎం శ్రీకాంత్ ,ఎంపీడీఓ వి. శ్రీనివాసరావు, సత్యనారాయణ ఏవో దెందుకూరి సీతారామరాజు, ఉప తాసిల్దార్ సత్యనారాయణ, ఆర్ ఐ కన్నబాబు, రెవెన్యూ కార్యదర్శి, కార్యదర్శులు మజ్జి శ్రీనివాసరావు, పిపిపి రాజశేఖర్ పాల్గొన్నారు.

## కాలినడకన తిరుపతికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత..





నక్కపల్లి, జూలై, 19, ప్రభాతవార్త

తను శాసనసభ్యురాలుగా విజయం సాధించిన అనంతరం కాలినడకన మీ కొండకు వస్తానని మొక్కుకున్న మొక్కుబడులను తీర్చుకునేందుకు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధికి నడుగుని నుంచి కొండపైకి కాలినడకన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం చేరుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు దర్శనానికి వచ్చిన ఆమెకు పద్మావతి అతిథి గృహం వద్ద జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు సారథ్యంలో గౌరవ వందనం లభించింది. అనంతరం సుబ్బారాయుడు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు స్వామివారిని నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి ముఖ్య నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆమె వెంట ఆమె కుమారుడు నిఖిల్ కూడా ఉన్నారు.

## కుటుంబ సభ్యులతో తిరుమల వెంకటేశ్వరకి పూజలు..



నక్కపల్లి, జూలై, 19, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ కుమార్తె కుమార్ నిఖిల్ తో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలిపిరి వద్ద పూజలు నిర్వహించి కాలినడకన కొండపైకి వెళ్లారు.

## పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జె.హుస్సేన్



స్వాగతం పలికిన జెసి,పిఓ,సబ్ కలెక్టర్:

ఘన సత్కారం

పాడేరు, జూలై, 19, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జె.హుస్సేన్ శుక్రవారం దర్శించుకున్నారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జె.హుస్సేన్ కు అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ భావన విశిష్ట,పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్,సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి,డిడి కొండలరావు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి గర్భగుడిలోకి జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జె.హుస్సేన్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జె.హుస్సేన్‌కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఆలయకమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు నాయుడు, సభ్యులు ఉప్పల వెంకట రత్నం, కొట్టగుల్లి రామారావు,బోణంగి రమణ,శివరాత్రి శ్రీనివాస్ కుమార్ ,గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,కాఫీ బోర్డు మెంబర్ కురుసా ఉమామహేశ్వరరావు, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ చట్టబద్ధతపై

## జాతీయ ఎస్టీ కమిషన్ జోక్యం చేసుకోవాలి



పాడేరు, జూలై, 19, ప్రభాతవార్త

ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ చట్టబద్ధత పై జాతీయ ఎస్టీ కమిషన్ జోక్యం చేసుకొని ఉత్తర్వులు జారీ చేయాలని, 5 వ షెడ్యూల్డ్ ఏరియా హక్కులు చట్టాలను ఉల్లంఘన పై జాతీయ ఎస్టీ కమిషన్ జోక్యం చేసుకోవాలని కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ నాయక్ కు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఎస్.ధర్మాన పడాల్ పి బాలదేవ్ విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి కృష్ణారావుతో కూడిన జిల్లా ప్రతినిధి బృందం పాడేరు పి.ఎం ఆర్.సి వద్ద జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జతోతు హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం సమర్పించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 5 వ షెడ్యూల్డు ఏరియా లో ఆదివాసీలకు సంక్రమించిన హక్కులు, చట్టాలను ఉల్లంఘిస్తున్న జాతీయ ఎస్టీ కమిషన్ జోక్యం లేకపోవడం వల్ల ఆదివాసీలను ఆక్రమణ దారులుగా ముద్రవేస్తున్నారని తెలపడం జరిగింది. ఆదివాసీ గ్రామ సభ, ఎల్.టి.ఆర్ చట్టాల, గిరిజన సలహా మండలి ఆమోదం లేకుండానే ఏజెన్సీ ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ను అదానీకి ఇచ్చిన అనుమతులు తక్షణమే రద్దు చేయాలని, పోలవరం ను జాతీయ ప్రాజెక్టు గా అంటూనే 1లక్ష కుటుంబాల నిర్వాసితులకు అర్%ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా, పునరావాసం కల్పించకుండా, కేవలం డ్యాం చుట్టూ ప్రభుత్వాలు ఆలోచించడం వల్ల నిర్వాసితులు అన్యాయం జరుగుతుందని న్యాయం చేయాలని తదితర సమస్యలు కమిషన్ సభ్యులు దృష్టి తీసుకు వెళ్లారు.

## లక్ష్యాలను అధిగమిద్దాం .. సభ్యత్వ నమోదు లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కండి ...




జన సైనికులకు "బోడపాటి" పిలుపు..

నక్కపల్లి, జూలై, 19, ప్రభాతవార్త

అనుకున్న లక్ష్యాలను అధిగమించే దిశలో పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రతి ఒక్క జన సైనికుడు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీశాలనుసారంగా భాగస్వాములు కావాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు పిలుపునిచ్చారు. ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభమైన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పాయకరావుపేట నియోజకవర్గంలో తన సారథ్యంలో 5000 దాటి సభ్యత్వం పూర్తి చేయనున్నామని చెప్పారు. పార్టీ ముఖ్య నాయకులు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ సమక్షంలో జిల్లా పార్టీ నాయకులు ఆకేటి గోవిందరావు, కురందాసు అప్పలరాజు. సేనాపతి బాబూరావు లతోపాటు పలువురు సమక్షంలో 50 మంది జనసైనికులకు పార్టీ సభ్యత్వ నమోదు లింకును ప్రారంభించామన్నారు. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదుపై జనసైనికులకు పలు సూచనలు చేసిన శివ దత్తు తన సభ్యత్వ నమోదు రెన్యువల్ చేయించుకున్నారు. అనంతరం తోట నగేష్ తోపాటు పలువురు పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు పిక్కి స్వామి, పాము గణేశ్వరరావు ,పట్టణ అధ్యక్షులు కోమారు నాని బాబు ,ఎలమంచిలి చంద్రరావు, జోగారావు, నక్కపల్లి రాజు, నాగరాజు, సాయి, కొల్లు గోవిందు, సత్తిబాబు, దమ్ము రాజు జిన్ని, రాము, శంకర్, శ్రీను ,బద్రి ,అల్లు శివ తదితరులు ఉన్నారు.

## స్వీయ ప్రేరణ విజయానికి తొలి మెట్టు



గాజువాక, జూలై, 19,ప్రభాతవార్త

జీవితంలో విజయాన్ని సాధించడానికి స్వీయ ప్రేరణ ఎంతో అవసరం అని సీనియర్ హిందీ అధ్యాపకురాలు ఎ.ఆదిలక్ష్మి అన్నారు. నూతనంగా ప్రవేశం పొందిన డిగ్రీ విద్యార్థినులను ఉద్దేశించి శుక్రవారం ఆమె మాట్లాడుతూ- విద్యార్థినిలు విజయాన్ని సాధించాలనే తపనతో పాటు అవకాశాలను సృష్టించుకోగల శక్తి కూడా కలిగి ఉండాలని అన్నారు. అధ్యయనం ద్వారా అన్ని వేళలా శక్తి సామర్థ్యాలు పెంచుకుంటూ ఆత్మవిశ్వాసంతో ఇతరుల ప్రోత్సాహం కంటే స్వీయ ప్రేరణ మనలను విజయ శిఖరాలకు చేరుస్తుందని అన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ లకు, ప్రతిభ చూపిన విద్యార్థినిలకు సర్టిఫికెట్ ను, బహుమతులను అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కేథిన్, సదస్సు కో-ఆర్డినేటర్లు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ఆంగ్ల అధ్యాపకురాలు ఎ.రోజా, ప్రేమలత, డాక్టర్ సిహెచ్. ప్రశాంతి, వి.అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.

## విరగ్గాసినా డ్రాగన్ ఫ్రూట్ పూత



గూడెం కొత్తవీధి, జూలై, 19, ప్రభాతవార్త

మండలంలోని దామనపల్లి పంచాయతీ దొడ్డికొండ గ్రామంలో పసపల చిట్టి బాబు అనే గిరిజనుడి ఇంటి పెరట్లో డ్రాగన్ ఫ్రూట్ పూత విరగ్గాసింది. వంటపాక పైకప్పులో అల్లుకుని విరబూసి చూపరులను ఆకట్టుకుంటుంది. ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో డ్రాగన్ ఫ్రూట్ సాగు అనుకూలం కావడంతో సులభంగా మొక్కలు పెంపుగా పెరిగి ఫలసాయం అందిస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుంది. ఈ డ్రాగన్ ఫ్రూట్లో ఎన్నో పోషక విలువలు కలిగి ఉంటాయి.ఆరోగ్యంగా ఉండటానికి ఈ పళ్ళు ఎంతో దోహద పడుతాయి.

## గిరిజన ప్రాంతంలో ఉన్న విద్యారంగ సమస్యలపై జాటోత్ హుస్సేన్‌కి ఏబీవీపీ నాయకులు



పాడేరు, జూలై, 19, ప్రభాతవార్త

జాతీయ యస్.టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ గారు పాడేరు పర్యటనకు వచ్చిన సందర్భంగా గిరిజన ప్రాంతంలో ఉన్న పలు విద్యారంగ సమస్యలపైన జాతీయ యస్.టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ కి ఏబీవీపీ నాయకులు, ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగ్యానైని ఆనంద్ వినతిపత్రం అందజేసారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, గిరిజన బాలికల గురుకుల కళాశాలలు మూడు ఏర్పాటు చేయాలని, ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను స్పెషల్ డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా అదనపు తరగతి గదులు మరియు వసతి గృహాలు ఏర్పాటు చేయాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అల్లంగి మహేష్ బాబు, స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కన్వీనర్ చిన్నబ్బాయి,స్టూడెంట్ ఫర్ సేవ కన్వీనర్ ఏబీవీపీ నాయకులు సంజయ్ కుమార్, ఇషాక్, పంతులు, సీసా సత్తిబాబు,బాబూరావు, నవీన్, రామలింగం పాల్గొన్నారు.

## గ్రేడ్-5 పంచాయతీ సెక్రటరీలను చెక్ పవర్ కల్పించాలి



టీడీపీ రాష్ట్ర అధ్యక్షులను కోరిన: టీడీపీ డివిజన్ నాయకులు,సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

పాడేరు, జూలై, 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో గ్రేడ్-5 పంచాయతీ సెక్రటరీలు జీవో నెం.3 ద్వారా సుమారుగా 135 మంది ఉద్యోగం పొంది ఉన్నారు వారికి చెక్ పవర్ కల్పించాలని రాష్ట్ర పార్టీ కార్యాలయం అమరావతిలో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కలిసి వినతి పత్రం ఇచ్చిన అనంతరం సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ గతంలో నాడు జీఓ నెం.3 ద్వారా ఉద్యోగం పొంది ఉన్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు పరిష్కరించడం ముఖ్య పాత్ర పోసిస్తున్నారని మైదాన ప్రాంతంలో జీవో నెం.11 ద్వారా గ్రేడ్-5 సెక్రటరీలకు చెక్ పవర్ కల్పించి ఉండగా పాడేరు డివిజన్ పరిధిలో గ్రేడ్-5సెక్రటరీలకు చెక్ పవర్ కల్పించకుండా గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని గ్రేడ్-5 సెక్రటరీలను చెక్ పవర్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ పాండురంగ స్వామి, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు రాష్ట్ర పార్టీ అధ్యక్షులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు కూడా వెంకటరావు, స్వామి, రాజు, రవి పాల్గొన్నారు

## యూనివర్సిటీ టాపర్ రమ్యాకు నగదు బహుమానం



మాధవధార, జూలై, 19, ప్రభాతవార్త

విజయనగరం పట్టణం , గాజులరేగ , సీతం కళాశాలలో బీబీఏ డిగ్రీ పరిధిలో ఆంధ్రా విశ్వవిద్యాలయం టాపర్‌గా నిలిచిన కొమ్మూరు రమ్యాకి చిరు సత్కారం, 50 వేల నగదు బహుమానం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యురాలు, సీతం సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మీ మాట్లాడారు. ప్రతి విద్యార్థి రమ్యాని ఆదర్శంగా తీసుకుని కళాశాలకి కుటుంబానికి గౌరవం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడారు. సీతం కళాశాల కు ఇంతటి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన రమ్యా కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ద్వివేదుల రామమూర్తి మాట్లాడుతూ పేదరికం తో బాధపడుతూ చదువుని మధ్య లోనే ఆపేసే ఎంతో మంది విద్యార్థులకు రమ్యా ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య డిగ్రీ & పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాయి దేవ మణి మాట్లాడుతూ చదువు పై ఆశక్తి , పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని రమ్యా నిరూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెడ్ డాక్టర్ వరూధిని మాట్లాడుతూ డిగ్రీ మూడు సంవత్సరాలలో రమ్యా మంచి ఆశక్తి కనబరిచిందన్నారు. యూనివర్సిటీ టాపర్‌గా నిలిచిన రమ్యా జీవితంలో మరింత మంచి స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు , రమ్యా కుటుంబసభ్యులు పాల్గొన్నారు

## జీడి మామిడి పామాయిల్ మొక్కలు పంపిణీ



అడ్డతీగల, జూలై, 19, ప్రభాతవార్త

అడ్డతీగల మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రైతులకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జీడిమామిడి, పామాయిల్ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న జీడి మామిడి పామాయిల్ వంటి వనాల సాగుతో రైతులకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు హయాంలోనే గిరిజనులకు జీడి మామిడి మొక్కల సాగును ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. అనంతరం అడ్డతీగల మండలంలో 176 మంది రైతులకు చెందిన 250 ఎకరాలకు జీడిమామిడి, పామాయిల్ మొక్కలను సుమారు 15 వేల మొక్కలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల ఎంపీడీవో ఎం.విజయ రంగారావు, ఏపీవో మణికుమార్, జేఇ శ్రీనివాస్, టిడిపి యూనిట్ ఇంచార్జ్ కామన్ కృష్ణమూర్తి, టిడిపి గ్రామ కమిటీ మెంబర్ కండేపల్లి రామకృష్ణ, బూత్ ఇంచార్జ్ బటాని వరలక్ష్మి, మారిశెట్టి వీరభద్రరావు జనసేన పార్టీ మండల నాయకులు తాటికొండ రాజేంద్ర, అంజిరెడ్డి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఇబ్బందులను పరిష్కరించాలి : కమీషన్ సభ్యులకు సీపీఐ వినతి

పాడేరు, జూలై, 19, ప్రభాతవార్త

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అల్లూరి జిల్లా పర్యటన లో భాగంగా పాడేరు లో గిరిజన భవన్ లో %ఆ% ఎస్ఫెషన్ అధ్యర్యం లో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా గిరిజన స్థానిక సమస్యలపై వినతులు తీసుకుంటున్న సందర్భంలో సీపీఐ పాడేరు మండల సహాయ కార్యదర్శి అమర్ పాల్గొని జాటోత్ హుస్సేన్ కు విశాఖపట్నం మండలం ఏపీఆర్ స్కూల్ మరియు కళాశాల నందు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో ఏ ఐ యస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంతల కృష్ణ, నాయకులు శివ శంకర్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాడేరు డివిజన్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

విద్యుత్ అంతరాయం ఏర్పడితే పునరుద్ధరణకు తక్షణ చర్యలు: ఈ ఈ అప్పారావు

పాడేరు, జూలై, 19, ప్రభాతవార్త


వాతావరణ శాఖ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక చేసిన నేపథ్యంలో ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్. పాడేరు డివిజన్ ఆఫీసు నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్. పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ AVNM అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంటుందని ఎక్కడైనా విద్యుత్ అంతరాయం ఏర్పడితే కంట్రోల్ రూమ్ నెంబర్. 9490610026 నకు తెలియజేస్తే వెంటనే స్పందించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని పాడేరుఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , AVNM అప్పారావు తెలిపారు.

## 3వ జోన్‌లో జూలై 25న బహిరంగ వేలం నిర్వహణ

విశాఖపట్నం, జూలై, 19, ప్రభాతవార్త

మహా విశాఖ నగర పాలక సంస్థ, అశీల్ మెట్ట జోన్-3 పరిధిలో గల వివిధ వాణిజ్య సముదాయాలలో ఖాళీగా ఉన్న షాపు రూములు 3 సంవత్సరములు కాలమునకు గుత్తకు ఇచ్చుటకు శివాజీ పార్కు గేటు, పార్కింగ్ రుసుము వసూలుకు ఇచ్చిన తేదీ నుండి మార్చి 31, 2025 కాలమునకు గుత్త కు ఇచ్చుటకు తేదీ జూలై 25, 2024 ఉదయం 11 గంటలకు జోన్-3 కార్యాలయం ఆశీలు మెట్ట, విశాఖపట్నం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడునని జోన్-3 జోనల్ కమిషనర్ విజయలక్ష్మి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.కావున ఆసక్తి ఉన్న పాటదారులు వేలం పాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనదని తెలిపారు. కావున వేలంపాటలో పాల్గొనేవారు జీవీఎంసీ నిబంధన లకు లోబడి వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. ఇతర వివరాలకు జీవీఎంసీ జోన్-3 ఆశీల్ మెట్ట జోనల్ కార్యాలయంలోని పర్యవేక్షకుని సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదు : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జతోతు హుస్సేన్



పాడేరు, జూలై, 19, ప్రభాతవార్త

గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జతోతు హుస్సేన్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జాతీయ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, ఈ పర్యటనలో సుమారు 40 ఫిర్యాదులు అందాయన్నారు. కమిషన్ కు ఫిర్యాదులు అందాయంటేనే వ్యవస్థ లోపమా, గిరిజనుల లోపమా అని నిలదీశారు. ఈ సందర్భంగా సాయిల్ టెస్ట్, ఫసల్ బీమా, ఏకోపాధ్యాయ పాఠశాలలు, భవనాలు లేని పాఠశాలల గూర్చి ఆరా తీశారు. గిరిజనులకు అవగాహన కల్పించి వారిని చదివించాలని, అప్పుడే వారి జీవితాలు మెరుగుపడతాయని విశ్లేషించిన సభ్యులు చదువు లేకపోవటం వల్లనే గంజాయి సాగు, మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని వివరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా భౌగోళిక పరిస్థితులు, గిరిజనుల అలవాట్లు, పంటలు, జిల్లాలో అమలవుతున్న విద్య, వైద్య సేవలు, గిరిజనులకు పరిపుష్టిగ కిందటి గంజాయికి ప్రత్యామ్నాయ పంటలు, కాఫీ విస్తీర్ణం, మలేరియా, డెంగ్యూ, సికిల్ సెల్ అనీమియా, మధ్యాహ్న భోజన పథకం, త్రాగు నీరు అందించే విధానం తదితర అంశాల గురించి కూలంకషంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం హాజరైన గిరిజనుల నుండి సుమారు 40 ఫిర్యాదులు స్వీకరించిన కమిషన్ సభ్యులు వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. బోగస్ ధృవపత్రాల జారీ నియంత్రించాలని, శిశు మరణాలు తగ్గించాలని, డయేరియా, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు రాకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, ఎస్పీ అమిత్ బర్దర్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్ఓ బి. పద్మావతి, జిల్లా అధికారులు, పలు గిరిజన సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ కేంద్రాలు పెట్టడానికి ప్రతిపాదనలు పరిశీలన

## రాష్ట్ర ఎంఎస్ఎం ఈ సెర్ఫ్ ఎన్ఆర్ఐ ఎమ్పవర్ మెంట్ శాఖలు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అనకాపల్లి, జూలై 19, ప్రభాతవార్త

ఎంఎస్ఎంఈ శిక్షణా కేంద్రాలను రాష్ట్ర వ్యాప్తంగా పెట్టడానికి పరిశీలన చేస్తున్నట్లు ఎంఎస్ఎంఈ రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. అనకాపల్లి జిల్లా అచ్చుతా పురం ప్రత్యేక ఆర్థిక మండలిలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎం ఈ శిక్షణా కేంద్రాన్ని శుక్రవారం ఉదయం మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులతోనూ ఎంఎస్ఎంఈ ఉద్యోగులతో ఆయన సమావేశం అయ్యారు. ఎంఎస్ఎం ఈ టెక్నాలజీ సెంటర్ విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న అభివృద్ధి విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణా కేంద్రాన్ని క్షుణంగా పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 15ఎంఎస్ఎంఇ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారని వాటిలో ఒకటే ఏపీఎస్సిజెడ్ అచ్యుతాపురంలో ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. 2వేల మందితో ప్రారంబిచడం జరిగిందని, ప్రస్తుతం 3వేల మంది శిక్షణ పొందు తున్నారని మంత్రి తెలిపారు. 5వేల మందికి శిక్షణ సంస్థలో పెంచాలని ప్రతిపాదన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎస్ఈజెడ్ నెలకొల్పిన ఈ శిక్షణా కేంద్రానికి ఎక్స్టెన్షన్ కేంద్రాలుగా జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. తద్వారా ఏ జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు అదే జిల్లాలో నిరుదోయగ యువతీ యువకులకు అదే జిల్లాలో అక్కడ అవసరాలు బట్టి శిక్షణతో పాటు ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ గణపతి అనకాపల్లి ఆటోనగర్, ఇండస్ట్రీయల్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే గిరి ప్రదక్షిణ

సింహాచలం, జూలై 19, ప్రభాతవార్త

సింహాద్రినాథుని గిరిప్రదక్షిణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్ .హరేంధిర ప్రసాద్ ,జివిఎంసి ఎడిషనల్ కమిషనర్, మేయర్, దేవస్థానం ఈవో, పోలీసు ఉన్నతాధికారలు శుక్రవారం పర్యవేక్షించారు. ముందుగా కొండ కింద నూతన తొలిపావంచా వద్ద ఏర్పాటు చేసిన క్యూలెన్లు పరిసర ప్రాంతాలన్నీ పరిశీలించారు. శ్రీవరహ లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం శనివారం, ఆదివారం, దేవస్థానంలో జరుగునున్న సింహగిరి ప్రదక్షణ ఆషాఢపౌర్ణమి ఉత్సవం నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. చందనోత్సవంతో పోలిస్తే భక్తుల సంఖ్య ఐదారు రెట్లు అధికంగా ఉండేటప్పటికి గిరి ప్రదక్షణ చేసిన వారిలో 20 శాతానికి మించి భక్తులు సింహగిరికి వచ్చి పున్నమి దర్శనం చేసుకున్న సందర్భాలు లేవు. పున్నమి నాటి తెల్లవారుజామున సింహచలేశుని తుది విడత చందనం సమర్పణ చేస్తారు. సాయంత్రం ఢిల్లీ విజయమని ఉత్సవం నిర్వహిస్తారు. మళ్ళీ ఐదు నుంచి ఏడు గంటలు వరకు దర్శనాలు ఉంటాయి. ఈ రోజు సుమారుగా 14 గంటలు స్వామివారి దర్శనాలుంటాయి. ఆ రోజు సుమారు 70వేలు మంది దర్శనానికి వచ్చే అవకాశం ఉందని అధికారలు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం భక్తుల ప్రదక్షణ ఏర్పాట్లు పై ప్రధానంగా దృష్టిసారించింది. ఉదయం ప్రదక్షణ ప్రారంభించిన భక్తులు చతుర్ధశి నాడే ప్రదక్షణ పూర్తి చేసి రాత్రి దర్శనానికి వస్తారు. ఇందుకోసం దేవస్థానం ఆదివారం రాత్రి దర్శనం వేళలను పెంచుతున్నట్టు ప్రకటించింది. అధికారం భక్తులు పున్నమి నాటి ఉదయం దర్శనానికే ప్రాధాన్యత ఇస్తారు. ఈ నేపథ్యంలో 20వ తేది మధ్యహ్నం రథయాత్ర ప్రారంభ సమయంలో భక్తులు రద్ధి ఒక్కసారి పెరిగిపోకుండా గొశాల నుంచి తోలిపావంచా వరక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

### తాత్కలిక మరుగుదోడ్లు..

ప్రదక్షిణ చేసిన భక్తులు సౌకర్యార్థం కొండ చూట్టూ ఏడు విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉంచుతున్నారు. అత్యవసర సేవలు కోసం అంబులెన్సు లు, దారి పోడువునా పలు ప్రాంతాంలో తీత్కలిక మరుగుదోడ్లు ఏర్పాటు చేశారు. ఆకతాయిలను నియం త్రించుటకు నీఘా బృందాలను ఏర్పాటు చేశారు.

### పార్కింగ్ ప్రదేశాలు..

సింహగిరి ప్రదక్షిణ నేపథ్యంలో పార్కింగ్ అత్యంత కిలకం కానుంది. గోపాలపట్నం వేపగుంట మీదుగా వచ్చిన భక్తులు తమ వహనాలను పాత గోశాల కూడలి వద్ద నిలిపి వేయాలని, హనుమంతువాక శోంత్యాం మీదుగా వచ్చిన భక్తులు పాత అడవివరం కూడలి సమీపంలో వహనాలను నిలిపి ఽకాలినడక తోలిపావంచా వద్దకు రావలిసి ఉంటుంది అని అధికారలు తెలిపారు.

# బ్రెయిన్ స్ట్రోక్కు సరికొత్త చికిత్సా విధానం

## గీతంలో ఇల్లినాయన్ విశ్వవిద్యాలయం పరిశోధకుడు



విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

రక్తం గడ్డ కట్టడంతో రక్తనాళం మూసుకు పోవడం లేదా రక్తనాళం పగిలిపోవడం ద్వారా మెదడుర్త సరఫరాలో అంతరాయం ఏర్పడే పరిస్థితిని బ్రెయన్ స్ట్రోక్ అంటారని దీనిపై తాము పరిశోధనల ద్వారా సరికొత్త చికిత్సా పద్ధతులను గుర్తించినట్లు ఇల్లినాయన్ విశ్వవిద్యాలయం కేన్సర్ బయాలజీ ఫార్మకాలజీ విభాగం న్యూరో సైన్స్ పరిశోధకుడు డాక్టర్ వీరపల్లి కృష్ణకుమార్ వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ పార్మసీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. స్ట్రోక్లో ప్రధానంగా రెండు రకాలు ఉంటాయని అవి ఇస్కీమిక్ హెమరేజిక్ ఇవి రక్తం గడ్డకట్టడం వల్ల బ్రెయిన్కి రక్తం సరఫరా ఆగిపోయినప్పుడు ఇస్కీమిక్ స్ట్రోక్ వస్తుందని ఆయన వివరించారు. ప్లాస్మినో జెన్ కణాల ప్రభావాన్ని అదపు చేయడం ద్వారా ఇస్కీమిక్ స్ట్రోక్ను కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్దాస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ రాజా సీనియర్ ప్రొఫెసర్లు పరిశోధకులు విద్యార్థులు హాజరయ్యారు.

# గీతం బిజినెస్ స్కూల్ ఎంబిఎ అడ్మిషన్లు ప్రారంభం



విశాఖపట్నం, జూలై 19, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ కోర్సులో అడ్మిషన్లు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈసందర్భంగా గీతం స్కూలఖ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు ప్రవేశాలు పొందిన విద్యార్థులను అభినం దించారు. విద్యార్థులలో మేనేజ్ మెంట్ నైపుణ్యాలను పెంచే విధంగా ఎనలిటిక్స్ ప్రయోగశాల, బ్లూమ్ బర్గ్ ప్రయోగశాల భిజినెస్ ఇంగ్లీషు పై భాషా ప్రయోగశాలను నెలకొల్పాయిని వెల్లడించారు. ప్రతిభ గల విద్యార్థులకు వంద శాతం స్కాలర్ షిప్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఎంబిఎ విద్యార్థులకు ప్రసుతత పోటీ వాతావరణంలో ఎదిగేలా నైపుణ్య శిక్షణ ఇస్తున్నామన్నారు. కాగా కార్యక్రమంలో పిజి కోర్సుల చైర్పర్సన్ డాక్టర్ ఎ.వెంకటేశ్వర్లు యుజి కోర్సుల చైర్పర్సన్ ప్రొఫెసర్ పి షీలా, అడ్మిషన్ల విభాగం చైర్పర్సన్ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, స్టూడెంట్ లైఫ్ చైర్పర్సన్ డా.కృష్ణకుమారి పాల్గొన్నారు.

# ఏయూ పరిపాలనా భవనం వద్ద ఇనుపగేట్లు తొలగింపు

## వీసీ కార్యాయంలో ముఖ్యమంత్రి చిత్రపటం ఏర్పాటు -ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు, పెన్షన్లు జమ చేశారు.. -ఉద్యోగుల్లో వెల్లువెత్తిన సంతోషాలు

విశాఖపట్నం,జూలై 19 ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇం చార్జి వీసీగా ఆచార్య జి.శశి భూషణరావు పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత కొద్ది గంట ల్లోనే ఏయూలో పలు సంస్కరణలు ప్రారంభమై య్యాయి. ఎప్పటి నుంచో ఏయూ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదురు చూస్తున్నట్లుగానే వారి జీతాలు, పెన్షన్లును ఖాతాలలో జమ చేసారు. ఉదయం నుంచి ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న ఇనుపగేట్లు, కంచెను తొలగించే పనులను ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికన వీటిని తొలగించి వర్సిటీ పరిపాలనా భవనంలోనికి విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు స్వేచ్ఛగా వచ్చే విధంగా వెసులుబాటు కల్పించారు. గతంలో ఏర్పాటు చేసిన మూడంచెల భద్రత వలయాన్ని తొలగించాలని విద్యార్థులు, పరిశోధకులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. ఇంచార్జి వీసీగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ఆయన ఈ నిర్ణయాన్ని అమంలు చేసారు. వర్సిటీ అధికా రులను కలవడానికి ఎవరైనా స్వేచ్ఛగా రావచ్చుననే సందేశాన్ని ఆచార్య జి.శశిభూషణరావు అచరణలో చేసి చూపారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత వీసీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ చిత్రపటాలను తొలిసారిగా ఏర్పాటు చేశారు. శుక్రవారం తన చాంబర్లో వీసీ ఆచార్య జి.శశిభూషణరావు వీటి ఏర్పాటును స్వయంగా పరిశీలించారు. గత ఇరవై రోజులుగా వేతనాల కోసం ఎదురుచూస్తున్న ఏయూ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన ఫైలుకు వీసీ ఆచార్య శశిభూషణరావు సత్వరం ఆమెదం తెలిపారు. వెనువెంటనే ఉద్యోగులు ఖాతాల్లో జీతాలు, పెన్షన్లు జమ కావడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయింది. పదవీ బాధ్యతలు చేపట్టిన కొద్ది గంటల్లోనే ఈ నిర్ణయాలు తీసుకుని అమలు చేసారు.

# పాపికొండల రైతు ఉత్పత్తి దారులకు పరికరాల అందజేత



వి.ఆర్.పురం, జూలై, 19, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయం చేసే పాపికొండల రైతు ఉత్పత్తి దారుల సంఘం రైతులకు రైతు సేవ కేంద్రం ద్వారా ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ, సి.డి.ఆర్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో, రూ.5. లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను పాపికొండల రైతు ఉత్పత్తి దారుల సంఘం నకు అందజేశారు. ఈ సందర్భంగా ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ వ్యవస్థాపకలు వి. గాంధిబాబు మాట్లాడారు. గడిచిన రెండు దశాబ్దాలుగా ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ ఆదివాసీ గిరిజన రైతులను ఆధునిక వ్యవసాయ పద్ధతుల పై చైతన్య పరచటం జరిగిందన్నారు. అదే విధంగా ప్రకృతి వ్యవసాయం పట్ల వారిని ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. సి.డి.ఆర్ సంస్థ డైరెక్టర్, విస్రాంత ఐ.ఎ.ఎస్. మనోహర్ ప్రసాద్ మాట్లాడారు. ఈ ఆదునిక వ్యవసాయ పరికరాలు వాడటం ద్వారా,రైతులకు ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు తమ సంస్థ ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో సి.డి.ఆర్ డైరెక్టర్ ఎఫ్.పి.ఓ సభ్యులు, ఎ.ఎస్.డి.ఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించిన నగర మేయర్

## గిరి ప్రదక్షణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను కల్పించండి.





విశాఖపట్నం, జూలై, 19, ప్రభాతవార్త

సింహాచలం గిరి ప్రదక్షిణ మార్గం లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అవసరమగు సౌకర్యాలను కల్పించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె గిరి ప్రదక్షిణ రోడ్డు సింహాచలం తొలి పావంచ నుండి అడవివరం, హనుమంతువాక, విశాలాక్షి నగర్, అప్పుఘర్, ఇసుకతోట, సీతమ్మధార, మాధవధార, గోపాలపట్నం మీదుగా గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులు వెళ్లే మార్గాన్ని జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి సింహాచలం గిరి ప్రదక్షిణ లో లక్షలాదిమంది భక్తులు పాల్గొంటారని, ఏడాదికి ఒకసారి వచ్చే గిరి ప్రదక్షిణ భక్తులకు అరుదైన అవకాశం మని, గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. గిరి మార్గంలో పారిశుద్ధ్యం, తాగునీరు, ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స కేంద్రాలు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు మొదలైన ఏర్పాట్లు పై మేయర్ కు అదనపు కమిషనర్ విశ్వనాథన్ వివరించారు . పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమగు కార్మికులను ఏర్పాటు చేయాలని, పలుచోట్ల మొబైల్ మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, లుంబినీ పార్కు సమీప బీచ్ లో స్నానమాచరించు భక్తులకు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, బీచ్ లో భక్తులు ప్రమాదలకు గురి కాకుండా లైఫ్ గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. జివిఎంసి ఏర్పాటు చేయు త్రాగునీటి కేంద్రాల వద్ద, నడక మార్గం లో ఎప్పటికప్పుడు పరిశుభ్రతా విధులు చేపట్టుటకు 24 గంటలు సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. నడక మార్గం లో భక్తుల అవగాహన కొరకు జివిఎంసి పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్స్ ద్వారా ఆడియో జింగిల్స్ ను తయారు చేసి ప్రచార కార్యక్రమం తదితర సౌకర్యాలను చేపట్టాలన్నారు. భక్తుల సౌకర్యార్థం, జివిఎంసి తరపున తాగునీరు, అలాగే వైద్య శిబిరాలు, మరుగుదొడ్లు, మొబైల్ టాయ్ లెట్లను ఏర్పాటు చేసి వాటిలో సమృద్ధిగా నీటిని ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, భక్తులకు ప్రసాద వితరణ చేయు స్వచ్ఛంద సంస్థలు, పలు సంఘాలు, దాతలకు నడక మార్గం లో అవసరమగు స్థలాలను సూచించామని, ఆహార పదార్థాలు ప్లాస్టిక్ లో కాకుండా ఆకులు, కాగితంతో తయారుచేసిన ప్లేట్లలలో అందించేలా సూచించడం జరిగినదని, ప్రసాదం కౌంటర్ల వద్ద , నడక మార్గం లో అవసరమగు డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయడమైనదని అదనపు కమీషనర్ కె.ఎస్.విశ్వనాథన్ మేయర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా.వై.శ్రీనివాసరావు, ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణ రాజు, ప్రధాన వైద్యాదికారి డా.నరేష్ కుమార్, డిడిహెచ్ ఎం.దామోదరరావు, జోనల్ కమీషనర్లు శైలజవల్లి, విజయలక్ష్మి, ఆర్.జి.వి.క్రిష్ణ, హైమావతి, పర్యవేక్షక ఇంజినీర్లు సాంసన్ రాజు, వేణుగోపాల్ రావు, రామ్ మోహనరావు, ఎ.ఎం,ఒ.హెచ్ లు డా.ఎన్.కిషోర్, డా.క్రిష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను కమ్ముకున్న ముసురు



**పరవాడ, మునగపాక, కశింకోట లోఅత్యధిక వర్షపాతం**

**అత్యల్పం గొలుగొండ**

అనకాపల్లి, జూలై, 19, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా జిల్లాను రెండు రోజులుగా ముసురు కమ్ముకుంది. గురు, శుక్ర వారాల్లో వర్షం కుండపోతగా కురుస్తూనే ఉంది. వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శుక్రవారం ఉదయం 8:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరవాడ లో 47 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అలాగే మునగపాక 38.4, కసింకోట 34.2, సబ్బవరం 56, రాంబిల్లి 21.6, బుచ్చయ్యపేట 45, అచ్యుతాపురం 27.2, యలమంచిలి 35.2, అనకాపల్లి 22.2, రావికమతం 36.2, కె కోటపాడు 35, మకవరపాలేం 40.4, నక్కపల్లి 27.6, కోటవురట్ల 32.2, చోడవరం 34, దేవరాపల్లి 32.8, నాతవరం 31.8, నర్సీపట్నం 27.4, ఎస్ రాయవరం 11.8, పాయకరావుపేట 29.6, రోలుగుంట 23.4, మాడుగుల 20.8, చీడికాడ 17, గొలుగొండ 8.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మొత్తంగా చూస్తే శుక్రవారం 735.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కాగా గురువారం జిల్లాలో 886.6 వర్షపాతం నమోదుకాగా మొత్తం రెండు రోజుల్లో 1621.8 వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాగా గురువారం ఉదయం 8:30 నుంచి శుక్రవారం 8:30 వరకు జిల్లాలో అత్యధికంగా పరవాడ 61.9, మునగపాక 57.8, కసింకోట 60.6 మిల్లీమీటర్ల వర్షం కురవడం విశేషం. అలాగే అత్యల్ప వర్షపాతం గొలుగొండ 8.4 నమోదు అయింది.

# గిరి ప్రదక్షిణ కు 2600 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు

## ట్రాఫిక్ స్తంభించకుండా అవసరమైన చర్యలు - - మార్గాలన్ని కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ - బందోబస్తు విధులపై సిబ్బందికి సీపీ శంఖబ్రత బాగ్చి దిశానిర్దేశం





విశాఖ క్రైమ్, జూలై, 19,, ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఈ నెల 20,21 తేదీలలో జరగనున్న సింహాచలం దేవస్థానం గిరి ప్రదక్షిణ నేపథ్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు సీపీ శంఖబ్రత బాగ్చి తెలిపారు.. శుక్రవారం సింహాచలం లోని ఓ కళ్యాణమండపంలో గిరి ప్రదక్షిణ విధులు నిర్వహించబోవు అధికారులకు, సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 2600 మంది అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు..నగర లా అండ్ ఆర్డర్, క్రైమ్, ట్రాఫిక్ సిబ్బంది పూర్తి సమన్వయంతో గిరి ప్రదక్షిణకు వచ్చు భక్తులతో పాటూ నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతముగా గిరి ప్రదక్షిణ జరిగేలా విధులు నిర్వహించాలని అన్నారు. గిరిప్రదక్షిణ చేయు భక్తులకు అసౌకర్యం కలుగకుండా, ఎక్కడా ట్రాఫిక్ స్తంభించి పోకుండా అవసరమగు అన్ని ముఖ్య ప్రాంతాలలో తగిన ఏర్పాట్లపై తెలియజేశారు. గిరి ప్రదక్షిణలో భాగంగా సముద్ర స్నానాలు చేయు భక్తులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయుటకు అవసరమగు పబ్లిక్ అడ్రెసింగ్ మైక్ లను విస్తృతంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేకముగా మహిళలు, పిల్లలు, వృద్ధుల కోసం తగు ఏర్పాట్లు చేయడం జరిగినది, గిరి ప్రదిక్షణ అనంతరం దర్శనానికి వెళ్ళే భక్తులకు క్యూలైన్ల వద్ద ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఎక్కడిక్కడ బారికేడ్ల ఏర్పాట్లు చేశామన్నారు. గిరి ప్రదక్షిణ చేయు మార్గాలన్నీ గత పది రోజులలో పలు మార్లు సందర్శించి,అన్ని మార్గాలను పూర్తిగా పరిశీలించి గిరి ప్రదక్షిణ చేయు మార్గాలన్నీ పూర్తి లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రోన్ కెమెరాలతో, బాడీ వార్న్ కెమెరాలతో అన్ని మార్గాలను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. హనుమంతవాక, బీచ్ రోడ్, వెంకోజీ పాలెం, ఎన్.ఏ.డి కొత్తరోడ్, గోశాల, అడవివరం, సింహాచలం, ఇతర ముఖ్య ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడుతూ ట్రాఫిక్, ఇతర సమస్యలు ఏవైనా తలెత్తిన యెడల వెంటనే పై అధికారులకు తెలియజేస్తూ, చాకచక్యముగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బందికి సరైన సమయానికి ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కే.ఫక్కీరప్ప, ,డిసిపి-2(ఎల్ అండ్ ఓ) తుహిన్ సిన్హా తో కలిపి మొత్తం 5 గురు ఐ.పి.ఎస్ లు , ఎస్.పి స్థాయి అధికారులు ఇతర పోలీసు ఉన్నతాధికారులు తో నిర్వహించడం జరుగుతుందన్నారు

# శ్రీరామ గిరి గ్రామాన్ని సందర్శించిన జమాల్ ఖాన్.

## త్రాగునీటి సమస్యను తెలుపుతున్న గ్రామస్తులు.



శ్రీరామగిరి, జూలై, 19,, ప్రభాతవార్త

గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విఆర్ పురం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో పలు నివాసాల్లో వర్షపు నీరు ప్రవేశించడంతో ప్రజలు ఇబ్బందులకు గురైనరని తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ శుక్రవారం గ్రామానికి చేరుకొని బాధితులతో మాట్లాడినారు. ఎడతెరిపి లేని వర్షం కారణంగా వర్షపు నీరు నివాసాల్లో వచ్చి చేరిందని తీవ్ర అసౌకర్యానికి గురైన ప్రజలకు జమాల్ ఖాన్ భరోసా ఇస్తూ వర్షపు నీరు మళ్ళించేందుకు గాను అధికారులతో మాట్లాడి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తానని తెలిపారు. గ్రామస్తులు సమస్యలు తెలుపుతూ తమ గ్రామానికి పూర్తిస్థాయిలో పునరావాస ప్యాకేజీ ఇవ్వలేదని ఆరందార్ కాలనీలు కూడా కొంతమందికి నిర్మించలేదని అందుకుగాను త్వరగా మిగతా వారికి కూడా ఆర్ అంటారు కాలం లేదు నిర్మించినట్లయితే తమ పునరావాసానికి వెళ్తామని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని జమాలా?న్ని గ్రామస్తులు ఈ సందర్భంగా కోరినారు. త్రాగునీటి సమస్య గత వారం రోజుల నుండి గ్రామంలో త్రాగునీటి సమస్యనెలకొందని బోరు పూ డిపోవడంతో ఈ సమస్య వచ్చిందని త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరించాలని గ్రామస్తులు జమాల్ ఖాన్ను కోరడమైనది. ఆర్డబ్ల్యూ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, సర్పరాజ్, ముత్యాల రామారావు, సూఫీ, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రియాజ్, నటరాజ్ తదితరులు

# కోయంబత్తురు - దానాపూర్ మధ్య ప్రత్యేక రైలు



విశాఖపట్నం,జూలై 19 ప్రభాతవార్త

ప్రయాణీకుల రద్దీని క్లియర్ చేయడానికి కోయంబత్తుర్ నుండి దానాపూర్ వరకు వన్వే ప్రత్యేక రైలును నడుపుతున్నాట్లు రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. రైలు నెంబరు 06185 కోయంబత్తూరు- దానాపూర్ ప్రత్యేక ఎక్స్ప్రెస్ ఈ నెల 21 ఆదివారం 23.30 గంటలకు కోయంబత్తూరులో బయలుదేరి మరుసటి రోజు 20.10 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. 20.15 గంటలకు బయలుదేరి బుధవారం 01.30 గంటలకు దానాపూర్ చేరుకుంటుంది. ఇందులో స్లీపర్ క్లాస్-15, సెకండ్ క్లాస్ కమ్ లగేజీ, దివ్యాంగుల కోసం ప్రత్యేక కోచ్లు ఉంటాయని తెలిపారు.

# ఎన్సీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

విశాఖపట్నం,జూలై 19 ప్రభాతవార్త



బేస్ విక్టువలింగ్ యార్డ్, పినాకిల్ హాస్పి టల్ భాగస్వామ్యంతో ఎన్సీఎస్ వైజాగ్, ఎస్వీఎన్ కాలనీ (104 ఏరియా)లో 1300 మందికి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను అం దిస్తూ మూడు రోజులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఆర్ఎడ్మిన్ ఎం.మురళీ మోహన్ రాజు, ఎన్ఎమ్, సీఎస్ఓ (పిఅండ్ఏ), ఈఎన్సీ జులై 19న శిబిరాన్ని సందర్శించి వైద్యులు, వైద్య సిబ్బందిని సత్కరించారు.

# రోడ్డు మార్గం సూచిక బోర్డును కప్పేసిన ముళ్ళ కంపలు

## -అమోమయంలో వాహన చోదకులు




ఆనందపురం, జూలై 19, ప్రభాతవార్త

రహదారులపై ప్రయాణం చేసే వారికి ఆ మార్గం ఎటువైపు వెళు తుంది? ఆమ మార్గంలో ముందున్న ప్రాంతాలు ఏమిటన్న విషయం వాహనచోదకులు తెలుసుకోవడానికి అధికారులు రోడ్డుకి ఇరువైపులా సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తుంటారు అవి ఎంతో ఉపయోగం కూడా కానీ సూచిక బోర్డులు ఏర్పాటు చేసినప్పుడు ఉన్న శ్రద్ధ తర్వాత కనిపిం చకపోవడంతో ఉపమోగం లేకుండా పోతోంది. అనందపురం పెందుర్తి రూట్లో ఆనందపురం జంక్షన్ వద్ద పెద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేశారు అందులో ఆ మార్గం ఎటువైపు వెళ్తుంది? రాబోయే ప్రాంతాలు ఇతర వివ రాలను నమోదు చేశారు. కాగా ముళ్ళకంపల చెట్లు బోర్డుని కప్పేయడంతో బోర్డులో వివరాలు కనిపించకుండా పోయాయి దీంతో వివరాలు తెలియక వాహన చోదకులు తికమక పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సూచికబోర్డు కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.

# సహ్రాక్షి దేవతా స్వరూపం.. దేవిపురం..





విశాఖపట్నం, ప్రభాతవార్త

దేవిపురం, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఉన్న అరుదైన హిందూమత ఆలయ సముదాయం. ఈ ఆలయ సముదాయం ప్రధానంగా హిందూమతానికి సంబంధించిన శక్తి పాఠశాలకు అనుబంధముగా ఉంది. అది దేవత స్వరూపమైన సహ్రాక్షి (వెయ్యి కళ్ళు కలిగింది)కి, ఆమె భర్త కామేశ్వరుడు (శివుని ఆంశ)కు అంకితం.

### ఆలయ విశిష్టత.. శ్రీ మేరు యంత్రం

దేవిపురం ప్రాముఖ్యత సహ్రాక్షి మేరు ఆలయం, శ్రీ మేరు యంత్ర ఆకారంలో నిర్మించిన ఏకైక మూడు అంతస్తుల నిర్మాణం. అంటే శ్రీవిద్య ఉపాసన కేంద్రమైన శ్రీ చక్రం అని పిలిచే పవిత్రమైన హిందూ మతం రేఖాచిత్రం. 108 అడుగుల (33 మీ) చదరపు కొలత గలిగిన బేస్ పై 54 అడుగుల (16 మీ) ఎత్తు, పొడవు గల ఆలయం. ఈ ఆలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుంది. ప్రధాన ఆలయానికి ప్రక్కనే కొండలపై కామాఖ్య పీఠం, శివాలయం ఉన్నాయి. సహ్రాక్షి మేరు ఆలయం గర్భగుడిలో 100 కంటే ఎక్కువగా వున్న మనిషి సైజు విగ్రహలను ప్రదక్షిణాల ద్వారా చేరుకొనవచ్చును. ఈ దేవాలయంలో విగ్రహలకు కుల, సంప్రదాయాలు లేదా లింగ నిమిత్తం లేకుండా సొంతముగా పూజ చేసుకోవచ్చు.



### చరిత్ర...

ఎన్.ప్రహ్లాద శాస్త్రి (అమృతఆనంద నాథ సరస్వతి), 2007లో దేవీపురాన్ని స్థాపించాడు. దేవీపురంలో సహ్రాక్షి మేరు ఆలయం నిర్మాణం 1985లో ప్రారంభమైంది. ఈ దేవాలయం పూర్తియై మొదటి కుంభాభిషేకం హిందూమత సంప్రదాయం ప్రకారం 1994లో జరిగింది. పన్నెండవ వార్షికోత్సవం ఫిబ్రవరి 2007లో జరిగింది. దేవీపురం స్థాపకుడు ప్రహ్లాద శాస్త్రి మాజీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, అణు భౌతిక శాస్త్రవేత్తగా ముంబైలో ఉన్న టాటా ఫండమెంటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో 23 సంవత్సరాల కెరీర్ వదిలి 1983లో దేవీపురం ఆలయ పని ఆరంభించారు. అతను ప్రముఖ ఆధ్యాత్మిక గురువు.

పార్వతీపురం మన్యం విజయనగరం

25 Glorious years

వార్త

## శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు



పార్వతీపురం, జూలై 19 ప్రభాతవార్త :

పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా ఎస్.వి. మాధవరెడ్డి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మన్యం జిల్లా ఎస్పీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర పోలీస్‌డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. జిల్లాలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అందరి సహకారంతో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాల నివారణ, అక్రమ మద్యం నివారణ, నాటుసారా నివారణ, గంజాయి వంటి కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. జిల్లాను ప్రశాంతంగా ఉంచేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారం తీసుకుంటూ జిల్లా యంత్రాంగం, పోలీస్ సిబ్బందిని సమన్వయం చేసుకుని ముందుకెళ్తామన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలన



రామభద్రపురం, జూలై 19 ప్రభాతవార్త :

మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్క రించడానికి జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కొత్తగా ప్రవేశ పెట్టిన గ్రామ సందర్శన ప్రజలకు వినియోగించు కోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందరావు కోరారు. మండల పరిధిలోని కొండ కెంగువ గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్ర మాన్ని మొట్టమొదటిసారిగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పరిష్కరించే సమస్యలను అక్కడే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆకుల సులోచనరాణి, ఎంపిడిఒ చుక్క ఈశ్వరమ్మ, సర్పంచ్ కంచిపలి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శిక్షణా తరగతులను పరిశీలించిన డిఇఓ



కురుపాం, జూలై 19 ప్రభాతవార్త :

విద్యార్థులకు బోధన ఇచ్చే విధానంపై శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు శ్రద్ధతో నేర్చుకుని విద్యార్థుల సామర్థతను గుర్తించి బోధన ఇవ్వాలని మన్యం జిల్లా విద్యాధికారి పగడాలమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక ఏపి మోడల్ స్కూల్ జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల బోధనలో ఉపాధ్యా యులు ప్రతిస్పందన ఎలా ఉండాలని విధానాన్ని పరిశీలించే వారి కృత్యాలు పొందుపరిచే గతంలో ఎంపికైన ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్.సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ఎంఎస్ కోఆర్డినేటర్ సిఆర్పీ పాల్గొన్నారు.



## యువతకు ప్రోత్సాహం

మక్కువ, జూలై 19 ప్రభాతవార్త :

మండలంలోని పోలీసులు గిరిజన యువతతో మమేకమై వాలీబాల్ కిట్లను ఎస్.ఐ నరసింహ మూర్తి గిరిజన యువతకు అందించారు. బొడ్డు సామంతవలస, మూల వలస, గుంటభద్ర, అలగురువు, పనసభద్ర గిరిజన గ్రామాలలో వాలీబాల్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు.

## ఆంధ్రయూనివర్సిటీ ఇన్‌ఛార్జి ఉపకులపతిగా గొట్టాపు



గరుగుబిల్లి, జూలై 19 ప్రభాతవార్త :

విశాఖపట్నం ఆంధ్రయూనివర్సిటీ ఇన్‌చార్జి ఉప కులపతిగా గొట్టాపు శశిభూషణరావు నియామకమయ్యారు. ఈయన పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో జన్మించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక విద్యనభ్యసించి ఆంధ్ర యూనివర్సిటీ బీసీ స్థాయికి ఎదిగారు. అంటే మా ప్రాంతానికి ఎంతో గర్వకారణమని మా వాసు లందరూ ఎంతో సంతోషిస్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన వ్యక్తి ఆంధ్ర యూనివర్సిటీ ఇన్‌చార్జి ఉప కులపతిగా నియామకంతో జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ ద్వారపు రెడ్డి జగదీష్, మన్యం మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, గరుగుబిల్లి మండల మాజీ ఎంపిపి ద్వారపురెడ్డి ధనుంజయరావు, తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం



విజయనగరం (డెంకాడ), జూలై 19 ప్రభాతవార్త ప్రతినిధి :

డెంకాడ మండలంలో ఎంపిడివో కార్యాల యంలో శుక్రవారం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు, టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్, డెంకాడ మండ ఎంపిపి బంటుపలి వాసుదేవరావు, జడ్పీటీసీ, ఎంపిడిఒ లోవరాజు, ఎమ్మార్ో, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అధికారులు పాల్గొన్నారు.

## వెంగళరాయ సాగరం ఆయకట్టుకు భూసేకరణ

బొబ్బిలి, జూలై 19 ప్రభాతవార్త :

వెంగళరాయ సాగరం కాలువ అడిషనల్ ఆయకట్టు కోసం కుడి ప్రధాన కాలువ భూసేకరణ , నష్టపరిహారం కోసం చింతాడ గ్రామంలో భూములిచ్చిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర ప్రమీల గాంధీ వెంగళరాయ సాగరం కాలువ అడిషనల్ ఆయకట్టు భూ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారిణి, బొబ్బిలి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కల్యాణ చక్రవర్తి, మండల డిప్యూటీ సర్వేయర్ రైతులు పాల్గొన్నారు.

## వైద్యులు సమయ పాలన పాటించేలా చర్యలు చేపట్టాలి

- నగర పంచాయితీ చైర్‌పర్సన్ సరోజిని, టిడిపి నేత లెంక



నెల్లిమర్ల,జూలై 19 ప్రభాతవార్త :

నెల్లిమర్ల సామాజిక ఆరోగ్యకేంద్రంలో వైద్యులు సమయ పాలన పాటించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని నగరపంచాయితీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, టిడిపి జిల్లా కార్య దర్శి లెంక అప్పలనాయుడు సూచించారు. పలువురు కౌన్సిలర్లతో పాటు టిడిపి,జనసేన నాయకులు శుక్రవారం మద్యాహ్నం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో అందుబాటులో వైద్యులతోనూ, రోగులతోనూ మాట్లాడారు. ఆసుపత్రిలో అందుతున్న సదుపాయాల గురించి, వైద్య సేవలు గురించి ఆరా తీశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్ లాల్వాణితో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు సమయ పాలనపాటించాల న్నారు. ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించేలా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గైనకాలజిస్టుతో పాటు కొంత మంది వైద్యులు పూర్తి స్థాయిలో సేవలు అందించడంలేదనే ఆరోపణలు ఉన్నాయని ఆమె సూపరింటెండెంట్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన సూపరింటెండెంట్ ఇక నుంచి ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పల నాయుడుతో పాటు పార్టీ నాయకులు మజ్జి ఆదినారాయణ,ముడిమంచి లక్ష్మణరావు, బయిరెడ్డి కళ్యాణ్,జనసేన నాయకులు రవ్వా నాగేంద్రవర్మ (నాని), బంగారు శంకరరావు పాల్గొన్నారు.

## ఇంకా ఎంతకాలం ఈ నరకం..



శృంగవరపుకోట, జూలై 19 ప్రభాతవార్త :

మండలంలోని బొడ్డవర నుంచి అమ్మపాలెం మీదుగా లక్ష్మీపురం వరకు వెళ్ళే రహదారిలో రాకపోకలు సాగిస్తున్న ఇటు పాదచారులు అటు వాహనచోదకులు ప్రతి రోజు నరకాన్ని అనుభవిస్తున్నట్లు తెలుస్తోంది. బొడ్డ వర నుంచి లక్ష్మీపురం వరకు దాదాపు రెండు కిలోమీటర్ల దూరం ఉన్న రహదారి గుండా పెద్ద పెద్ద గోతులు ఏర్పడి రహదారి అంతా అస్తవ్యస్థంగా తయా రైంది. ఈ రహదారిలో రోజు బారీ వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయి. ఈ రహదారిలో రైల్వేస్టేషన్ ఉంది గత రెండేళ్ళుగా రైల్వే పనులు పెద్దఎత్తున జరుగుతుండటంతో రహదారి గుండా బారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. దీంతో రహదారి అంతా పూర్తిగా దెబ్బతింది. దీంతో రహదారిలో నిత్యం రాకపోకలు సాగిస్తున్న ఇటు పాదచారులు అటు ఆటోలు, మోటారు సైకిల్ వాహనదారులు నానా నరకాన్ని చవిచూస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో ఈ రహదారి కొత్తగా తారు రోడ్డు నిర్మాణానికి సుమారు కోటి యాభై లక్షలు మంజూర య్యాయని అప్పటి ప్రజాప్రతినిధులు ప్రకటించారు. అయినప్పటికీ తారురోడ్డు నిర్మాణం జరగలేదు. ఇదిగో అదిగో అంటూ కాలక్షేపంతో సమయం అంతా గడిపేశారు. ఆ తరువాత ఎన్నికలు మొదల య్యాయి. ఇక రోడ్డు నిర్మాణం జరగలేదు. మరి ఇప్పటికైనా కొత్తగా ఏర్పడి కూటమి ప్రభుత్వం ప్రజాప్రతినిధులు స్పందించి తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అన్న క్యాంటీన్ల నిర్వహణకు అశోక్ గజపతిరాజు వితరణ



విజయనగరం, జూలై 19 ప్రభాతవార్త ప్రతినిధి :

త్వరలో పునఃప్రారంభం కానున్న అన్న క్యాంటీన్ల నిర్వహణకు కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు పది వేల రూపా యల విరాళాన్ని అందజేశారు. జిలా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ శుక్రవారం అశోక్ బంగ్లాకు వెళ్ళి ఆయనని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశోక్‌జపతిరాజు తన విరాళం చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అదితిగజపతిరాజు, జొన్న వలస ఎమ్పీటీసీ పూసపాటి రాజేష్ బాబు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తా : ఎస్పీ



విజయనగరం, జూలై 19 ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శుక్రవారం పోలీస్ కార్యాయంలో పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని నిర్వ హించారు. పోలీస్ సిబ్బంది ఒక్కొక్కరిని వ్యక్తిగతంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కలిశారు. సిబ్బంది వారి వ్యక్తిగత, శాఖపరమైన సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించారు. వాటి పూర్వాపరాలు తెలుసుకుని పరిశీలించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ కె.కె.వి.విజయనాథ్ పాల్గొన్నారు.

## గని బంటా నీరు తొలగింపుపై గ్రామస్థులు ఆందోళన



గరివిడి, జూలై 19 ప్రభాతవార్త :

డిఎఫ్ఎస్ ప్రాంతంలో గల గనిబంటా నీరు తొలగింపుపై దువ్వాం, కొండపాలెం పంచాయతీ పరిధిలో గల డిఎఫ్ఎస్ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. బంటా నీరు తొలగించడం వల్ల భూగర్భ జలాలు తిరిగి పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బంటాలో నీరు తొలగించి భూగర్భ ఖనిజ నిక్షేపాలను తవ్వుకునేందుకు సంబందిత యాజమాన్యం ప్రయత్నించడం పట్ల ఆ ప్రాంత వాసులు మండి పడుతున్నారు. యాజమాన్య ప్రతినిధి భరత్‌రెడ్డికి విన్నవించినా నీరు నిరాటకంగా తొలగిస్తున్నారని గ్రామానికి చెందిన కె.సాయి సుందరరావు, టి.సూరిబాబు తదితరులు విమర్శించారు. మైనింగ్ కోసం మాకు నీరు లేకుండా చేయవద్దని డిఎఫ్ఎస్ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని బంటా నీరు తొలగింపుని అడ్డుకోవాలని వారు విన్నవించారు.

## జనసేన సభ్యులు ఆదర్శంగా నిలవాలి



చీపురుపల్లి, జూలై 19 ప్రభాతవార్త :

జనసేన పార్టీలో చేరిన ప్రతి ఒక్క సభ్యుడు పార్టీకి అనుకూలంగా ఆదర్శప్రాయంగా నిలవాలని జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జనసేనపార్టీ సభ్యత్వాన్ని చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి జనసేన పార్టీ నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిం చడం జరిగింది దీనికి సంబందించి జనసేన వీర మహిళలు వాలంటీర్‌లకు లింకులు పంపించడం జరిగిందన్నారు. ఆ లింకులను ఓపెన్ చేసి ప్రతి ఒక్కరూ లాగన్ అవ్వాల్సిపందిగా విసినిగిరి కోరారు. జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక వేదికగా తీసుకుని భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయాల్సిందిగా విసినిగిరి శ్రీనివాసరావు కోరారు. కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగారమ్మ కాలనీ ప్రజలకు నీటి కష్టాలు



సాలూరు, జూలై 19 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ 14వ వార్డు బంగారమ్మ కాలనీలో వాటర్ వర్క్ స్కీం మోటారు పనిచేయకపోవడంతో నీళ్ల కోసం స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ అధికారు లకు, ఇంజనీరింగ్ వర్క్స్ సెక్షన్ వారికి మోటారు మరమ్మతు చేయించమని అక్కడ స్థానికులు మొరపెట్టుకున్న వినే నాదుడు లేకుండా పోయారు. దీంతో గత మూడు వారాలుగా నీళ్ల కోసం మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, అధికారులు సమస్య పరిష్కరించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

## ఘరం.. ఘరంగా సర్వసభ్య సమావేశం



పాచిపెంట, జూలై 19 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో శుక్రవారం మండల సర్వసభ్యసమావేశం ఎంపిపి ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో తొలుత వ్యవసాయశాఖ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడారు. ఆర్‌డబ్ల్యుఎస్ డిఈని తాగనీటి సమస్యలపై స్థానిక ఎంపిటిసి సభ్యుడు ఉమామహేశ్వరరావు, కొటికిపెంట సర్పంచ్ అప్పలనాయుడు నిదీశారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉపాధ్యాయుల పాఠశాల భవనాలు మరమ్మతులపై పలుమార్లు చెప్పిన పట్టించుకోలేదని ఏజెన్సీ సర్పంచ్‌లు మండల విద్యాశాఖాధికారి జోగారావును నిలదీశారు. వైద్యాధికారి జి.వి.రమణ, ఆశా వర్కర్లు నియామకాలను నిబంధనలకు విరుద్దంగా నియమించారనే శిశు సంక్షేమ గిరిజన శాఖమంత్రి గుమ్మిడి సంద్యారాణికి పాచిపెంట సర్పంచ్ ఎంపిటిసి ఉమామేశ్వరరావు వైద్యాధికారిపై ఫిర్యాదు చేశారు. శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి మాట్లాడుతూ ఈ విషయాలపై సమగ్ర దర్యాప్తు చర్యలు చేపడతామని ఆమె సభ్యులు హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలకతీతంగా మంత్రి అభివృద్ధి కోసం సమన్వయంతో కృషి చేస్తామన్నందుకు ఆమెకు అభినందనతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి బి.ప్రమీల, జడ్పీవైస్ చైర్మన్ ఎంపిడిఒ లక్ష్మీకాంత్, తహశీల్దార్ బాల, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## వాళ్లలాగా రివర్స్ గేర్ వద్దు..!

- కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు



విజయనగరం, జులై 19 ప్రభాతవార్త ప్రతినిధి :

గత పాలకులు, నాయకుల లాగా రివర్స్ గేర్‌లో వెళ్ళద్దని, వెళ్ళ కూడదని కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు హితవు పలికారు. శుక్రవారం ఆయన తన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో విజయ నగరంలో రెండు అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశామ న్నారు. ఆ రెంటిలో అప్పటి ఏజెన్సీ తక్కువ ధరకే పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించిందని, ఆ ఏజెన్సీ సేవలకు ప్రజల నుంచి మంచి స్పందన కూడా లభించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే, తమిళనాడులో ప్రభుత్వం మారినా అక్కడి పాలకులు అన్నా క్యాంటీన్లను కొనసాగించారని, కానీ ఇక్కడ గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే విధ్వంసాల్లో భాగంగా అన్నా క్యాంటీన్లను కూడా ఎత్తేసిందని అశోక్ గజపతి రాజు ఆక్షేపించారు. ఇప్పుడు అడ్డంకులు, అవరోధాలన్నీ తొలగిపోయాయి కాబట్టి గత ఏజెన్సీ లాంటిదాన్నే తీసుకొచ్చి నాణ్యమైన భోజనం అందించాలని యంత్రాంగాన్ని కోరారు. అలాగే, నాగరిక సమాజానికి ప్రాథమిక విద్య, వైద్యం అనివార్యమన్నారు. కానీ గత ప్రభుత్వ హయాంలో ఈ రెండు వ్యవస్థలూ దెబ్బతిన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. గిరిజన ప్రాంతాల్లో బాలికలను చదువుకి పంపడమే కష్టమని, అలాంటిది వాళ్ళ కోసం ఏర్పాటు చేసిన స్కూళ్ళను కూడా ఎత్తేయడం దురదృష్టకరని ఆయనన్నారు. కనీసం ఇప్పటి యంత్రాంగమైనా అలాంటి పరిస్థితిపై దృష్టి సారించి గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకు రావాలని ఆయన సూచించారు.

## ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించిన మంత్రి కొండపల్లి



విజయనగరం, జూలై 19 ప్రభాతవార్త ప్రతినిధి :

అనకాపల్లిలో ఉన్న ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్‌ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సందర్శిం చారు. అసోసియేషన్ సభ్యులతో, విద్యార్థులతో మాట్లాడారు. వారికి ఎంఎస్ఎంఇలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై చెప్పడం జరిగింది. అనంతరం ఆయన విశాఖలోని మెడ్‌టెక్ జోన్‌ను సందర్శించారు. అక్కడి పరిస్థితులు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ఆయన అక్కడి వారితో చర్చించారు.

## బొడ్డవర పోలీస్ చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



శృంగవరపుకోట, జూలై 19 ప్రభాతవార్త :

మండలంలోని బొడ్డవర పోలీస్‌చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు ఏవిధంగా చేపడుతున్నది, ఎంతమంది సిబ్బంది విధుల్లో ఉంటున్నది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి తనిఖీలను క్షుణ్ణంగా చేపట్టాలని. సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఆయన వెంట స్పెషల్ బ్రాంచ్ సి.ఐ కె.కె.విజయనాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



కొత్తవలస, జూలై 19 ప్రభాతవార్త :

మండలంలోని వియ్యం పేట పిహెచ్‌సిలో లాలో వైద్యాధికారి సిబ్బందికి ఎంఎల్‌హెచ్‌సిలో ఆశ వర్కర్స్‌కి వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, టైఫాడ్. పచ్చకామెర్లు, వాంతులు, విరోచనలు ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలని, ఇంటింటి జ్వరాలపై సర్వే చేయాలని ప్రతిరోజు సర్వే చేసి రిపోర్ట్ పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహరావు, హెచ్.వి పద్మావతి, హెచ్.ఎస్ ఈశ్వరరావు, టి.సంతోష్, పార్మసిస్టు ఆశజ్యోతి, తదతరు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

- ఆందోళన చెందుతున్న ప్రజలు



గజపతినగరం, జూలై 19 ప్రభాతవార్త :

మండలంలో చాలా గ్రామాల్లోని విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. వీటిని సరైన రక్షణ వలయాలు లేకపోవడంతో కొన్ని సందర్భాల్లో ప్రజలు అటువైపు వెళ్లేందుకు భయభ్రాంతులకు గురవుతున్నారు. స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలోని పాత ఎంపీడీఓ కార్యాలయం రహదారిలో ఓ ట్రాన్స్ పార్మర్ ప్రమాద కర పరిస్థితిలో ఉంది. ఈ ట్రాన్స్‌పార్మర్ రక్షణ కంచె లేకపోవడంతో పాటు పిచ్చి మొక్కలు గుబురుగా పెరగడంతో దగ్గరికి వెళ్లే వరకు ట్రాన్స్‌పార్మర్ కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఈ ట్రాన్స్‌పార్మర్ సమీపంలోనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కూడా ఉండడంతో స్కూల్ విరామం సమయంలో ఆడుకునేందుకు పిల్లలు అటువైపు వెళ్లే ప్రమాదం కూడా ఉంది. కొన్నిసార్లు ఈ ట్రాన్స్‌పార్మర్ పై షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు ఎగిసిపడే సందర్బాలు కూడా ఉన్నాయి. ఈ ప్రమాద పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్‌కో అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సెంచూరియన్‌లో బూట్ క్యాంప్



నెల్లిమర్ల, జూలై 19 ప్రభాతవార్త :

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఇంజ నీరింగ్ విద్యార్దులకు బూట్ క్యాంప్‌ను శుక్ర వారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర ప్రశాంత్ కుమార్ మహంతి ప్రారంభించారు. మూడో సంవత్సరం ఇంజినీరింగ్‌చదువుతున్న విద్యార్థు లకు పారిశ్రామిక ప్రోజక్టులకు సంబం ధించిన సమస్యలకు పరిష్కారం చూపనున్నారు. వాటిలో చంద్రయాన్, రోబొటిక్స్ అప్లికేషన్‌లు, విఎల్ ఎస్ఐ చిప్ ఫ్యాబ్రికేషన్ తదతర ప్రోజెక్టులను చేపడుతున్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ బూట్ క్యాంప్ వల్ల విద్యార్దుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, డీన్ డాక్టర్ సన్నిడియోల్, ఐక్యూఎసి డీన్ పిఎస్‌వి రమణారావు,డాక్టర్ సుబ్రతా కుమార్‌ఫరిడా, ప్రొఫెసర మురళి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్‌ఎస్ వర్మ, తదితరులు పరిశీలించారు. వివిధ బ్రాంచీలకు చెందిన విద్యార్దులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే, ఎంపీ



రణస్థలం, జూలై 19 ప్రభాతవార్త :

ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నియోజకవర్గంలో పలు సమస్యలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే ఎన్ఇఆర్ ఎంపీ అప్పలనాయుడును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ముప్పిడి సురేష్, జోగిరాజు, చిన్నమౌళీ, వెలిచేటి సురేష్, లంక ప్రభాకరరావు పాల్గొన్నారు.

# బొడ్డపాడులో జలహారతి పట్టిన ఎమ్మెల్యే శరీష, రైతులు



శ్రీకాకుళం, జూలై 19 ప్రభాతవార్త :

గత ఐదేళ్లుగా చుక్క సాగునీరు అందక రైతులు కంటతడి పెట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని గెలిచిన నెల రోజుల గడువు ముందే రైతులకు సాగు నీరు అందించారు ఎమ్మెల్యే గౌతు శిరీష. గత ఐదేళ్లుగా మాజీ మంత్రి అప్పల రాజు సాధించలేనిది నెల రోజుల్లో సాగునీరు అందించడంతో గ్రామ గ్రామాన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం రైతులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి జలహారతి పట్టారు. మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి నిల్వలపై అప్రమత్తంగా ఉండాలి : ఏపీఎం



ఆముదాలవలస, జూలై 19 ప్రభాతవార్త :

ఇటీవల వర్షాకాలంలో కురుస్తున్న వానల వల్ల మన నివాస ప్రదేశాలలో గల నీటి నిల్వలపై నిత్యం అప్రమత్తంగా ఉండాలని వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. శుక్రవారం స్థానిక కొర్లకోట పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో శానిటేషన్ స్పెషల్ ఆఫీసర్‌గా పాల్గొని మాట్లాడారు. ఈ వర్షాకాలంలో మన ఇంటి ఆవరనలో ముఖ్యంగా నీడ ప్రదేశాలలో నీటి నిల్వలు ఉంటే అందులో లార్వా ఏర్పడి దోమలు వృద్ధి చెందుతాయని తెలిపారు. దోమలు చిన్నవే అయినా అవి కుట్టడం వల్ల మనుషులు ప్రాణాపాయ స్థితికి పోయే రోగాలైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా తదితర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. ప్రతి కుటుంబంలో మహిళలకు అవగాహన కల్పించడంతో పాటు ఆచరించేటట్లు చేయడం వల్ల ఈ సమస్యలను అధిగమించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత్‌లో హానర్ 200 సిరీస్ ఆవిష్కరణ

టెక్కలి, జూలై 19 ప్రభాతవార్త :

హానర్ భారతీయ మార్కెట్‌లో దాని పోర్ట్‌పోలియోని విస్తరిస్తుంది. ఇది హానర్ 200 సిరీస్ లాంచ్ చేసింది. ఈ సందర్భంగా హెచ్ టెక్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సీపీ ఖండేల్వాల్ మాట్లాడుతూ ఇది నెంబర్ లైన్ అప్‌లో ఇది చాలా గొప్పదన్నారు. హానర్ 200 ప్రో 5జీ, హానర్ 200 5జీతో పాటు ఇది పవర్, సృజనాత్మకత ఫీచర్స్‌ని పుష్ చేస్తుందన్నారు. వినియోగదారులకు అత్యధిక పనితీరుని అందిస్తూ ఏఐ పవర్ చేసిన కొన్ని పోర్ట్రైట్ సామర్థ్యాలను కూడా అందిస్తుందన్నారు. ఇది మెరుగైన డిస్‌ప్లేలను ఎన్నడూ చూడని హార్డ్‌వేర్ పనితీరుని వినియోగదారులకు మెరుగైన ఏఐ అనుభవాలను కూడా అందిస్తుందని తెలిపారు.

# జోరుగా సాగుతున్న ఎల్‌సీడీసీ సర్వే



సంతకవిటి, జూలై 19 ప్రభాతవార్త :

గరికపాడు పంచాయతీ పరిధిలో గల సోమన్నపేట గ్రామంలో 18వ తేదీ నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ఈ సర్వే ఉంటుంది. శరీరంపైన బంగారు వర్ణం మచ్చలు ఉన్న వాటిపై గుచ్చినప్పుడు స్పర్శ లేకపోతే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించమని ఆశ వర్కర్లకు చెప్పడం జరిగింది. వారికి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి వైద్యులు వచ్చి పరీక్షలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ భవాని, మేల్ వాలంటీర్ పాల్గొనడం జరిగింది.

# ఇసుకలపేట డీలర్ మృతి



ఆముదాలవలస, జూలై 19 ప్రభాతవార్త :

మండల పరిధి తొగరాం పంచాయతీ పరిధి ఇసుకలపేట గ్రామం రేషన్ షాప్ డీలర్ గురుగుబెల్లి వెంకటనారాయణ (దుబాయ్ నాయుడు) (38) శుక్రవారం మృతి చెందారు. రెండు రోజుల క్రితం జ్వరంతో బాధ పడుతున్న ఆయనకు కుటుంబ సభ్యులు శ్రీకాకుళంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం అందించారు. ఇంతలో గుండెపోటు రావడంతో ఆరోగ్యం క్షీణించింది. అత్యవసర వైద్య సేవలు అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో శుక్రవారం మృతి చెందాడు. మృతునికి భార్య శ్రీలక్ష్మి, కుమారుడు హరినారాయణ (ఇంటర్), కుమార్తె రిషిత (పదో తరగతి) ఉన్నారు. డీలర్‌గా ఉంటూ మొబైల్ రేషన్ వాహనాన్ని కొత్తవలస, తొగరాం, కలివరం గ్రామాల్లో డీలర్ల ద్వారా రేషన్ బియ్యం అందించేవాడు. ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉండే వెంకటనారాయణ మృతి చెందడంపై చుట్టుప్రక్కల గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబం అనాథగా మిగిలింది.

# గెడ్డలో అడ్డంకులు తొలగించి రైతులకు సహకరించాలి

## - అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, జూలై 19 ప్రభాతవార్త :

నరసన్నపేట మండలం నడగాం గ్రామం నుంచి కొంత మంది రైతులు శాసనసభ్యులు బగ్గు రమణమూర్తిని కలిసి పోలాకి గెడ్డ నుంచి నీరు అందడం లేదని గెడ్డ నుంచి నీరు పారే దారిలో ఉన్నటువంటి అడ్డంకులను తొలగించి నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని కోరారు. దానికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రమణమూర్తి సంబంధిత అధికారులైన వంశధార ఏఈ, జేఈలతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులకు నీరు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో లుకలాపు కృష్ణారావు, దుప్పట్ల కేశవమూర్తి, ఇందుకూరి వెంకటరామరాజు, దొంపాక జానకి రమణయ్య, గొట్ట త్రినాధరావు, కలవల అమ్మారావు, రాజు, కూటమి నాయకులు, పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# మహేంద్ర జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు



పాతపట్నం, జూలై 19 ప్రభాతవార్త :

స్థానిక మహేంద్ర జూనియర్ కళాశాల వేదికగా జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్యఅతిథిగా పాతపట్నం జూనియర్ సివిల్ ఇన్‌చార్జ్ జడ్జ్ తేజ చక్రవర్తి, అతిథులుగా న్యాయవాదులు గేదెల సూర్యం, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ప్రకాశరావు, దాలయ్య, సిహెచ్.రామకృష్ణ, ప్రిన్సిపాల్ మెట్ట ఆంజనేయులు పాల్గొనగా న్యాయ సేవా విభాగం ఇన్‌చార్జ్ మద్దిల రమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపకూడదని, హెల్మెట్ తప్పనిసరిగా వాడడం మరియు సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్ వలన నష్టాలు వంటి పలు విషయాలు కూలంకుషంగా ప్రసంగించారు. చివరిగా కళాశాల కరస్పాండెంట్ శాసనపురి మధుబాబు మాట్లాడుతూ పెద్దలు చెప్పిన విలువైన విషయాలను అవగాహన చేసుకుని మన జీవితంలో ముందుకు వెళ్లాలని సూచిస్తూ సదస్సులో పాల్గొన్న వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# చెరువులను తలపిస్తున్న రాజాం రోడ్లు..!



రాజాం, జూలై 19 ప్రభాతవార్త :

ఉమ్మడి జిల్లాలో వ్యాపారాలు, విద్యార్థి చదువులు, ఉపాధి అవకాశాలకు కీలకమైన రాజాం పట్టణం నరకాన్ని తలపిస్తోంది. గత ప్రభుత్వం నిర్వాకంతో ఇక్కడి రోడ్లు అగాదాల్లా మారాయి. వర్షాలు పడడంతో పాలకొండ వెళ్లే రోడ్డు ఎక్కడకక్కడే భారీ గుంతలు ఏర్పడడంతో వాటిల్లో నీరు చేరి చెరువులు మాదిరిగా తలపిస్తున్నాయి. దీంతో ప్రయాణీకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆ పట్టణానికి వెళ్లాంటేనే వెనుకంజ వేస్తున్నారు. స్థానిక ఆర్టీసీ కూడలి అవస్థల మాదిరిగా తయారైంది. చిన్నపాటి వర్షం కురిసినా నిండిపోతుంది. కొత్తగా నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఆర్టీసీ ప్రాంగణంలో చాలా చోట్ల గోతులున్నాయి. బస్సులు నిలిపే ప్రాంతాల్లో ఇదే పరిస్థితి. మరోవైపు ప్రధానమైన పాలకొండ రోడ్డు చోదకుల పాలిట శాపమైంది. ఈ విధంగా మారడానికి ప్రధాన కారణం విస్తరణ పనులు జరగకపోవడమే.

# వర్షాల పట్ల అప్రమత్తమైన అధికారులు



వీరఘట్టం, జూలై 19 ప్రభాతవార్త :

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వీరఘట్టం మండలంలోని అధికారులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం తహశీల్దార్ జయప్రకాష్, ఎంపీడీఓ ఎం.వి.బి. సుబ్రహ్మణ్యంలు సిబ్బందితో కలిసి నదీ తీర ప్రాంతాలు బిటివాడ, పనసనందివాడ, సివిఆర్ పురం, గడగమ్మ, కిమ్మి గ్రామాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఎవరు కూడా నది తీరానికి వెళ్లకూడదని వారు చెబుతూ గ్రామాల్లో దండోరా కూడా వేయించారు. ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా వారికి పలు జాగ్రత్తలు చెబుతూ వర్షాలు వల్ల ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమనకు సమాచారం ఇవ్వాలని వారు ప్రజలకు సూచించారు. నదీ తీర ప్రాంత గ్రామాల్లో రెవెన్యూ మండల పరిషత్ సిబ్బంది అందుబాటులో ఉంటారని వారు ఎప్పటికప్పుడు కదలికలు గుర్తిస్తారని వారన్నారు. ప్రజలకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# గురుపూజోత్సవానికి సర్వం సిద్ధం



కొత్తూరు, జూలై 19 ప్రభాతవార్త :

కొత్తూరు మండలం పారాపురం గ్రామంలోని శ్రీషిరిడీసాయి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవాలయంలో ఈ నెల 21 ఆదివారం జరగు గురుపూజోత్సవానికి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబై పూజా కార్యక్ర మాలకు సర్వం సిద్ధమైంది. గురుపూజోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం 4.30 గంటలకు సుప్రభాతసేవ, 5.15 గంటలకు కాగడ హారతి, పూజ జరుగనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. అనంతరం ఉదయం 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో షిరిడీసాయిబాబా వారి సత్య వ్రత పూజలు ఆలయ ప్రధాన అర్చకులు మామిడి హరికృష్ణ శర్మ అర్చకులు మామిడి రామకృష్ణ శర్మలచే జరుగనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే శనిఆరం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆలయ ప్రాంగణంలో సాయి అఖండ నామ సంకీర్తన జరగనున్నట్లు కమిటీ పేర్కొంది. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం కాగడ హారతి, అనంతరం షిరిడిసాయిబాబా వారి మూల విరాట్‌కు భక్తులచే పాలాభిషేకం జరుగును. తదుపరి ప్రత్యేక పూజ, మధ్యాహ్న హారతి అనంతరం వేలాది మంది భక్తులకు మహాన్న ప్రసాద కార్యక్రమం జరుపనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే సాయంత్రం 5 గంటలకు బాబా పల్లకోత్సవం ఉంటుందని కమిటీ తెలిపింది. కావున గ్రామపెద్దలు, గ్రామస్తులు సాయి భక్తులు పెద్దఎత్తున హాజరై గురుపూజోత్సవ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఈనెల 21న గురుపౌర్ణమి వేడుకలు

వీరఘట్టం, జూలై 19 ప్రభాతవార్త :

మండల కేంద్రం వీరఘట్టంలోని తెలగ వీధిలో ఉన్న షిరిడీ సాయిబాబా ఆలయంలో ఈ నెల 21న ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్. ఎన్.శర్మయాజీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు షిరిడీసాయి సేవా సంఘం శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ముందుగా ఆలయ ధర్మకర్త భోగి మాణిక్య చంద్రశేఖరరావు, లత దంపతులచే పంచామృత అభిషేకాలు, హోమములు నిర్వహిస్తారన్నారు. ఈ గౌరీ పౌర్ణమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు. అదేరోజు సాయంత్రం పల్లకి ఉత్సవాన్ని కూడా నిర్వహించను న్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కొత్తూరు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో

# పారిశుద్ధ్య పక్షోత్సవాల భారీ ర్యాలీ



కొత్తూరు, జూలై 19 ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు స్థానిక మండల సమాఖ్య ఆధ్వర్యంలో పలు స్వయం సహాయక సంఘ సభ్యులతో మండల ప్రధాన వాణిజ్య కేంద్రం కొత్తూరులోని పలు వీధుల్లో శుక్రవారం పారిశుధ్య పక్షోత్సవాల భారీ ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో భాగంగా స్వయం సహాయక సంఘ సభ్యులు పలు నినాదాలు చేశారు. ప్రధానంగా త్రాగునీరు కుళాయిల బోర్‌వెల్స్ వద్ద త్రాగునీటి బావుల వద్ద బట్టలు ఉతకడం, చెత్త వేయడం లాంటి కార్యకలాపాలు చేయకూడదని స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సభ్యులకు సూచించారు. ఇంటి పరిసరాల చుట్టూ నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వల వలన దోమలు చేరి మలేరియా, డెంగ్యూ విషజ్వరాలు డయేరియా వంటి వ్యాధులు బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సంఘ సభ్యులకు ర్యాలీలో తెలియజేశారు. ప్రస్తుత కాలంలో కాచిన నీరు త్రాగడం, బ్లీచింగ్ చల్లడంతో పాటు నిల్వ చేసిన ఆహార పదార్థాలు తినకూడదని ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన పరిచారు. పారిశుధ్య పక్షోత్సవాలను ఈ నెల 16 నుంచి ఆగస్టు 2 వరకు జరుగుతాయని స్థానిక వెలుగు సీసీ అరుణజ్యోతి స్థానిక విలేకర్లకు తెలిపారు. కార్యక్రమంలో వెలుగు సీసీ అరుణజ్యోతి చంద్రరావు, ఎంఎంఎస్ బిఓడి సభ్యులు, విఓఏలు స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నదుల అనుసంధానం చేయాలని మంత్రికి వినతి



కంచిలి, జూలై 19 ప్రభాతవార్త :

నదుల అనుంధానం ఇచ్ఛాపురం వరకు చేయమని మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌లకు చిన్నబాబు, రామారావు, డాక్టర్ శివాజీ దేవ్‌లు వినతిపత్రం అందజేశారు.

## ఇండియన్ ఆయిల్ జైలు ఖైదీలు, జువెనైల్ కోసం

# 'ప్రిజర్ టు ప్రైడ్' దశ8, నయీ దిశా-స్మైల్ ఫర్ జువెనైల్ ఫేజ్ 5 ప్రారంభం

గార, జూలై 19 ప్రభాతవార్త :

ఖైదీలు, బాల నేరస్తులలో పరివర్తన ప్రయత్నంలో భాగంగా ఇండియన్ ఆయిల్ పరివర్తన్-ప్రిజన్ టు ప్రైడే ఎనిమిదో దశను నయీ దిశ స్మైల్ ఐదో దశను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య మాట్లాడుతూ ఈ దశలో ఇండియన్ ఆయిల్ 22 జైళ్లు, జువైనల్ హోమ్‌లలో వెయ్యి మందికి పైగా వ్యక్తుల జీవితాలను స్పృశించనున్నామని తెలిపారు. ఈ రోల్ అవుట్‌తో ఇండియన్ ఆయిల్ 23 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలలో 15 మహిళా బాల్య కేంద్రాలతో సహా 150 సంస్థలలో 15 మహిళా బాల్య కేంద్రాలతో సహా 150 సంస్థలలో 7300 మంది ఖైదీలు, బాల్య జీవితాల్లో స్పోర్ట్స్ కోచింగ్ పరికరాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పరివర్తన్ నయీ దిశ ద్వారా కొత్త జీవితంలోనికి అడుగు పెట్టేందుకు ఖైదీలకు రెండో అవకాశాన్ని అందించడానికి క్రీడలను సద్వినియోగం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రయత్నాలు ఇండియన్ ఆయిల్ నేషన్ ఫస్ట్‌కు ఉదాహరణగా ఉన్నాయన్నారు.

# శ్రీకాకుళం వార్త



## నదుల అనుసంధానంతో..

# సాగు, తాగునీటి ప్రాజెక్టుల సస్యశ్యామలం

## - కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు





ఇచ్ఛాపురం, జూలై 19 ప్రభాతవార్త :

జిల్లాలో వంశధార, నాగావళి నదుల అనుసంధానంతో పాటు బాహుదానది వరకు జలాలను కలిపి సాగు మరియు తాగునీటి ప్రాజెక్టులను సస్యశ్యామలం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పర్యటించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ తాగునీటి ప్రాజెక్టు, ఆర్‌డబ్ల్యుఎస్, జలజీవన్ మిషన్, ఇరిగేషన్ మరియు రూర్బన్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పురుషోత్తపురం, ఏఎస్‌పేట గ్రామాలకు తాగునీరు అందించేందుకు ఏఐఐడి ప్రాజెక్టు ప్రత్యామ్నాయంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ సమన్వయంతో ఇంటింటికి తాగునీటి సరఫరా చేసేందుకు యుద్ధప్రాతిపదికన ప్రణాళిక సిద్ధం చేయాలని పబ్లిక్ హెల్త్ డీఈ సుగుణకరరావును ఆదేశించారు. వంశధార, నాగావళి నదుల అనుసంధానానికి గతంలో 6400 కోట్లు బడ్జెట్‌తో ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఒడిశా ప్రభుత్వంతో చర్చించి అడ్డంకులు కూడా తొలగించేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. మున్సిపాలిటీ 23 వార్డులకు 24 గంటల తాగునీరు మరియు ఉద్దానం ప్రాజెక్టులో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి పథకంతో తాగునీరు అందించేందుకు అధికారులతో కలిసి ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు డిపిఆర్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. నాలుగేళ్లలో 10శాతం కూడా పనులు పూర్తి కాకపోవడం విస్మయం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఢిల్లీలో కేంద్ర మంత్రులు రాష్ట్రంలో నిధులు దుర్వినియోగం చేశాయని ఫిర్యాదులు చేసినట్లు చెప్పారు. 807 గ్రామాలకు 700 కోట్ల రూపాయలతో పథకం ఏర్పాటు చేస్తే కేవలం 209 గ్రామాలకు మాత్రమే నీరు అందించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మొత్తం ప్రాజెక్టును ప్రజలకు అంకితం చేసినట్లు మభ్యపెట్టారని చెప్పారు. జలజీవన్ మిషన్ ఉద్దానం ప్రాజెక్టు పథకం సమీక్షలో అధికారులు అస్పష్టమైన లెక్కలతో వచ్చి గందరగోళం సృష్టించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పష్టమైన నివేదికతో మరోసారి రావాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ జాన్ బెనహర్‌ను హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పని చేసినట్లు నిర్లక్ష్యంగా పని చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పని చేసే అధికారులపై గౌరవం ఉంటుందని సాకులు చెప్పి తప్పించుకునేవారు బాధ్యతల నుంచి కూడా తప్పుకోవాలని హెచ్చరించారు. ఉద్దానం ప్రాజెక్టులో 20 ఏళ్లుగా పని చేస్తున్న సిబ్బందిని ఎలా తొలగించారని ఎస్ఈ జాన్ బెనహర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెగా ఇంజనీరింగ్ కనస్ట్రక్షన్ హెచ్ఆర్ మేనేజర్, సిబ్బంది ఇష్టా రీతిగా వ్యవహరించడంపై ఎమ్మెల్యే బెందాళం అశోక్ కలుగజేసుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒరిస్సాలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఉండడంతో ప్రాజెక్టులకు వచ్చిన సమస్యలపై పరిష్కరించుకోవచ్చని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తే వలసలు నివారించవచ్చని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటడం వల్ల కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్నాయని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ చానళ్లను అభివృద్ధి చేసి ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందేలా చూడాలని ఇరిగేషన్ ఎస్ఈ పొన్నాడ సుధాకర్‌ను ఆదేశించారు. రూర్బన్ పథకం కింద వంద కోట్ల రూపాయలు నిధులు తీసుకొస్తే పథకం పక్కదారి పట్టడంపై సోంపేట ఎంపీడీఓ రామారావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోమారు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సమీక్షలో ఎమ్మెల్యే అశోక్‌తో పాటు పలాస ఆర్‌డిఓ భరత్‌నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. తొలిసారి ఇచ్ఛాపురం వచ్చిన రామ్మోహన్‌నాయుడుకు కొర్లాం వద్ద జోరువానలో సైతం ఘనస్వాగతం పలికారు. ఇక్కడ నుంచి ర్యాలీగా జాతీయ రహదారిపై పురుషోత్తపురం, ఏఎస్‌పేట నుంచి గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం వరకు చేరుకుని పూజలు నిర్వహించారు. బస్టాండ్‌లో ఎర్రన్నాయుడు విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. సమీక్ష సమావేశం అనంతరం తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, మాజీ చైర్‌పర్సన్ కాళ్ల వెంకటలక్ష్మి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆశి లీలారాణి, జన్నెల సంతోష్‌యాదవ్, సాలిన జగదీష్, కొండ శంకర్‌రెడ్డి, నందికి జాని మరియు కూటమి సభ్యులు ఘనంగా సన్మానించారు.

# రాజాం హరిజన గెడ్డవీధిలో వరద కష్టాలు

## - సహాయక చర్యలు శూన్యం



రాజాం, జూలై 19 ప్రభాతవార్త :

రాజాం పురపాలక సంఘం పరిధిలో 20వ వార్డు హరిజన గెడ్డవీధిలో (చిక్కవీధి) సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో చినుకు పడితే చాలు ఇళ్లల్లోకి వరద నీరు ప్రవేశించి నరకయాతన అనుభవించవల్సి వస్తుందంటూ స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వీధిలో వరదనీరు చేరి ఇళ్లలోకి ప్రవేశిస్తోంది. ఇంత వరకు ఏ అధికారులు కూడా మమ్మల్ని పట్టించుకోలేదంటూ అధికారులపై మండి పడుతున్నారు. ఇళ్లలోకి వరదనీరు చేరి అంటురోగాల బారిన పడుతున్నామని, ఇంత వరకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం మారినా ఇదే పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై చాలా సార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలియపరిచినా ఎటువంటి పురోగతి కనిపించలేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయవల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# చింతాడ వరపు సంత వేలం పాట ఖరారు



ఆముదాలవలస, జూలై 19 ప్రభాతవార్త :

పురపాలక సంఘ పరిధిలోని చింతాడ వారపు సంత ఆశీలు వసూలు వేలంపాట శుక్రవారం ఖరారైంది. బోర హరనాథరావు, గొండు వెంకటరమణ డిడిలు తీసి పాటకు హాజరయ్యారు. కమిషనర్ రాము, మేనేజర్, ఆర్ఐ రామారావు ఆధ్వర్యంలో చింతాడ వారపు సంత వేలంపాటను నిర్వహించారు. గుత్తేదారులు మధ్య ఏడు లక్షల ఏడు వేల రూపాయలకు ప్రారంభమైన పాట 7,19,500 రూపాయలకు బోర నాథరావుకు ఖరారైంది. 2022-23లో రూ.6,49,000, 2023-24లో రూ.8,03,000లు అధికారులు వసూలు చేశారు. రెండున్నర ఏళ్లుగా చింతాడ వారపు సంత వేలం పాటకు గుత్తేదారుల హాజరు కాకపోవడంతో వారం వారం పురపాలక సంఘ అధికారులు ఆశీలు వసూలు చేసేవారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎమ్మెల్యే కూన రవికుమార్ పుపరాలక సంఘ సమీక్షలో ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. అధికారులు పరిస్థితులు వివరించడంతో వేలంపాటకు టెండర్ పిలవాలని ఆదేశించడంతో గుత్తేదారులు శుక్రవారం జరిగిన వేలంపాటకు హాజరై హరనాథరావు ఆశీళ్ల వసూళ్లు పాట సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉండగా చింతాడ సంత శానిటేషన్ స్లీపింగ్ కూడా గుత్తేదారులే నిర్వహించాల్సి ఉంటుంది. ఇందుకు గాను వారు మున్సిపల్ అధికారుల నుంచి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇది ఏమైనప్పటికీ ఎట్టకేలకు నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత వేలం పాట ఖరారు కావడంపై మున్సిపల్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, మేనేజర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

20-7pg10fBPTKV.qxd:20-7pg10fBPTKV.qxd 1/1/02 6:10 AM Page 1



# టీమిండియా కెప్టెన్‌గా సూర్య



## శ్రీలంక పర్యటనకు జట్టు ఖరారు

## ఈ సిరీస్‌కు ఐదుగురు ప్లేయర్లు ఔట్

## జింబాబ్వేలో మెరిసినా హ్యాండిచ్చిన సెలెక్టర్లు

**న్యూ ఢిల్లీ:** త్వరలో శ్రీలంకతో జరగబోయే పరిమిత ఓవర్ల సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించింది. వన్డే జట్టుకు రోహిత్ శర్మ సారథ్యం వహించనుండగా, టీ 20, వన్డే రెండు జట్లకు శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. టీ20 జట్టు కెప్టెన్సీని ఆశించిన హార్దిక్ పాండ్యాకు మొండి చెయ్యి ఎదురైంది. వన్డే జట్టుకు హర్షిత్ రాణా కొత్తగా ఎంపికయ్యాడు. కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ వన్డేల్లో రీ ఎంట్రీ ఇచ్చారు. కోహ్లీ కూడా వన్డే జట్టులో ఉన్నాడు. రిషబ్ పంత్, రియాన్ పరాగ్, శుభ్‌మన్‌గిల్, మహ్మద్‌సిరాజ్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే, అర్షదీప్ సింగ్, అక్షర్ పటేల్, ఖలీల్ అహ్మద్ రెండు జట్లకు ఎంపికయ్యారు. హార్దిక్‌కు మాత్రం వన్డే జట్టులో చోటు దక్క లేదు. ఇక ఇటీవల జరిగిన జింబాబ్వే పర్యటనలో అద్భుత ప్రదర్శన చేసి టీమిండియా విజయానికి కారకులైన ఆటగాళ్లకు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) సెలెక్టర్లు హ్యాండిచ్చారు. శ్రీలంక పర్యటనకు సిద్ధమవుతున్న నేపథ్యంలో టీమిండియా ప్లేయర్లను సెలెక్టర్లు ఎంపిక చేశారు. ఈ సిరీస్‌తో చాలా మంది ప్రపంచ కప్ గెలిచిన ఆటగాళ్లు తిరిగి జట్టులోకి వచ్చారు. అయితే జింబాబ్వే సిరీస్‌లో అదరగొట్టి రాణించిన ఐదుగురు ప్లేయర్లను మాత్రం పక్కనపెట్టడం ఇప్పుడు వివాదాస్పదమవుతోంది. ఈ నెలాఖరులో భారత్ జట్టు శ్రీలంకలో పర్యటించనుంది. మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు భారత జట్టును ప్రకటించగా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అయితే మెరికల్లాంటి ప్లేయర్లను పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. జింబాబ్వే సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో ఎడమ చేతి వాటం ఓపెనర్ అభిషేక్ శర్మ సెంచరీ సాధించాడు. కేవలం 46 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. దీంతో పాటు, బౌలింగ్‌లోనూ చెప్పుకోదగ్గ ప్రదర్శన కనబరిచాడు. ఇలాంటి ప్రదర్శన చేసినా అభిషేక్ శ్రీలంక టూర్‌లో లేడు. ఇక లంక పర్యటన కోసం భారత్ టీ 20 జట్టు నుండి యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ తొలగించబడ్డాడు. ఇటీవల ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ కోసం జింబాబ్వేలో పర్యటించిన భారత జట్టులో రుతురాజ్ సభ్యుడిగా ఉన్నాడు. ఈ సిరీస్‌లో అతడు 4 మ్యాచ్‌ల్లో 133 పరుగులు చేసి రాణించాడు. అయితే, లంక పర్యటనకు మాత్రం ఛాన్స్ దక్కలేదు. ఫాస్ట్ బౌలర్ ఆవేశ్ ఖాన్ జింబాబ్వేలో మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడేందుకు అనుమతించినప్పటికీ 6 వికెట్లు పడగొట్టగలిగాడు. దీనితర్వాత కూడా ఆవేశ్ జట్టులో భాగం కాలేదు. ఇక ముఖేశ్ కుమార్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో 4 వికెట్లు కూడా తీశాడు. ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన కూడా కావడం విశేషం. అయినా లంక పర్యటనలో టీమిండియాలో చోటు దక్క లేదు. జింబాబ్వే పర్యటనలో టీ 20 ప్రపంచ కప్ హీరోల్లో ఒకడైన కుల్దీప్ యాదవ్‌కు విశ్రాంతి లభించింది. అందువల్ల అతను శ్రీలంకతో జరిగిన జట్టులో తిరిగి వస్తాడని అందరూ భావించారు కానీ కుల్దీప్ జట్టులో భాగం కాలేదు. వన్డేల్లో అవకాశం వచ్చినా టీ 20కి దూరమయ్యాడు.



## మెగా వేలంలో ఆ ఐదుగురిపైనే గురి

### ఆటగాళ్ల కొనుగోలుకు ఒక్కో ఫ్రాంచైజీకి రూ. 120 కోట్లు!

**న్యూ ఢిల్లీ:** ఆ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) రంగం సిద్ధం చేస్తోంది. ఈ సీజనుకు ముందుగా మెగా వేలం జరగనుండటంతో ఫ్రాంచైజీల రిటైన్ లిస్టులో బోర్డు మరి కొద్ది రోజుల్లో తుది నిర్ణయం తీసుకోనుంది. తదుపరి వాటిపై ఒక ప్రకటన విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే ఇండియన్ ప్రీమియర్ లీగ్-2022 మెగా వేలం మాదిరిగానే 3+1 (ఆంటిఎం)కే భారత్ క్రికెట్ బోర్డు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ ఈ ప్రతిపాదన కన్ఫర్మ్ అయితే ఫ్రాంచైజీలు అన్నీ కూడా ఐదు సీజ్లనకు సరిపడా బలమైన టీమ్స్‌ను రూపొందించించాల్సిన పని పడుతుంది. అలాగే రిటైన్ చేసుకునే జాబితాలో కూడా పలు కీలక మార్పులు చేసుకోవాల్సిన పరిస్థితి తప్పనిసరి కానుంది. ఈ క్రమంలోనే సన్ రైజర్స్ హైదరాబాద్ తమ జట్టులో రిటైన్ చేసుకునే జాబితాను ఇప్పటికే సిద్ధం చేసుకున్నట్లు సమాచారం అందింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మతో పాటుగా, షాబాజ్ అహ్మద్‌లను రిటైన్ చేసుకుంటుందనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇక రైట్ టూ మ్యాచ్ కార్డు కింద హైదరాబాద్ ఆల్ రౌండర్ నితీస్ రెడ్డిని తమ సన్ రైజర్స్ టీమ్‌లోకి తీసుకునేందుకు ఆ ఫ్రాంచైజీ నిర్వహాకులు కావ్యా మారన్ దాదాపు ఒక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదే జరిగితే దాదాపు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజ్ స్టార్ ప్లేయర్స్ అందరూ మెగా వేలంలోకి రానున్నారు. ఇక్కడ ఆరెంజ్ ఆర్మీ ఏ మాత్రం దిగులు పడాల్సిన పనిలేదని దీనిపై స్పష్టత కూడా ఇచ్చినట్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్యాట్ కమిన్స్, క్లాసన్, మార్క్‌రమ్, ఫిలిప్స్, జాన్సన్, వాషింగ్టన్ సుందర్, నటరాజన్, హసరంగా, భువనేశ్వర్ కుమార్ లాంటి ఆటగాళ్లను మళ్లీ వేలంలో తక్కువ ధరకు కొనుగోలు చేసేందుకు సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇదే సందర్భంలో కెఎల్ రాహుల్, రోహిత్ శర్మ లాంటి దిగ్గజ ఆటగాళ్లు మెగా వేలంలో వస్తారనే ప్రచారం జరుగుతుండటంతో కావ్య మారన్ వారిపై ఎక్కువ సొమ్ము వెచ్చించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోపక్క అనేక ఫ్రాంచైజీలు తదుపరి మూడు సీజన్లకు రిటైన్ చేయాల్సిన ఆటగాళ్ల సంఖ్యను పెంచాలని భారత్ క్రికెట్ బోర్డును కోరాయి. పాతనిబంధనల ప్రకారం గరిష్టంగా నలుగురు ప్లేయర్లను ఉంచుకునేం దుకు ఫ్రాంచైజీలకు అనుమతి ఇచ్చింది. ఇందులో ముగ్గురు భారతీయులు, ఇద్దరు విదేశీ ఆటగాళ్ల కంటే ఎక్కువ ఉండకూడదు. అయితే దీన్ని పెంచాలని పలు ఫ్రాంచైజీలు విజ్ఞప్తులు చేస్తున్నాయి. ఇక అన్ని ఫ్రాంచైజీల సిఓఒలు ఆటగాళ్ల జీతం పరిమితిని పెంచాలని కోరాయి. ఇది ఐపీఎల్ 2023 నుండి 2024 వరకూ 5 శాతం పెరిగింది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు కనీసం 10 శాతం పెరుగుదలను చేసే అవకాశాలను బిసిసిఐ పరిశీలిస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిబంధనల మేరకు ఒక ఫ్రాంచైజీ 25 మంది ఆటగాళ్లను (గరిష్టంగా 8 ఓవర్సీస్) కొనుగోలు చేయవచ్చు. అంటే ఈ ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలకు 110 నుండి 120 కోట్ల రూపాయల వరకూ అవసరం ఉంటుందని అంచనా.

## ఫిఫా ర్యాంకింగ్స్‌లో భారత్‌కు షాక్

**న్యూ ఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడా సమాఖ్య (ఫిఫా) ర్యాకింగ్స్‌లో భారత్ జట్టుకు షాక్ తగిలింది. మూడు స్థానాలు దిగజారి 124వ ర్యాంక్ దక్కించుకుంది. ఇక ఆసియా టీమ్‌ల జాబితాలో బ్లూ టైగర్స్ 2వ ర్యాంక్‌తో సరిపెట్టుకుంది. తాజాగా ఫిఫా ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాకింగ్స్‌లో అర్జెంటీనా అగ్ర స్థానంలో సొంతం చేసుకుంది. వరుసగా రెండో ఏడాది కోపా అమెరికా కప్ కొట్టడం మెస్సీసేనను నంబర్ 1 చేసింది. ఫ్రాన్స్ రెండో స్థానంలో నిలవగా, యూరో ఛాంపియన్‌షిప్ గెలుపొందిన స్పెయిన్ మూడో స్థానానికి దూసుకొచ్చింది. ఇక నిరుడు స్వదేశంలో వరుస ట్రోఫీలు గెలిచిన భారత్ ఫుట్ బాల్ జట్టు ఆ తర్వాత తేలిపోయింది. సునీల్ ఛెత్రీ కెప్టెన్‌గా, ఇగర్ స్టిమాక్ హెడ్ కోచ్‌గా ఉన్నప్పుడు టీమిండియా ప్రపంచ వ్యాప్తంగా 100 లోపు, ఆసియాలో 15 లోపు ర్యాంక్‌లో ఉండేది.

## ఒలింపిక్స్‌లో భారత్‌కు 35 పతకాలు!

**న్యూ ఢిల్లీ:** పారిస్ వేదికగా 2024 ఒలింపిక్స్ ఈవెంట్ అట్టహాసంగా ప్రారంభమవుతోంది. ఇందులో వివిధ దేశాలకు చెందిన ప్లేయర్లు పతకాల వేట కోసం బరిలోకి దిగుతున్నారు. అయితే ఈ సారి భారత్ అథ్లెట్లు ఎక్కువ పతకాలు సాధిస్తారన్న అంచనాలు భారీగానే ఉన్నాయి. వాస్తవానికి భారతదేశం ఒలింపిక్స్‌లో స్వాతంత్ర్యానికి ముందు 1900 సంవత్సరం నుండే పాల్గొంటోంది. అప్పటి నుండి 25 సమ్మర్ ఒలింపిక్స్‌లో మొత్తం 35 పతకాలను గెలుచుకుంది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాలను కొల్లగొట్టే లక్ష్యంతో భారత్ అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. మొత్తం పతకాల సంఖ్యలో భారత్ సాధించిన సంఖ్య అంతగా ఆకర్షణీయంగా లేకపోయినప్పటికీ ఆల్ టైమ్ టేబుల్లో మాత్రం 57వ స్థానంలో ఉంది. అలాగే భారత్ ఎప్పుడూ వింటర్ ఒలింపిక్స్ పతకాలు గెలవలేదు. ఇక 1896, 1904, 1908, 1912 సమ్మర్ ఒలింపిక్స్‌లో భారత్ పాల్గొన లేదు. ఇక ఇప్పటి వరకూ ఒలింపిక్స్‌లో భారత్ ప్రస్థానాన్ని చూస్తే బ్రిటీస్ పాలనలో ఉండగానే 1900లో భారత్ ఒలింపిక్ అరంగేట్రం చేసింది.

## టెస్టుల్లో ఇంగ్లండ్ విధ్వంసం



### వెస్టిండీస్‌పై ప్రపంచ రికార్డ్

**న్యూ ఢిల్లీ:** టెస్టుల్లో ఇంగ్లండ్ దూకుడును ఏ మాత్రం తగ్గకుండా అత్యున్నత ప్రదర్శనతో అదరగొడుతోంది. ప్రత్యర్థి ఎవరైనా, గడ్డ ఎక్కడైనా బజ్ బాల్ ఆట తీరుతో ఫ్యాన్స్‌ను టెన్షన్లకు గురి చేస్తోంది. ప్రస్తుతం వెస్టిండీస్‌పై సొంత గడ్డపై జరుగుతున్న టెస్టుల్లోనూ ఇంగ్లండ్ ఓ రేంజ్‌లో రెచ్చిపోతోంది. టెస్టులో టీ 20 బ్యాటింగ్ చూపిస్తూ సరికొత్త తీరుకు నాంది పలుకుతోంది. ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా వెస్టిండీస్‌తో ప్రారంభమైన రెండో టెస్టులో కేవలం 26 బంతుల్లోనే 50 పరుగులను పూర్తి చేసుకుంది. ఓపెనరల్ బెన్ డకెట్ చెలరేగడంతో ఇంగ్లండ్ టెస్ట్ క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లోనే 50 పరుగుల మార్క్‌ను అందుకున్న జట్టుగా ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇంగ్లండ్ కేవలం 42 ఓవర్లలోనే 50 పరుగులను బాదేసింది. ఇప్పటి వరకూ ఈ రికార్డ్ ఇంగ్లండ్ పేరిట ఉండటం విశేషం. 1994లో దక్షిణాఫ్రికాపై ఇంగ్లండ్ 4.3 ఓవర్లలో 50 పరుగులు చేసింది. తాజాగా వెస్టిండీస్‌పై చెలరేగడంతో తమ రికార్డ్‌ను తామే బద్దలు కొట్టుకుంది. తొలి ఓవర్లో ఇంగ్లండ్ నాలుగు పరుగులు చేసి క్రాలి వికెట్‌ను కోల్పోయింది. అయితే జయదేశ్ సీల్స్ వేసిన రెండో ఓవర్‌లో డకెట్ నాలుగు ఫోర్లు కొట్టడంతో 19 పరుగులు వచ్చాయి. మూడో ఓవర్లో 12 పరుగులు, నాలుగో ఓవర్లో 9 పరుగులు వచ్చాయి. ఇక ఐదో ఓవర్ తొలి రెండు బంతులకు 6 పరుగులు రావడంతో ఇంగ్లండ్ 4.2 ఓవర్లలో 50 పరుగులు పూర్తి చేసి వరల్డ్ రికార్డ్ నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ డకెట్ 32 బంతుల్లో హాఫ్ సెంచరీ చేయడం విశేషం డకెట్ జోరుతో ఇంగ్లండ్ ప్రస్తుం 24 ఓవర్లు ముగిసే సరికి 2 వికెట్లు నష్టానికి 126 పరుగులు చేసింది. క్రీజులో పోప్ 45 పరుగులు, రూట్ 7 పరుగులుగులతో ఉన్నారు. 71 పరుగులు చేసి డకెట్ ఔటయ్యాడు.

# వాణిజ్యం

## విండోస్ సేవల్లో అంతరాయం..

**ముంబై, జులై 19:** మైక్రోసాఫ్ట్ విండోస్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. ప్రపంచవ్యాప్తంగా పలువురు యూజర్లకు బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ దర్శనమిస్తోంది. ల్యాప్‌టాప్/పిసి స్క్రీన్‌లపై ఈ ఎర్రర్ కనిపించి వెంటనే సిస్టమ్ షట్‌డౌన్ గానీ, రీస్టార్ట్ అవుతోంది. దీంతో యూజర్లు ఎక్స్ వేదికగా ఈ సమస్యను తెలియచేస్తూ పోస్టులు పెడుతున్నారు. భారత్ సహా అమెరికా, ఆస్ట్రేలియాలోనూ ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ, బ్యాంకులు తదితర సేవలకు అంతరాయం ఏర్పడుతోంది. మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా ప్రపంచవ్యాప్తంగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడుతోంది. విమాన సేవలు ఆలస్యం, క్యాన్సిలేషన్లకు గురవుతున్నాయి. అమెరికా ఫ్రంటీయర్ ఎయిర్‌లైన్స్ సంస్థ కొన్ని విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లోనూ ఇండిగో, ఆకాశ, స్పైస్‌జెట్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సేవలపై దీని ప్రభావం పడింది. మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన సాంకేతిక కారణాల అంతరాయం వల్ల బుకింగ్, చెక్-ఇన్ సేవల్లో అంతరాయం ఏర్పడొచ్చని ఆయా విమానయాన సంస్థలు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాయి. విండోస్‌లో తలెత్తిన సాంకేతిక అంతరాయంపై మైక్రోసాఫ్ట్ స్పందించింది. మైక్రోసాఫ్ట్ 365 యాప్స్, సర్వీసుల్లో తలెత్తిన సమస్యను పరిష్కరిస్తున్నామని పోస్ట్ చేసింది. మా ప్రయత్నాల్లో పురోగతి కనిపిస్తోందని తెలిపింది. మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా అనేకసేవల్లో అంతరాయం ఏర్పడుతోంది. విమాన సర్వీసుల దగ్గరి నుంచి బ్యాంకింగ్ వరకు అనేకరంగాల్లో సమస్యలు తలెత్తుతున్నాయి. సమస్య వెంటనే పరిష్కారం కాకపోతే పెద్దఎత్తున గందరగోళం తలెత్తే సూచనలు కనిపిస్తున్నాయి. భారత్‌లో అనేక దేశీయ విమానయాన సంస్థల్లో చెకిన్, బుకింగ్ సహా విమాన సర్వీసుల వివరాల్లో అంతరాయంఏర్పడింది. ఆస్ట్రేలియాలో వార్తా సంస్థల ప్రసారాల్లోనూ ఇబ్బందులు తలెత్తాయి. బ్రిటిష్ న్యూస్ ఛానెల్ స్కైన్యూస్ కూడా వార్తలను ఎయిర్ చేయడంలో అవాంతరాలు ఎదుర్కొంది. ఆస్ట్రేలియాలోని వూల్‌వర్త్స్ అనే సూపర్‌మార్కెట్ సేవల్లోనూ అంతరాయం తలెత్తింది. పాయింట్ ఆఫ్ సేల్స్‌లో కస్టమర్ల బ్యాంకు కార్డులు కూడా పనిచేయడం లేదు. కొన్ని దేశాల్లో ఆన్‌లైన్‌తో అనుసంధానమై ఉన్న పోలీసుల వ్యవస్థలు సైతం క్రాష్ అయ్యాయి. లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కూడా సమస్యలు తలెత్తాయి. అక్కడి మెట్రో సర్వీసులు కూడా నిలిచిపోయినట్లు సమాచారం. అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ కార్యకలాపాలు సైతం దెబ్బతిన్నాయి. అమెరికాలో 911 అత్యవసర సర్వీసుల్లోనూ ఇబ్బందులు ఏర్పడ్డాయి.



**ముంబై, జులై 19:** భారత ఐటి రంగంలో మార్పులు మెరుపు వేగంతో కొనసాగుతున్నాయి. వాస్తవానికి ఇన్నాళ్లుగా అనేక ఫ్లెక్సిబిలిటీలను అందుకున్న టెక్కీలకు కష్టకాలం మొదలైంది. గతంలో కఠినమైన రూల్స్ పెట్టే సంస్థగా టిసిఎస్ పేర్కొందినప్పటికీ, తాజా చర్యలతో

చారం ఉందంటూ మనీకంట్రోల్ పేర్కొంది. కరోనా తర్వాత దాదాపుగా దేశంలోని అన్ని ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను తిరిగి క్యాంపస్‌కు తీసుకురావడానికి ప్రయత్నాలను ముమ్మరం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో హైబ్రిడ్ విధానాన్ని అమల్లోకి తెచ్చి వారంలో మూడు రోజులు తప్పకుండా ఆఫీసుల నుంచి పనిచేయాలని సూచించాయి. ఆ తర్వాత టిసిఎస్‌వంటి సంస్థలు వారంలో 5 రోజులు తప్పక ఆఫీసులకు రావాల్సిందేనని ఉద్యోగులను ఆదేశించిన విషయం విదితమే. ఈ క్రమంలో హెచ్‌సిఎల్

## రూల్స్ మార్చిన హెచ్‌సిఎల్ టెక్..

హెచ్‌డిఎల్ టెక్నాలజీస్ కూడా తానేమీ తక్కువ కాదని చెప్పకనే చెబుతోంది. దీంతో టెక్కీలు ఆందోళనలో ఉన్నారు. దేశంలోని మూడవ అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ హెచ్‌సిఎల్



టెక్ కొత్త పాలసీని విడుదల చేసింది. దీని ప్రకారం ఉద్యోగుల సెలవులను ఆఫీసులో వారి హాజరుతో అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. దీనిపై తమకు సమా

టెక్ తన ఉద్యోగులను వారానికి మూడు రోజులు, నెలలో 12 రోజులు ఆఫీసులకు రావాలని సూచించింది. అయితే ఇకపై దీనిని పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడైంది. దీని ప్రకారం ఉద్యోగి కార్యాలయానికి హాజరుకాని ప్రతి రోజు వారి సెలవులను కత్తిరించబడతాయని విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ అభివృద్ధి సంస్థ హైబ్రిడ్ వర్క్ మోడల్‌కి మారిన ఐదు నెలల తర్వాత వస్తోంది. కంపెనీ తీసుకున్న పాలసీ ప్రకారం ఉద్యోగి హాజరును వారి సెలవులకు అనుసంధానించినట్లు హెచ్‌ఆర్ ఈ వారం నుంచి మెయిల్ ద్వారా బృందాలకు తెలియచేస్తున్నట్లు వెల్లడైంది. ఇక్కడ విషయం ఏమిటంటే ఉద్యోగి ఆఫీసులకు రాకుండా పనిచేసినప్పటికీ వారు సెలవులో ఉన్నట్లుగా పరిగణించబడతున్నందున చాలా మంది ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ లీవ్ బ్యాలెన్స్ పూర్తయితే అవి వేతనంతో కోతలకు దారితీస్తాయని వారు చెబుతున్నారు. మూడేళ్లలోపు కంపెనీలో పనిచేస్తున్న హెచ్‌సిఎల్ టెక్ ఉద్యోగులు 18 వార్షిక సెలవులతో పాటు ఒక పర్సనల్ లీవ్ పొందేందుకు అర్హులు.

## 20వ అంతస్తు నుంచి దూకిన బిజినెస్ టైకూన్

**వాషింగ్టన్, జులై 19:** అమెరికా వ్యాపారవేత్త జేమ్స్ మైఖేల్ క్లైన్ ఎత్తైన భవనం నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. 2000లో ఫాండాంగో మూవీ టికెటింగ్ వ్యాపారాన్ని ప్రారంభించిన ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ 64యేళ్ల జేమ్స్ మైఖేల్ క్లైన్ మంగళవారం ఉదయం మాన్‌హాటన్‌లోని కింబర్లీ హోటల్ 20వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక వార్తా నివేదిక పేర్కొంది. న్యూయార్క్ పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రకటన ప్రకారం, పోలీసు అధికారులు ఉదయం 10:19 గంటలకు హోటల్‌కు చేరుకుని ఎత్తు నుంచి పడిపోయిన వ్యక్తిని గుర్తించి దర్యాప్తు చేపట్టారు. ఆయన గదిలో సూసైడ్ నోట్ లభించినట్లు తెలుస్తోంది. మైఖేల్ క్లైన్‌కు భార్యపమేలా బిక్లైన్, ఆరుగురుపిల్లలు ఉన్నారు. ప్రస్తుతం ఎన్‌బిసి యూనివర్సల్, వార్నర్ బ్రదర్స్ యాజమాన్యంలో ఉన్న ఫాండాంగోను 2011లో వీడిన తర్వాత, క్లైన్ తన అక్రెటివ్ కంపెనీ ద్వారా అక్యుమెన్, ఇన్సూరియన్, అకోలేడ్‌లను స్థాపించారు. హెడ్జ్ ఫండ్ బ్రిడ్జ్‌వాటర్ అసోసియేట్స్‌తో సహాఅనేక టెక్ కంపెనీలు, వెంచర్ కేపిటల్ వ్యాపారాలను క్లైన్ నిర్వహించారు. జక్స్‌టాపోస్‌కి ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఉన్నారు. జంతు సంరక్షణ న్యాయవాది అయిన ఆయన నేషనల్ ఫిష్ అండ్ వైల్డ్ లైఫ్ ఫౌండేషన్ చైర్మన్‌గా కూడా పనిచేశారు.



## రూ.8 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జులై 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలకు బ్రేక్ వేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టపోయాయి. వచ్చే వారం కేంద్ర బడ్జెట్ ప్రకటన నేపథ్యంలో ముఖ్యంగా మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. దీంతో ఒక సెషన్‌లో ఏకంగా రూ.8 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్‌ఇలో నమోదిత కంపెనీల మొత్తం రూ.454.4 లక్షల కోట్ల నుంచి రూ.446.4 లక్షల కోట్లకు తగ్గింది. సెన్సెక్స్ ఉదయం 81,585.06 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 738.81 పాయింట్లు క్షీణించి 80,604.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 269.95 పాయింట్ల నష్టంతో 24,530.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.66గా ఉంది. ఇన్ఫోసిస్, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 85 డాలర్ల వద్ద ట్రేడయింది. బంగారం ఔన్స్ ధర కాస్త క్షీణించి 2,414.30 డాలర్ల వద్ద కొనసాగింది. మైక్రోసాఫ్ట్‌లో తలెత్తిన అంతరా యం ప్రభావం తమపై లేదని బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలు ప్రకటించాయి. తమ సేవలు యథావిధిగా కొనసాగినట్లు వేర్వేరు ప్రకటనల్లో వెల్లడించాయి. మైక్రోసాఫ్ట్ తలెత్తిన సాంకేతిక అంతరాయం కారణంగా ప్రపంచవ్యాప్తంగా విమాన సర్వీసులు, బ్యాంకింగ్ సేవలతో పాటు లండన్ స్టాక్ ఎక్ఛేంజీలూ ప్రభావితమైన నేపథ్యంలో ఈ మేరకు ప్రకటన విడుదలచేశాయి.



## పేటిఎం నష్టాలు రూ.840 కోట్లు..

**ముంబై, జులై 19:** పేటిఎం బ్రాండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫిన్‌టెక్ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ నష్టాలు మరింత పెరిగాయి. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఈ కంపెనీ రూ.838.9కోట్ల ఏకీకృత నష్టాన్ని నివేదించింది. క్రితంయేడాది ఇదే మూడునెలల కాలంలో రూ.357 కోట్ల నష్టాన్ని నివేదించింది. మరోవైపు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికపు ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.2,464 కోట్ల నుంచి 33.5 శాతం తగ్గి రూ.1,639 కోట్లకు చేరింది. 'ఎంప్లాయీస్ స్టాక్ ఆప్షన్ ఓనర్‌షిప్ ప్లాన్' నుంచి రూ.545 కోట్లను పక్కన పెడితే తమ ఆదాయం, ఎబిటా అంచనా లకు అనుగుణంగానే ఉందని కంపెనీ తెలిపింది. రెండో త్రైమాసికంలో ఇది మరింత మెరుగవుతుందని పేర్కొంది. వ్యయాల సర్దుబాటు, కార్యకలాపాలు మెరుగవడం అందుకు దోహదం చేస్తుందని తెలిపింది. ఉద్యోగులపై చేసే వ్యయంలో యేటా రూ.400-500 కోట్లు పొదుపు చేయాలని కంపెనీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. త్రైమాసిక ప్రాతిపదికన ఈ వ్యయంలో తొమ్మిది శాతం తగ్గుదల నమోదైనట్లు కంపెనీ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం నుంచి వచ్చే ఆదాయం రూ.280 కోట్లని కంపెనీ తెలిపింది. మార్కెటింగ్ సేవల నుంచి రూ.321 కోట్లు అందినట్లు వెల్లడించింది. క్రితం త్రైమాసికంతో పోలిస్తే ఇవి తగ్గినట్లు పేర్కొంది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో కొన్ని సేవల్లో అంతరాయం ఏర్పడినట్లు గుర్తుచేసింది. దీంతో చెల్లింపుల ద్వారా వచ్చే ఆదాయం రూ.900 కోట్లుగా నమోదైనట్లు చెప్పిం ది. ఆంక్షల తర్వాత దెబ్బతిన్న కొత్త వారి చేరిక క్రమంగా గాడినపడుతు న్నట్లు వెల్లడిం చింది. పాతవ్యాపారుల వద్ద ఉన్న డివైజ్‌లను కొత్తవారికి అనుసంధానిస్తున్నట్లు తెలిపింది. ఫలితంగా డివైజ్ సబ్‌స్క్రిప్షన్ ఆదాయం పెరుగుతుం దని ఆశాభావం వ్యక్తం చేసింది. నెల వారీ లావాదేవీల యూజర్ల సంఖ్య 7.8 కోట్ల వద్దస్థిరంగా ఉన్నట్లు తెలి పింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వ్యాపారరుణాలు రూ.2,508 కోట్లకు చేరినట్లు కంపెనీ తెలిపింది. వీటిలో 50శాతం పాత కస్టమర్లు తీసుకున్నవేనని పేర్కొంది. సగటు రుణం మొత్తం వార్షిక ప్రాతిపదికన రూ.1.9 లక్షల నుంచి రూ.2.25 లక్షలకు పెరిగినట్లు వెల్లడించింది.



## యూజర్స్ ధోరణిపై ఆర్‌బిఐ, సెబి ఆందోళన..

**న్యూఢిల్లీ, జులై 19:** ప్రజలు తమ పొదుపును ఇన్వెస్ట్ చేసేందుకు కేపిటల్ మార్కెట్‌లను ఎంచుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. బ్యాంకుల్లో పార్క్ చేయడం లేదా పెట్టుబడి పెట్టడం కంటే మార్కెట్స్‌ను మెరుగైనవిగా భావిస్తున్నట్లు చెప్పారు. మోడరన్ బిఎఫ్‌ఎస్‌ఐ సమ్మిట్ 2024లో ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ కుటుంబాలు సాధారణంగా పెట్టుబడులకు బ్యాంకులను మొదటి ఎంపికగా చూసేవని దాస్ గుర్తుచేశారు. కానీ కాలం మారుతున్న క్రమంలో కేపిటల్‌మార్కెట్లు, ఇతర ఆర్థిక మధ్యవర్తులకు ప్రాధాన్యత పెరుగుతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో వినియోగదారుల ప్రవర్తనలో గుర్తించదగిన మార్పు కనిపించినట్లు పేర్కొన్నారు. మార్కెట్లలో ఇన్వెస్ట్‌మెంట్స్ వల్ల మంచి రాబడులే కాకుండా పలు ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా లభిస్తుండడం ప్రాధాన్యత సంతరించుకున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. సాంప్రదాయ పెట్టుబడి సాధనాల నుంచి దూరంగా మ్యూచువల్ ఫండ్స్, ఇతర సేవింగ్స్ పథకాల్లోకి ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రవాహం పెరుగుతూ పోతోందని ఆర్‌బిఐ గవర్నర్ వెల్లడించారు. ఈ మార్పు బ్యాంకింగ్ రంగంపై గణనీయమైన ప్రభావం చూపించనున్నట్లు చెప్పారు. క్రెడిట్, డిపాజిట్ల మధ్య అంతరాన్ని తగ్గించడానికి బ్యాంకులు ప్రత్యామ్నాయ పద్ధతులను అన్వేషించాలని సూచించారు.



ఇదే సమయంలో స్టాక్ మార్కెట్లలో ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్‌లో పెరుగుతూ పోతున్న ధోరణిపై మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి కూడా ఆందోళన వ్యక్తం చేసింది. హెడ్జింగ్ కోసం ఉద్దేశించిన ఫ్రేమ్‌వర్క్‌ను స్పెక్యులేషన్ పంథాలో ఉపయోగించడం సరికాదని భావిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.